




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 21 నవంబర్ 2023 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 30

| పేజీలు 10+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుక్ల నవమి రా.12.52, శతభిషం రా.8.34 వర్జ్యం. ఉ.6.27 వరకు తిరిగి రా.2.32 నుంచి 4.01 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.22 నుంచి 9.07 వరకు తిరిగి రా.10.27 నుంచి 11.18 వరకు

## పేదలను మోసం చేస్తే జైలుకే

### రైతులకు ఏటా రూ.12 వేలు

- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద పంపిణీ
- కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలు
- అదనంగా బోనస్ చెల్లింపు
- రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మోడీ కీలక ప్రకటన


6లో

రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అందివచ్చిన ఏ అవకాశాన్నీ వదలడం లేదు. ఇప్పటికే మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎల్పీజీ సబ్సిడీ ఆఫర్ ప్రకటించిన బీజేపీ మరింత దూకుడు పెంచింది. ప్రధాని నరేంద్ర మోడీ రాజస్థాన్ హనుమాన్‌గఢ్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో మరొక భారీ ప్రకటన చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు ప్రభుత్వం ఏటా రూ. 12,000 ఇస్తుందని మోడీ ప్రకటించారు.

## విభజన హామీలు నెరవేర్చే బాధ్యత కేంద్రానిదే

- విభజన కారణంగా ఏపీకి తీవ్ర నష్టం జరిగింది
- ప్రత్యేక హోదా, పోలవరం నిధుల హామీ ఎక్కడ?
- పదేళ్లు పూర్తయినా చట్టంలోని అంశాలు పరిష్కరించరా?
- 13వ షెడ్యూల్‌లోని సంస్థల అంశాలపై చర్చ
- ఏపీకి విద్యుత్ బకాయిలు ఇంకా రాలేదు


6లో

## మహారాష్ట్రలో 3.5 తీవ్రతతో భూకంపం

- నిన్న తెల్లవారు జామున భయపెట్టిన భూకంపం
- తెలంగాణ, కర్నాటకలోనూ ప్రకంపనలు
- నమోదు కాని ప్రాణ, ఆస్తి నష్టం




వివరాలు-6లో

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


5లో

- రోజంతా ఒడిదుడుకుల్లో సూచీలు
- సెన్సెక్స్ 140 పాయింట్లు పతనం
- నిఫ్టీ 38 పాయింట్లు తగ్గుదల

## త్వరలో అయోధ్య రాముడి దర్శనాలు


6లో

- విగ్రహ ప్రతిష్ఠాపనకు ముహూర్తం ఖరారు
- 2024 జనవరి మధ్యాహ్నం 12.20 గంటలకు
- ప్రధాని మోడీ చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠాపన

## 5 రాష్ట్రాల ఎన్నికల్లో ధన ప్రవాహం


6లో


- వేల కోట్ల నగదు సీజ్ చేసిన ఎన్నికల కమిషన్
- రూ. 1760 కోట్లకుపైగా జప్తు
- గతంలో కన్నా ఏడు రెట్లు ఎక్కువ
- తెలంగాణాలో అత్యధిక మొత్తం జప్తు
- రూ. 659.2 కోట్లు స్వాధీనం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బాబుకు బెయిల్


- స్కిల్ కేసులో మంజూరు చేసిన హైకోర్టు
- మధ్యంతర బెయిల్ షరతులు 28 వరకే వర్తింపు
- రాజమహేంద్రవరం జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదు
- 30న ఏసీబీ కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశాలు
- ఇక రాజకీయ ర్యాలీలు, సభల్లో చంద్రబాబు పాల్గొనవచ్చు


2లో

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ టి.మల్లికార్జున్‌రావు తీర్పు వెల్లడించారు. ఈ నెల 28న రాజమహేంద్రవరం జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిస్తాయి.

## ముఖ్యమంత్రి గారూ ఎవరు పెత్తందారో?

- దమ్ముంటే రుషికొండపై నిర్మించేది క్యాంపు కార్యాలయమని చెప్పండి
- సీఎం జగన్‌కు జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సవాల్


6లో

రుషికొండలో రాజమహల్ నిర్మించుకుంటూ క్లాస్‌వార్ అంటారా? అని సీఎం జగన్‌ను జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. పేదవాడికి సెంటు భూమే.. కానీ, ముఖ్యమంత్రి ఇంటికి 9 ఎకరాలు.. రూ.451 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. సీఎం నివాసంలో పచ్చదనానికి రూ. 21 కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. జగనన్న కాలనీల్లో కనీస వసతులు లేవని దుయ్యబట్టారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో నాదెండ్ల మాట్లాడారు.

### అంతా ఇంతే!



మీ స్కిల్ ఇన్నాళ్లకు తెలిసొచ్చింది సార్

## సత్యం గెలిచింది

- అసత్యంపై అసలు యుద్ధం ఆరంభం
- మన నాయకుడు చంద్రబాబు కడిగిన ముత్యమే
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

సత్యం గెలిచింది..అసత్యంపై యుద్ధం మొదలవబోతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. చంద్రబాబుకి స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు చేసిన వ్యాఖ్యలని పేర్కొంటూ లోకేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. "సత్యమేవజయతే" మరోసారి నిరూపితమైంది. ఆలస్యమైనా సత్యమే గెలిచింది. జగన్ కనుసన్నల్లో వ్యవస్థల మేనేజ్మెంటుపై సత్యం గెలిచింది. చంద్రబాబు గారి నీతి, నిజాయితీ, వ్యక్తిత్వం మరోసారి సమున్నతంగా తల ఎత్తుకుని నిలబడింది.


2లో

## బిసిలకు టిడిపిలోనే పెద్ద పీట


2లో

- సీఎం జగన్ రెడ్డికి కపట ప్రేమ మాత్రమే
- ఎన్నికల వేళ నా బీసీలంటూ జగన్ మోసానికి తెర తీశారు
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల, కిమిడి కళా వెంకట్రావు ధ్వజం

## రాష్ట్రంలో విధ్వంస పరిపాలన


2లో

- జగన్ పాలనలో ఎవ్వరూ సంతోషంగా లేరు
- ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీలను మోసం చేసిన జగన్
- అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే బిజేపి లక్ష్యం
- రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపు



● పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద పంపిణీ ● కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలు ● అదనంగా బోనస్ చెల్లింపు ● రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మోడీ కీలక ప్రకటన

# పేదలను మోసం చేస్తే జైలుకే

జైపూర్ : రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అందివచ్చిన ఏ అవకాశాన్నీ వదలడం లేదు. ఇప్పటికే మహిళా వోటర్లను ఆకట్టుకునేందుకు ఎల్పీజీ సబ్సిడీ ఆఫర్ ప్రకటించిన బీజేపీ మరింత దూకుడు పెంచింది. ప్రధాని నరేంద్ర మోడీ రాజస్థాన్ హనుమాన్‌గఢ్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో మరొక భారీ ప్రకటన చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు ప్రభుత్వం ఏటా రూ. 12,000 ఇస్తుందని మోడీ ప్రకటించారు. రాజస్థాన్ బీజేపీ రైతుల నుంచి కనీస మద్దతు ధరకు పంటలను కొనుగోలు చేస్తుందని, దీనికి అదనంగా బోనస్ ఇస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. రాజస్థాన్‌లో అధికంగా ఉన్న పెట్రోల్ ధరలపై బీజేపీ అధికారంలోకి వస్తే సమీక్ష జరుపుతుందని కూడా మోడీ హామీ ఇచ్చారు. పేదలను మోసం చేసేవారిని కటకటాల వెనుకకు పంపుతామని ఆయన చెప్పారు. 200 మంది సభ్యులు ఉన్న రాజస్థాన్ అసెంబ్లీకి ఈ నెల 25న ఒకే విడతలో పోలింగ్ జరగనున్నది. డిసెంబర్ 3న వోట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

# బాధితులను ఆదుకోండి

● అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు ● విశాఖ ప్రమాదంపై సీఎం జగన్ ఆరా ● దర్యాప్తు జరిపి కారణాలు వెలికితీయాలి ● అగ్ని ప్రమాదంలో బోట్లు కోల్పోయిన విశాఖ మత్స్యకారులకు సహాయం ● మత్స్యకారుల పట్ల సీఎం వైఎస్ జగన్ ఉదారత ● బోట్ల విలువలో 80 శాతం పరిహారం ఇవ్వాలని ఆదేశాలు ● మత్స్యకారుల జీవితాలను నిలబెట్టేలా సహాయం చేయాలి ● అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నంలో ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు దగ్ధమైన ఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో బాధితులను ఆదుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రమాదంపై లోతైన దర్యాప్తు జరిపి కారణాలు వెలికి తీయాలని ఆదేశించారు. మంత్రి సీదిరి అప్పలరాజును ఘటనాస్థలానికి వెళ్లాలని సూచించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉండాలని, తగిన విధంగా వారికి సహాయం చేయాలని వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. కాగా విశాఖ ఫిషింగ్ హర్టబర్‌లో భారీ అగ్ని ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ఆదివారం అర్ధరాత్రి ఓ బోటులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో 40కి పైగా బోట్లు కాలిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. దీంతో మత్స్యకారుల కుటుంబాలలో విషాదం నెలకొంది.

**దర్యాప్తు జరిపి కారణాలు వెలికితీయాలి :** విశాఖపట్నంలో ఫిషింగ్ హార్బర్‌లో బోట్ల దగ్ధం ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి కారణాలు వెలికితీయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం రాత్ర విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 40కి పైగా బోట్లు కాలిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తుంది. దీనిపై సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. విశాఖపట్నంలో ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు దగ్ధమైన ఘటనపై దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో బాధితులను ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంపై లోతైన దర్యాప్తు జరిపి కారణాలు వెలికితీయాలని, మంత్రి సీదిరి అప్పల రాజును ఘటనాస్థలానికి వెళ్లాలని సూచించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉండాలని, తగిన విధంగా వారికి సహాయం చేయాలని వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు.

**మత్స్యకారుల జీవితాలను నిలబెట్టేలా సహాయం చేయాలి :** విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదం కారణంగా బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు కనీవినీ ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి సహాయం ప్రకటించారు. దగ్ధమైన బోట్ల విలువలో 80శాతం మేర పరిహారంగా అందించాలని ఆదేశించారు. విశాఖ ఫిషింగ్ హార్బర్ ఘటనపై ఈ ఉదయం జరిగిన సమావేశంలో సీఎంఓ అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి సీదిరి అప్పలరాజు సహా జిల్లాకలెక్టర్ ఘటనాస్థలానికి వెళ్లారన్నారు. బాధితులకు పూర్తి భరోసానిచ్చామని వివరించారు. ప్రమాదంలో 36 బోట్లు దగ్ధం కాగా, మరో 9 బోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. ఈ సందర్భంగా సీఎం మట్లాడుతూ ప్రమాదంలో బోట్లు దగ్ధంకావడం మత్స్యకారుల జీవితాలకే పెద్ద దెబ్బ అని, ఇలాంటి పరిస్థితుల్లో వారి జీవితాలను నిలబెటాల్సిన అవసరం ఉందన్నారు. సాయం విషయంలో అత్యంత మానవతాధృాఎక్ప దంతో వ్యవహరించాలన్నారు. మానవత్వం అనే పదానికి అర్ధం చెబుతూ మత్స్యకారుల జీవితాలను తిరిగి నిలబెట్టేలా ఈ సాయం ఉండాలన్నారు. అందుకే ఈ విషయంలో ఉదారంగా ఉండాలని ఆదేశించారు. దగ్ధమైన బోట్ల విలువలో 80శాతం మేర పరిహారంగా ఇవ్వాలని, వారు తిరిగి తమ జీవితాలను నిలబెట్టుకునేలా అండగా ఉండాలన్నారు. బోట్లకు బీమా లేదనో, లేక మరో సాంకేతిక కారణాలనో చూపి మత్స్యకారుల జీవితాలను గాలికి వదిలేయడం సరికాదన్నారు. ఇలాంటి కష్టం కాలంలోనే వారికి పూర్తి భరోసాకల్పించాల్సిన బాధ్యత ఉందని సీఎం అధికారులకు స్పష్టంచేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాద సమయాల్లో ఇబ్బంది లేకుండా ఇన్సూరెన్స్ చేయించుకునేలా అధికారులు తగిన తోడ్పాటు అందించాలన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం బోట్లు దగ్ధం కారణంగా దాదాపు రూ. 12 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టుగా భావిస్తున్నారని, అధికారులు తుది నివేదిక సిద్ధంచేస్తున్నారని సీఎంఓ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మత్స్యకారుల బోట్లు దగ్ధమైన సమాచారం తెలిసిన వెంటనే సీఎం వైయస్.జగన్ దిగ్ర్భాంతి వ్యక్తంచేశారు. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి కారణాలు వెలికి తీయాలని అధికారులను ఆదేశించారు.

# విభజన హామీలు నెరవేర్చే బాధ్యత కేంద్రానిదే




అమరావతి: కేంద్ర హోం శాఖ కార్యదర్శి నేతృాఎత్వంలో రాష్ట్ర విభజన అంశాలపై మంగళవారం కీలక సమావేశం జరిగింది విభజన హామీలు, 13వ షెడ్యూల్‌లోని సంస్థల అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశం దృాఎష్ట్యా ఏపీ సీఎస్ సహా ఇతర అధికారులతో సీఎం జగన్ సమీక్ష చేశారు. విభజన కారణంగా ఏపీకి తీవ్ర నష్టం జరిగింది. విభజన జరిగి పదేళ్లు పూర్తయినా చట్టంలోని అంశాలు పరిష్కరించలేదు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ప్రత్యేక హోదా, పోలవరం నిధుల హామీ ఇంకా నెరవేరలేదు. తెలంగాణ నుంచి ఏపీకి విద్యుత్ బకాయిలు ఇంకా రాలేదు అని జగన్ అన్నారు. రైల్వే జోన్, విశాఖ మెట్రోపై సమావేశంలో చర్చించాలని అధికారులకు జగన్ సూచించారు.

సమీక్ష సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే.

రాష్ట్ర విభజన వల్ల విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం జరిగింది: విభజన జరిగి పదేళ్లు కావొస్తున్నా చట్టంలో పేర్కొన్న అంశాలు అలానే ఉన్నాయి ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అప్పుల్లో 58శాతం ఏపీకి, 42 శాతం తెలంగాణకు కేటాయించారు కాని రెవిన్యూ పరంగా 58 శాతం తెలంగాణకు, 42 శాతం ఏపీకి వచ్చింది పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రం ఆదాయాలు ఏ రకంగా పెరుగుతాయి ప్రత్యేక హోదా హామీని నెరవేర్చలేదు, పోలవరంకు నిధుల రాకలో సమస్యలున్నాయి తెలంగాణ ప్రభుత్వం నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలు కూడా రాలేదు మరి విభజన కష్టాల నుంచి రాష్ట్రం ఏవిధంగా బయటకు రాగలుగుతుంది పోలవరం, ప్రత్యేక హోదా అంశాలపై కూడా సమావేశంలో దృాఎష్టిపెట్టాలి విభజన వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే కదా విభజన చట్టంలో హామీలు ఇచ్చారు హైదరాబాద్ రూపేణా పారిశ్రామిక, రోడ్డు రవాణా, విద్యా సంస్థల పరంగా ఇలా అన్నిరకాల మౌలిక సదుపాయాలను కోల్పోయాం దీనివల్ల రాష్ట్రానికి రెవిన్యూ రూపంలో చాలా నష్టపోయాం.

# ముఖ్యమంత్రి గారూ ఎవరు పెత్తందారో?



అమరావతి: రుషికొండలో రాజమహల్ నిర్మించుకుంటూ క్లాస్‌వార్ అంటారా? అని సీఎం జగన్‌ను జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. పేదవాడికి సెంటు భూమే.. కానీ, ముఖ్యమంత్రి ఇంటికి 9 ఎకరాలు.. రూ.451 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. సీఎం నివాసంలో పచ్చదనానికి రూ. 21 కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. జగనన్న కాలనీల్లో కనీస వసతులు లేవని దుయ్యబట్టారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో నాదెండ్ల మాట్లాడారు.ముఖ్యమంత్రి గారూ ఇప్పుడు చెప్పండి.. ఎవరు పెత్తందారో? ప్రపంచంలో ఏ ప్రభుత్వ అధినేతా ఈ విధంగా వ్యవహరించలేదు? రుషికొండపై టూరిజం ప్రాజెక్టు అంటూ బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చారు. న్యాయస్థానాల అఫిడవిట్లలోనూ అదే చెప్పారు. అటు బ్యాంకులను మోసం చేస్తూ కోర్టులకు తప్పుడు అఫిడవిట్లు ఇచ్చారు. దమ్ముంటే రుషికొండపై నిర్మించేది ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం అని చెప్పండి అని నాదెండ్ల మనోహర్ సవాల్ విసిరారు.

# స్కిల్ కేసులో బాబుకు బెయిల్

● మంజూరు చేసిన హైకోర్టు ● ప్రాసిక్యూషన్ వాదనకు ఎలాంటి ఆధారాల్లేవు ● మధ్యంతర బెయిల్ షరతులు 28 వరకే వర్తింపు ● రాజమహేంద్రవరం జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదు ● 30న ఏసీబీ కోర్టు ముందు హాజరుకావాలని ఆదేశాలు ● ఇక రాజకీయ ర్యాలీలు, సభల్లో చంద్రబాబు పాల్గొనవచ్చు



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ టి.మల్లికార్జున్‌రావు తీర్పు వెల్లడించారు. ఈ నెల 28న రాజమహేంద్రవరం జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిస్తాయని.. 29వ తేదీ నుంచి రాజకీయ ర్యాలీలు, సభల్లో చంద్రబాబు పాల్గొనవచ్చని న్యాయమూర్తి తెలిపారు. అయితే, ఈ నెల 30న ఏసీబీ కోర్టు ముందు చంద్రబాబు హాజరుకావాలని ఆదేశించారు. చికిత్సకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టులో అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

సాక్షులను ప్రభావితం చేస్తారన్న ప్రాసిక్యూషన్ వాదనకు ఎలాంటి ఆధారాల్లేవు. నిధులు విడుదల చేసినంత మాత్రాన నేరంలో పాత్ర ఉందని చెప్పలేం. చంద్రబాబు, తెదేపా ఖాతాకు నిధులు మళ్లింపుపై ఆధారాలు లేవు. ప్రతి ఉపగుత్తేదారు తప్పులకు సీఎంను బాధ్యుడిని చేయలేం. ఉల్లంఘనలపై అధికారులు సీఎంకు చెప్పినట్లు ప్రాథమిక ఆధారాలు లేవు. ఈ కేసు విచారణ మొదలయ్యాక 22 నెలలు చంద్రబాబు బయటే ఉన్నారు. కొద్ది రోజుల ముందే కేసు నమోదు చేసి చంద్రబాబును అరెస్టు చేశారు. విచారణ కాలంలో కేసును ప్రభావితం చేశారనేందుకు ఒక్క ఆధారం లేదు. ఆయన జడ్ ప్లస్ కేటగిరీలో ఎన్ఎస్‌జీ భద్రతలో ఉన్నారు. కేసు విచారణ నుంచి ఆయన తప్పించుకునే అవకాశమే లేదు. కేసు విచారణకు చంద్రబాబు విఘాతం కలిగించే అవకాశం లేదు. సీమెన్స్ డైరెక్టర్, డిజైన్‌టెక్ యజమాని వాట్సప్ సందేశాలకు, చంద్రబాబుకు సంబంధం ఏంటి? చంద్రబాబు లాయర్ల వాదనలతో అంగీకరిస్తున్నాం అని తీర్పు వెల్లడి సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించింది.

**ఎప్పుడెప్పుడు ఏం జరిగిందంటే.?**

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు హయాంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ ఏపీ సీఐడీ సెప్టెంబర్ 9న ఆయన్ను అరెస్ట్ చేసింది. అదే రోజు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. సెప్టెంబర్ 22 వరకూ రిమాండులో ఉన్న చంద్రబాబును, 2 రోజుల పాటు సీఐడీ కస్టడీకి అప్పగించారు. అనంతరం సెప్టెంబర్ 24న మరోసారి బాబుకు రిమాండ్ విధించిన కోర్టు అక్టోబర్ 5 వరకూ దాన్ని కొనసాగించింది.

అనంతరం విచారణ అనంతరం అక్టోబర్ 19 వరకూ చంద్రబాబుకు జ్యుడీషియల్ రిమాండ్ ను ఏసీబీ న్యాయస్థానం పొడిగించింది.

అనంతరం అనారోగ్య కారణాల దృాఎష్యా అక్టోబర్ 31న చంద్రబాబుకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. సుమారు 4 వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం, నవంబర్ 24న సాయంత్రం చంద్రబాబు సరెండర్ కావాలని ఆదేశించింది. ఆయనకు అందించిన వైద్యం వివరాలను నివేదికలో సమర్పించాలని ఆదేశించింది.

స్కిల్ కేసులో సీఐడీ ప్రధాన ఆరోపణలివే

2014 19లో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యూనివర్సిటీలు, ఇంజినీరింగ్ కాలేజీలు కలిపి మొత్తం 40 చోట్ల స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అందుకోసం రూ.3,611.05 కోట్లతో సీమెన్స్, డిజైన్‌టెక్ సంస్థలతో ఏపీఎస్ఎస్‌డీసీ ఒప్పందం కుదుర్చుకుంది. సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థ గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద 90 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు సమకూర్చాలి. ఈ మేరకు 2017 జూన్ 30న జీవో 4ను టీడీపీ ప్రభుత్వం జారీ చేసింది. కానీ జీవో 4కు విరుద్ధంగా ఒప్పందం చేసుకునేలా ఏపీఎస్ఎస్‌డీసీ డైరెక్టర్‌గా ఉన్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.లక్ష్మి నారాయణ, ఎండీసీఈవోగా ఉన్న గంటా సుబ్బారావు చక్రం తిప్పారని సీఐడీ ఆరోపించింది. రూ.100 స్టాంప్ పేపర్‌పై ఒప్పందం చేసుకున్నారు. అందులో తేదీ కూడా వేయలేదని సీఐడీ చెప్పింది. రూ.3,611.05 కోట్ల విలువ మేరకు కాంట్రాక్టును ఎలా నిర్ధారించారన్నదీ కూడా లేదని సీఐడీ చెబుతోంది. సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థలు సమకూర్చాల్సిన 90 శాతం నిధులను ఏ విధంగా లెక్కించారన్నదీ చెప్పనే లేదు. సంబంధిత మొత్తం వేయాల్సిన చోట ఖాళీగా వదిలేశారని సీఐడీ ఆరోపించింది. జీవో ప్రకారం 90 శాతం నిధులు వెచ్చించాలన్న విషయాన్ని సీమెన్స్, డిజైన్ టెక్ కంపెనీలు పట్టించుకోలేదు. అయినా సరే ప్రభుత్వం మాత్రం తన వాటాగా చెల్లించాల్సిన 10 శాతం నిధులను జీఎస్టీతో సహా మొత్తం రూ.371 కోట్లు చెల్లించేసింది. అసలు పనులు చేయకుండానే నిధులు ఎలా చెల్లిస్తారని అప్పటి ఆడిట్ అకౌంటెంట్ జనరల్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినా సరే చంద్రబాబు ప్రభుత్వం పట్టించు కోలేదని సీఐడీ ఆరోపించింది.

**వాదనలు కొనసాగాయిలా..**

రాజకీయ పెద్దలు చెప్పినట్లు ఏపీ సీఐడీ నడుచుకుంటోందని చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాదులు గురువారం వాదనలు వినిపించారు. పోలీసులు చట్టానికి విధేయులై ఉండాలి తప్ప రాజకీయ నేతలకు కాదని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం, సీఐడీ దురుద్దేశపూర్వకంగా, రాజకీయ కక్షతో చంద్రబాబుపై తప్పుడు కేసులు నమోదు చేశాయని, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరారు. వాస్తవాలను దాచిపెట్టి అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. వృాఎత్తి విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నందున బార్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేయవచ్చుగానీ, తాము ఆ పని చేయట్లేదని తెలిపారు.

సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. లొంగిపోయేటప్పుడు రాజమహేంద్రవరం జైలు సూపరింటెండెంట్‌కు సీల్డ్‌కవర్లో వైద్యనివేదికలు అందజేయాలని న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పిటిషనర్ ఉల్లంఘించారు. ఆ నివేదికలు నమ్మశక్యంగా లేవు. బెయిల్ మంజూరుకు వాటిని పరిగణనలోకి తీసుకోనక్కర్లేదు. ప్రభుత్వ వైద్యులతో పరీక్షలు చేయించాలి. మధ్యంతర బెయిల్ పొందిన చంద్రబాబు.. హైదరాబాద్ వెళ్లి ర్యాలీ నిర్వహించి, కోర్టు షరతులను ఉల్లంఘించారు. బేగంపేట పోలీసులు ఆయనపై కేసు నమోదుచేశారు. ఈ కేసులో ఇతర నిందితులకు బెయిల్ మంజూరయిందన్న కారణంతో పిటిషనర్‌కు బెయిల్ ఇవ్వాలని న్యాయవాదులు కోరడం సరికాదు. అందువల్ల బెయిల్ పిటిషన్‌ను కొట్టేయాలి అని కోరారు. ఇరుపక్షాల వాదనలు విని తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు.. తాజాగా బెయిల్ మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది.

# బీజేపీ సబ్ కా సాత్, సబ్ కా విశ్వాస్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బతుకును మార్చే మానిఫెస్టో ఇవ్వడం లో మిగిలిన పార్టీలు విఫలం అయ్యాయని బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. కర్ణాటక, హిమాచల్ లో ఇచ్చిన గారంటీ ల వారంటీ పోయి ప్రజలు తిరగబడ్డాం ˊన్నారు. సంక్షేమం ప్రజలకు అందేలా ప్రణాళిక వేశామని, ఇతర పార్టీలు ప్రజలు పూర్తిగా ప్రభుత్వం మీద ఆధార పడేలా తాయిలాలు ఇస్తున్నారన్నారు. ఉపాధి, ఉద్యోగ కల్పన బీజేపీ విధానం అని, ప్రభుత్వ అస్తులమ్మీ ఉచితాలు ఇచ్చి చేతులు దుల్పుకునే విధానం అని అన్నారు. ఇదంతా ఓట్ల కోసం ఇతర పార్టీలు చేస్తున్న పాట్లు కాంగ్రెస్, తెరాస ఉచితాలు పోటీ పడి వేలం పాట లాగా ప్రకటిస్తున్నారన్నారు. ప్రజలు తెరాస ఎమ్మెల్యేలు, నాయకులని తిప్పి కొడుతున్నారు...గ్రామాల నుంచి తెరాస నాయకుల్ని తిప్పింపంపిస్తున్నరన్నారు. 30 లక్షల కోట్లు ఎక్కడ పోయినాయి.. ఎవరు , ఏ కుటుంబాలు బాగుపడ్డయో ప్రజలు గమనిస్తున్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి కర్ణాటక, హిమాచల్ లాగా అధికారం పొందాలనే తాపత్రయం కాంగ్రెస్ ది అని అన్నారు. అక్కడ ప్రజలు వాపోతున్నారు. అక్కడ తప్పు తెలంగాణ ప్రజలు చెయ్యొద్దని అంటున్నారు. కెసీఆర్ కుటుంబ బాగు తెరాస పాలన గారంటీ, కానీ ఇచ్చిన మాట తప్పడని బీజేపీ, మోడీ గారంటీ అని స్పష్టం చేశారు. 370 ఆర్టికల్ రద్దు, రామ మందిరం, మహిళా రిజర్వ్షన్ల, ట్రిపుల్ తలాల్ రద్దు ఇట్లా అన్నీ చేసినవి గారంటీ అని చెప్పక తప్పదన్నారు. బీజేపీ గారంటీ ల ను ప్రజలు విశ్వసిస్తున్నారు. బీసీ సీఎం చేయగలిగేది బీజేపీ అని ప్రజలు అచంచల విశ్వాసం వ్యక్తం చేస్తున్నారన్నారు. ధరణి పుట్టక ముందు రైతులకు పట్టాలు లేనట్టు కెసిఆర్ విడ్డూరంగా మాట్లాడుతున్నారు.

# రాష్ట్రంలో విధ్వంస పరిపాలన

● జగన్ పాలనలో ఎవ్వరూ సంతోషంగా లేరు ● ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీలను మోసం చేసిన జగన్ ● ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు, అరెస్టులు ● అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే బిజేపి లక్ష్యం ● రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో విధ్వాంసకర పాలన సాగుతోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి విమర్శించారు. నగర పరిధిలోని విష్ణు ప్రియ కల్యాణ మండపంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు శివారెడ్డి అధ్యక్ష తన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు పురం దేశ్వరితో పాటు రాష్ట్ర, జిల్లా ముఖ్య నేతలు పాల్గొన్నారు. జరిగిన సమావేశంలో పురంధేశ్వరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో విధ్వాంస పాలన సాగుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీ ప్రజలు ఎవ్వరూ ఆనందంగా లేరు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధి ,ంచిన 27 ప్రభుత్వ పథకాలను రద్దు చేసిన ఘనత జగన్‌కు దక్కుతోందన్నారు. సబ్ ప్లాన్ నిధులు కూడా పక్కదారి పట్టించారు. దళిత సంక్షేమాన్ని పూర్తిగా జగన్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. బిసీ కమిషన్‌కు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించినా, రాష్ట్రంలో ఎందుకు కల్పించలేక పోయారు చెప్పాలన్నారు. బిసీ సంక్షేమాన్ని పట్టించుకో కుండా అబద్దపు హామీలతో కాలం వెల్లదీస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసీలు, మైనార్టీలకు ఏమి చేశారని సామాజిక సాధికారత బస్సు యాత్రలు చేస్తున్నారని ప్రశ్నించారు. తొమ్మిదేళ్ళ మోడి పాలన అద్భుతం అన్నారు. ఏ ప్రభుత్వం చేయలేని, సాహసిం చలేని పనులకు బిజేపి శ్రీకారం చుట్టిందన్నారు. 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ మహిళ బిల్లును పాస్ చేసిన ఘనత మోడీది అన్నారు. అదే విధంగా మాదిగ చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణకు మోడీ అండగా నిలిచారన్నారు. సామాన్య ప్రజలకు బిజేపి అండగా నిలుస్తుందన్నారు. పార్టీలో ఉన్న సామాన్య కార్యకర్తకు కూడా బిజేపి ప్రాధాన్యత ఇస్తుంది. అందుచేత కుటుంబ రాజకీయ పార్టీలకు స్వస్తి చెప్పి అవినీతి రహిత పాలన అందిస్తున్న భారతీయ జనతా పార్టీని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా జిల్లా నాయ కత్వం గ్రామ స్థాయిలో పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, జగన్ సర్కార్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అలా చేయడం వలన బిజేపి గ్రామ స్థాయి లో పుంజుకుంటుందని తెలిపారు. భవిష్యత్తు రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ నేత బీఎల్ సంతోష్, సోము వీర్రాజు, సత్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు టిడిపిలోనే పెద్ద పీట

● సీఎం జగన్ రెడ్డికి కపట ప్రేమ మాత్రమే ● ఎన్నికల వేళ నా బీసీలంటూ జగన్ మోసానికి తెర తీశారు ● టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల, కిమిడి కళా వెంకట్రావుల ధ్వజం



పార్వతీపురం, నవంబర్ 20, (మేజర్ న్యూస్).. బడుగు బలహీన వర్గాలు బీసీలు మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే గుర్తింపు వచ్చిందని మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రాజకీయ ప్రవేశంతో బీసీలు ఇతర వర్గాలు రాజకీయ చైతన్యాన్ని పొంది సమాజంలో గుర్తింపును కల్పించారని అన్నారు. సీఎం జగన్ రెడ్డి రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో గతంలో పాడిన పాట ఒక్క ఛాన్స్ బదులు ఈసారి నా బీసీలు నా ఎస్సీలు అంటూ కొత్త పల్లవి ఎత్తుకున్నారని తెలుగుదేశం పార్టీ వలట్ బ్యూరో సభ్యులు యనమల రామకృాఎష్ణుడు, మాజీ రాష్ట్రపతి అధ్యక్షులు మరో పాలు బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఎద్దేవా చేశారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం పార్వతీపురంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలు సంయుక్తంగా బీసీ సాధికారతపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ బోనాల విజయచంద్ర అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పెద్దలు మాట్లాడుతూ అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సాధికార యాత్రల పేరిట రాష్ట్రంలో మరో దోపిడీకి శ్రీకారం చుట్టిందని ఆరోపించారు రాష్ట్రంలో సీఎం జగన్ రెడ్డి పాలన కొన్ని వర్గాలకే లాభదాయకం కాక మెజారిటీ వర్గాలు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని సామాన్యులకు పట్టిన అన్నం కూడా చేతికిందని పరిస్థితి నెల తొక్కుకొని ఉందని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బ్యూరోక్రాట్లు ఇసుక దందాలు మైన్స్ ఆగడాలు బాహాటంగా వ్యతిరేకపోయి ఇదేమని ప్రశ్నించే వారికి సంకెళ్లు వేసే పరిస్థితి దావురించిందని గతంలో ఎన్నడూ ఇటువంటి రాజకీయ విద్రోహ చర్యలు నెలకొనలేదని జగన్ రెడ్డి పుణ్యమా అంటూ రాష్ట్ర ప్రజలు రాజకీయ పార్టీలు అన్ని విధాల ఇబ్బందులు పాలవుతున్నారని ఈ దౌర్భాగ్యపు పరిస్థితి మరి ఎన్ని రోజులు లేదని మరో నాలుగు నెలల్లో రాబోయే ఎన్నికల్లో ప్రజలు జగన్ పాలనకు చరమాంకం పడి తెలుగుదేశం జనసేన పార్టీలకు మద్దతు పలుకుతారని అందులో సందేహం లేదని అధికారంలోకి వచ్చిన వెంటనే రాజకీయ కక్ష కేసులన్నింటికీ కాబోయే ముఖ్యమంత్రి ఒక్క పెన్నుపోటుతో వదిలిస్తారని భరోసా ఇచ్చారు.

# సత్యం గెలిచింది

● అసత్యంపై అసలు యుద్ధం ఆరంభం
● మన నాయకుడు చంద్రబాబు కడిగిన ముత్యమే
● టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



అమరావతి : సత్యం గెలిచింది..అసత్యంపై యుద్ధం మొదలవబోతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. చంద్రబాబుకి స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు చేసిన వ్యాఖ్యలని పేర్కొంటూ లోకేష్ ఒక ప్రకటన విడుదల చేశారు.

"సత్యమేవజయతే" మరోసారి నిరూపితమైంది. ఆలస్యమైనా సత్యమే గెలిచింది. జగన్ కనుసన్నల్లో వ్యవస్థల మేనేజ్మెంటుపై సత్యం గెలిచింది. చంద్రబాబు గారి నీతి, నిజాయితీ, వ్యక్తిత్వం మరోసారి సమున్నతంగా తల ఎత్తుకుని నిలబడింది. "నేను తప్పు చేయను, తప్పు చేయనివ్వను" అని బాబు గారు ఎప్పుడూ చెప్పేదే మరోసారి నిజమైంది. చంద్రబాబు గారిపై పెట్టిన స్కిల్ డెవలప్మెంట్ కేసు, జగన్ కోసం..జగన్ వ్యవస్థల ద్వారా బనాయించిందని బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా హైకోర్టు చేసిన వ్యాఖ్యల ద్వారా స్పష్టమైంది. అరెస్టు చేసి 50 రోజులకి పైగా జైలులో పెట్టి కనీసం ఒక్క ఆధారమూ ఇప్పటికీ కోర్టు ముందు ఉంచలేకపోయిన తప్పుడు కుట్రలు న్యాయం ముందు బద్దలయ్యాయి. కేసులో ఆరోపించినట్టు షెల్ కంపెనీలు అనేవి లేవని తేలిపోయింది. తెలుగుదేశం పార్టీ ఖాతాలోకి డబ్బులు పడ్డాయనేది పచ్చి అబద్ధమని, వాట్సాప్ మెసేజ్ చాట్ అంతా బూటకమని స్పష్టమైంది. చంద్రబాబుకి రూపాయి కూడా రాని స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు కోసం అధికారులపై ఒత్తిడి తెచ్చారనేది అవాస్తవమని న్యాయస్థానమే తేల్చేసింది. స్కిల్ డెవలప్మెంట్ స్కీంని స్కాంగా మార్చేసి చంద్రబాబు గారి 45 ఏళ్ల క్లీన్ పొలిటికల్ ఇమేజ్ డ్యామేజ్ చేయడానికి జగన్ అండ్ కో పన్నాగమని దేశమంతటికీ తెలిసింది. హైకోర్టు వ్యాఖ్యలతో కడిగిన ముత్యంలా మా బాబు గారు ఈ కుట్రకేసులన్నింటినీ జయిస్తారు. సత్యం గెలిచింది. జగన్ అనే అసత్యంపై యుద్ధం ఆరంభం కానుంది.




# తెలంగాణ ఎన్నికల పర్వం



# బిజెపి తెలంగాణ ప్రజల పార్టీ

## టిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలు కుటుంబ పార్టీలు

● బిజెపి అధికారంలోకి వస్తే బీసీ సీఎం ● ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉంది ● సెప్టెంబర్ 17న అమరుల విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తాం ● ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం ● ఫసల్ బీమా అమలు చేస్తాం ● అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపిస్తాం ● కేంద్ర హోం మంత్రి అమిత్ షా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రజల పార్టీ అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జనగామ విజయ సంకల్ప సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుటుంబ పార్టీలు – బీజేపీ తెలంగాణ ప్రజల పార్టీ అని స్పష్టం చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్ల రజాకార్ల నుంచి రాష్ట్రం విముక్తి పొందిందని గుర్తు చేశారు. ఎంతోమంది అమరవీరుల ప్రతిఫలంగా వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని విమర్శించారు. ఓవైసీకి భయపడి కేసీఆర్ విమోచన దినోత్సవాలు జరపలేదని, బీజేపీ ప్రభుత్వం రాగానే విమోచన దినోత్సవాలను అధికారికంగా జరుపుతామని, భైరాన్పల్లిలో అమరవీరుల కోసం స్మారక స్థూపం నిర్మిస్తామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుటుంబ పార్టీలు అని అన్నారు. బీజేపీ తెలంగాణ ప్రజల పార్టీ. మోదీ హయాంలో దేశ ఖ్యాతి విశ్వవ్యాప్తమైందన్నారు. మోదీ కొత్త పార్లమెంట్ నిర్మించి దేశం గర్వించేలా చేశారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రాగానే బీసీ వ్యక్తిని సీఎం చేస్తాం. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. అవినీతిలో కేసీఆర్ పాలన అగ్ర స్థానంలో ఉందన్నారు. కాళేశ్వరం కుంభకోణం.. మిషన్ భగీరథ మిషన్ కాకతీయ మొత్తం కుంభకోణం మయమే. రాజ్యాంగ విరుద్ధమైన 4 శాతం ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తామని, పసువు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. ఫసల్ భీమా అమలు చేస్తాం. పేదలకు వైద్య సాయం కోసం 10 లక్షల వరకు ప్రభుత్వమే భరిస్తుంది. తెలంగాణలో అధికారంలోకి వచ్చాక బీసీని సీఎం చేస్తాం. సర్దార్ వల్లభాయ్ పటేల్ తోనే తెలంగాణ విముక్తమైందన్నారు. ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ నెరవేర్చలేదు. కేసీఆర్ ప్రభుత్వం అత్యంత అవినీతిమయమైందన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై విచారణ జరిపి జైలుకు పంపిస్తాం. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుటుంబ పార్టీలు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉంది. దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టులలో భారీగా అవినీతి. బీజేపీకి అధికారంలోకి రాగానే వరికి రూ. 3100 మద్దతు ధర ఇస్తాం. ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తోందన్నారు. బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు 2జీ, 3జీ, 4జీ పార్టీలు. బీఆర్ఎస్ 2జీ పార్టీ అని..అంటే కేసీఆర్, కేటీఆర్ లపార్టీ. మూడు తరాలుగా వారసత్వ రాజకీయాలు చేస్తున్న ఎంఐఎం 3జీ పార్టీ. కాంగ్రెస్ లో నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, రాహుల్ గాంధీల వారసత్వ రాజకీయాలు కొనసాగుతున్నాయి. కాబట్టి అది 4జీ పార్టీ. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా సెప్టెంబర్ 17న విమోచన దినం నిర్వహిస్తామనీ, బైరాన్ పల్లిలో అమరవీరుల స్మారకం నిర్మిస్తామన్నారు. అవినీతికి పాల్పడినవారిని జైలుకు పంపిస్తామన్నారు.

# కరెంటు కథ కంచికే

## కాంగ్రెస్‌ను ఓడించండి- ప్రజాస్వామ్యాన్ని రక్షించండి

● విద్యుత్ గోల్మాల్ చేస్తరు ● ప్రజల ప్రయోజనాలతో ఆడుకుంటరు ● ఇందిరమ్మ పాలనలో ఆకలి రాజ్యం ● హైదరాబాద్ ఉండేటోళ్లు మనకెందుకు ● స్థానికులను గెలిపించుకుందాం ● ఇప్పటికే ఎంతో చేసినం -ఇంకా చేస్తాం ● తెలంగాణ కోసం పుట్టిన బిడ్డ బిఆర్ఎస్ ● మిగతావన్నీ పరాయి పార్టీలు ● ప్రజా ఆశీర్వాద సభలలో ముఖ్యమంత్రి కేసీఆర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగంలో, సౌకర్యం విషయంలో సంతృప్తిగా ఉన్నామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ గెలిస్తే కరెంటు సౌలత్ కథ ముగిసినట్టేనని ఆందోళన వ్యక్తం చేశారు. కరెంట్ కథ కంచికి చేరొద్దు అనుకుంటే ఆ పార్టీని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు.

ఆయన సోమవారం మానకొండూరు, స్టేషన్ ఘన్పూర్, నకిరేకల్, నల్గొండ లలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎవరిని కూడా వదలకుండా ప్రతి ఒక్కరికి సహాయం చేశామని చెప్పారు. తమ పార్టీ తెలంగాణ రాష్ట్రం కోసమే పుట్టిందని ఆయన ఉద్ఘాటించారు. అయిదు దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని, ఆ దిశగా ప్రజలు ఆలోచించాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి చావులు తప్ప ఇంకేమీ లేవన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రగల్భాలు మీకందరికి తెలుసునని చెప్పారు. నకిరేకల్ లో గెలిచిన తర్వాత రామన్నపేట నుండి నకిరేకల్ వరకు తాము అందరిని పండబెట్టి తొక్కుతామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటున్నారని తనకు నకిరేకల్ లో చెప్పారన్నారు. పండబెట్టి తొక్కేవాళ్లే మనకు ఎమ్మెల్యేలు కావాలా అని ఆయన ప్రశ్నించారు. భూపాల్ రెడ్డి ఓడినా గెలిచినా ప్రజల మధ్యే ఉన్నారని చెప్పారు. ఓడినా గెలిచినా కూడ ప్రజల మధ్యే భూపాల్ రెడ్డి ఉంటాడన్నారు. గతంలో భూపాల్ రెడ్డి ఓటమి పాలైనా ఇక్కడే ఉన్నాడని కేసీఆర్ గుర్తు చేశారు. ప్రజల మధ్య ఉండే వారు ఎమ్మెల్యేలుగా కావాలా, గెలవగానే హైద్రాబాద్ లో ఉండేవాళ్లు కావాలో తేల్చుకోవాలని ప్రజలను కేసీఆర్ కోరారు. నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం తన దత్తత కిందే ఉందన్నారు. ప్రస్తుతం చేసిన అభివృద్ధి కంటే ఇంకా మరింత అభివృద్ధి చేసామని కేసీఆర్ చెప్పారు. తమ పాలనలో తెలంగాణలో కర్ఫ్యూ లేదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిత్యం కర్ఫ్యూలు ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏర్పడ్డదే తెలంగాణ రాష్ట్ర సాధన, తెలంగాణ ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ ఏర్పడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. యాభై ఏండ్ల కాంగ్రెస్ రాజ్యంలో అప్పులపాలైన రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్నమే లేదన్నారు. ఇందిరమ్మ రాజ్యం మంచిగుంటే ఎన్టీ రామారావు పార్టీ ఎందుకు పెట్టిండని ఆయన ప్రశ్నించారు. రెండు రూపాయల కిలో బియ్యం ఎందుకు పెట్టాల్సి వచ్చింది? ఎన్టీఆర్ వచ్చిన తర్వాత కదా కొంచెం పేదల కడుపు నిండిందని కేసీఆర్ గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం బాగుంటే మనోళ్లు బొంబాయి, భీవండిలకు ఎందుకు వలస పోయారని కేసీఆర్ ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఎమర్జెన్సీ పెట్టి అందరినీ పట్టు కపోయి జైళ్లేసుడు, ప్రభుత్వాలు కూలగొట్టుడేనా? అని ఆయన అడిగారు. 1956 లో తెలంగాణను ఆంధ్రాలో కలుపొద్దని మొత్తుకున్నా వినలేదన్నారు. కాంగ్రెస్ ఆనాడు చేసిన తప్పిదానికి 58 ఏండ్లు కొట్లాడితే గానీ బయటపడలేదని కేసీఆర్ గుర్తు చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ ప్రభుత్వం 400 మంది తెలంగాణ బిడ్డల్ని పిట్టలను కాల్చినట్టు కాల్చిచంపిందని చెప్పారు. 2004లో తెలంగాణ ఇస్తమని మనతో పొత్తు పెట్టుకుని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా తెలంగాణ ఇవ్వని విషయాన్ని కేసీఆర్ గుర్తు చేశారు. తాను దీక్ష చేస్తేనే తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. 15 ఏళ్లు పేగులు తెగేదాక కాంగ్రెస్ తో కొట్లాడిన చరిత్ర బీఆర్ఎస్దేనని కేసీఆర్ గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వెళ్తున్నామన్నారు. నాడు కాంగ్రెస్ హయాంలో పెన్షన్ రూ. 200 మాత్రమే ఉంటే తమ ప్రభుత్వం పెంచిన విషయాన్ని కేసీఆర్ ప్రస్తావించారు. దేశంలో హోంగార్డులకు అత్యధిక వేతనం ఇచ్చేది ఒక్క మన తెలంగాణలోనేనని కేసీఆర్ చెప్పారు. ఆటో రిక్షా వాళ్లకు ఇండియా మొత్తంలో పన్ను వసూలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ఆటో రిక్షా కార్మికులకు ఎన్నికల తర్వాత ఫిట్ నెస్ కు సంబంధించిన ఫీజులు లేకుండా రద్దు చేస్తామని ఆయన ప్రకటించారు. కరీంనగర్ అమ్మాయినే నేను పెండ్లి చేసుకున్న. కరీంనగర్ కు నాకు ఏదో వైబ్రేషన్ ఉన్నది. మన ప్రభుత్వంలో నీటి తీరువా పాత బకాయిలను తీర్చడమే గాకుండా, మొత్తానికే రద్దు చేసిన. రైతులకు 24 గంటల ఉచిత కరెంటును ఇస్తున్నాం. కాంగ్రెస్ రాజ్యంలో ఎప్పుడన్నా విన్నామా రైతు బంధు అనే పదం అని ఆయన ప్రశ్నించారు. రైతు బంధు పుట్టించిందే కేసీఆర్ అని ఆయన చెప్పారు. తెలంగాణలో 3 కోట్ల టన్నుల ధాన్యాన్ని పండించిన విషయాన్ని కేసీఆర్ తెలిపారు. రైతు బంధు వేస్ట్ అని కొందరు కాంగ్రెస్ నాయకులు అంటున్నరనీ, రైతు బంధు ఉంచాలా, వద్దా అని ఆయన ప్రజలను అడిగారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందా, 24 గంటలు ఇవ్వాలా అని ఆయన ప్రశ్నించారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి శివకుమార్ 24 గంటల కరెంటు ఇస్తున్న మన దగ్గరికొచ్చి తమ రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇస్తున్న విషయాన్ని ప్రకటించా రన్నారు. ధరణిని తీసేసి భూమాత అనే పోర్టల్ పెడతామని కాంగ్రెస్ చెబుతుందన్నారు. కాంగ్రెస్ పెట్టేది భూమాత కాదు.. భూమేత అని కేసీఆర్ విమర్శించారు. రైతులకు, కౌలుదార్లకు జుట్లు జుట్లు ముడేసి పంచాయతీ పెట్టించి పబ్బం గడువుకోవాలని కాంగ్రెస్ చూస్తుందన్నారు. ధరణి తీసేస్తే రైతు బంధు డబ్బులు ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు. రైతుల భూములపై సర్వ హక్కులను తమ ప్రభుత్వం రైతులకే కట్టబెట్టిందన్నారు.

# సింగరేణిపై కపట ప్రేమ-కాంగ్రెస్ వస్తే ఉనికి నిర్వీర్యమే

● వాళ్లది భస్మాసుర హస్తం ● మాది ఆపన్న నేస్తం ● ఓటరులారా ఆలోచించండి ● కాంగ్రెస్ వాళ్ళు ఆగం చేస్తున్నరు ● కెసిఆర్ కాపాడుతున్నరు ● కోర్టులలో కేసులు వేసి ఉద్యోగాలు రాకుండా అడ్డుకున్నరు ● అగ్రవర్ణ పేదలకు నియోజకవర్గానికి ఒక గురుకుల పాఠశాల ● మోడి పాలనలో నింగినంటిన ధరలు ● ఎన్నికల సభల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీది సింగరేణి పై కపట ప్రేమ మాత్రమేనని శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సింగరేణి సంస్థ ఉనికి నామమాత్రంగా మారుతుందని అనడంలో ఎలాంటి సందేహం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పార్టీని ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. సోమవారం ఆమె మంథనితో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొన్నరు. కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. ఈ సందర్భంగా కవిత ప్రసంగిస్తూ

సింగరేణి సంస్థని కాంగ్రెస్ పార్టీ నాశనం చేస్తే సీఎం కేసీఆర్ కాపాడారని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఆ పార్టీకి సింగరేణిపై ప్రేమ లేదని, సంస్థను ఎవరికో తాకట్టుపెట్టాలన్నదే కాంగ్రెస్ పార్టీ తాపత్రయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి చెడిపోడానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్ బాబును ప్రశ్నించారు. సంస్థ అప్పులపాలు అయ్యి 49 శాతం కేంద్ర ప్రభుత్వానికి కుదవపెట్టిన స్థితికి తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా అని నిలదీశారు. సీఎం కేసీఆర్ వచ్చాక సింగరేణి మంచి కోసం అనేక కార్యక్రమాలు చేశామని, 22 వేల డిపెంటెండ్ ఉద్యోగాలు నేరుగా ఇచ్చామని, సంస్థలో మొత్తం 19 వేల ఉద్యోగాలు కల్పించామని వివరించారు. కోర్టుల్లో కేసులు వేసి ఆ ఉద్యోగాల భర్తీని కూడా కాంగ్రెస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణితో పాటు ఆర్టీసీ వంటి సంస్థలను సీఎం కేసీఆర్ కాపాడుకుంటూ వస్తున్నారని, వాళ్లు చంపుకుంటూ వస్తుంటే మనం బతికించుకుంటూ వస్తున్నామని వివరించారు. లాభాల్లో 32 శాతం వాటా కార్మికులు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని తేల్చిచెప్పారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ నాయకులు తనపై కూడా అసత్య ఆరోపణలు చేశారని, సింగరేణి అంటే సిరులవేణి, అది మన తెలంగాణ ప్రాణం అని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లకు ఆ ప్రేమ లేదని, వాళ్లది భస్మస్వర హస్తమని, తమది ప్రజల పాలిట ఆపన్న నేస్తమని చెప్పారు. దాన్ని ఎవరికో తాకట్టు పెట్టాలన్నదే కాంగ్రెస్ తాపత్రయమని ధ్వజమెత్తారు. వాళ్లు అవినీతి గురించి మాట్లాడుతున్నారని, పచ్చకామర్లు ఉన్నవాళ్లకు లోకమంతా పచ్చగా కనిపిస్తుందని, కాబట్టి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నుంచి మంతనిలో శ్రీధర్ బాబు వరకు అదే మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. రూ. 80 వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. లక్ష కోట్లు అవినీతి జరిగిందని ఆరోపిస్తుండడం విడ్డూరంగా ఉందని అన్నారు. పొరపాటున కాంగ్రెస్ కు ఓటేస్తే కర్నాటకలో ఐదు గంటల కరెంట్ ఇస్తున్నట్లు రాష్ట్రం అవుతుందని, సీఎం కేసీఆర్ 24 గంటల పాటు కరెంటు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకొంటున్నారని పేర్కొన్నారు. భేదభావాలు లేకుండా రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ పరిపాలిస్తున్నారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలు దేశంలో ఇతర పట్టణాలను కాదని హైదరాబాద్ లోనే పెట్టుబడులు పెడుతున్నదని, మతకల్లోలు లేకుండా చేశారు కాబట్టి శాంతి భద్రతలు బాగున్నాయి కాబట్టే రాష్ట్రానికి వెల్లువలా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. మంథని నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన పీవీ నరసింహా రావును ప్రధాన మంత్రి అయ్యే స్థాయి వరకు ప్రజలు తీసుకెళ్లారని, కానీ కాంగ్రెస్ పార్టీ ఆయనను ఎప్పుడూ పట్టించుకోలేదని, అవమానించిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ పీవీ నరసింహా రావును ఎంతో గౌరవించిందని, పీవీ శతజయంతి ఉత్సవాలను సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన సంగతిని గుర్తు చేశారు. మంథనిలో కూడా పీవీ నరసింహా రావు విగ్రహాన్ని ప్రతిష్టించించామని చెప్పారు. పీవీ కుమార్తె వాణీ దేవి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీగా ఉండడం సంతోషకరమన్నారు. మన గడ్డ బిడ్డను మనం గౌరవించుకున్నామని, కాంగ్రెస్ ఎప్పుడూ ఆ గౌరవం ఇవ్వలేదని విమర్శించారు.

## బీసీలను ద్రోహం చేసే రాజకీయ

# పార్టీలను బొందపెడుతాం



● బీసీ కుల గణన తక్షణమే చేపట్టాలి ● బీసీ జాబితా నుండి తొలగించిన 26 బీసీ కులాలను వెంటనే తిరిగి చేర్చాలి ● 50 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించాల్సిందే ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ, ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 26 బీసీ కులాలను రాష్ట్ర బీసీ జాబితా నుండి తొలగించి, మరియు రాష్ట్రంలోని బీసీ లను అన్ని విధాలా అన్యాయం, ద్రోహం చేసిన రాజకీయ పార్టీలను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బొందపెడుతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర తొలగించబడిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ అధ్యక్షత నిర్వహించిన సమావేశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ తొలగించిన వెనుకబడిన 26 కులాలను 8 రోజల లోపు బీసీ జాబితాలో కలపాలని సిఎం కెసిఆర్ ను డిమాండ్ చేశారు. ఇప్పటికే విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో ఎంతో నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లితండ్రులు బీసీలుగా ఉంటె పిల్లలు ఓసీలు ఎలా అవుతారని అయన ప్రశ్నించారు. బీసీలను విభజించి అధికారంలోకి వస్తామంటే బీసీలు ఊరుకోరని తరిమి తరిమి కొడుతారని అయన హెచ్చరించారు. రాష్ట్రంలోని బీసీలందరు ఏకమై బీసీ వ్యతరేక విధానాలకు పాల్పడే రాజకీయ పార్టీలకు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పాలని అయన పిలుపునిచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు తివ్వాలనే విషయం నాలుగు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. డిసెంబర్ 13, 14 న జరగనున్న పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ 5 వేల మందితో ఢిల్లీలో ధర్నా చేపట్టనున్నట్లు ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ద్రోహి, దగాకోరు, మోసకారి కెసిఆర్ ను చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ ను ఓడించేందుకు కెసిఆర్ మోసాల చిట్టా 'ఒక కేసీఆర్ 100 అబద్ధాలు' లక్షలది పాంప్లెంట్లలను పంపిణీ చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి కెసిఆర్ రూ. 10 లక్షల అప్పు మిగిల్చాడని అన్నారు. కాలేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్ల గంగపాలు చేశాడని, భూస్వాములకు రైతుబంధు ఇచ్చి వేలకోట్ల రూపాయలు వృథా చేశాడని దుయ్య బట్టారు. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ వేసి అనేక ఆటంకాలు సృష్టించి ఉద్యోగాలు రాకుండా చేసాడని అయన మండిపడ్డారు. ధరణితో పేదలు భూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులకు కోత పెట్టడంవల్ల విద్యారంగం పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. ఉద్యోగులకిచ్చిన హామీలు నెరవేర్చక గల్లీకో మద్యం షాపు, బెల్ట్ షాపులు పెట్టి ప్రజలను మద్యానికి బానిస చేశాడని అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. బీసీల ద్రోహి సీఎం కెసిఆర్ రాష్ట్రంలో బీసీ జాబితా నుండి 26 బీసీ కులాలను తొలగించి వారికీ తీవ్ర అన్యాయం చేసాడని, రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో తొలిగించిన బీసీ కులాల జనాభా 20 వేల నుండి 60 వేల వరకు ఉంటుందని, రాజకీయ పార్టీల గెలువు ఓటమిల ప్రభావితం చేయగల శక్తి తొలిగించిన 26 బీసీ కులాలకు ఉందని అయన పేర్కొన్నారు. బీసీ జాబితా నుండి తొలగించిన 26 బీసీ కులాలను తాను అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి చేరుస్తామని హామీ ఇస్తూ కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మానిఫెస్టోలో చేర్చిందని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం తొలిగించిన 26 బీసీ కులాలు కాంగ్రెస్ పార్టీ తరవున ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థుల గెలువు కోసం కృషి చేస్తాయని ఆళ్ల రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, నిరుద్యోగ జేసి చైర్మన్ నీల వెంకటేష్ ముదిరాజ్, సుధాకర్, రాజేందర్, అనంతయ్య, పితాని ప్రసాద్ , బిల్ల దీపిక తదితరులు పాల్గొన్నారు.

# తానా ద్వారా ఎన్‌టిఆర్ స్మారక నాణెం

## ఎన్‌టిఆర్ సెంటినరీ కమిటీ అధ్యక్షులు టిడి జనార్ధన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తానా ద్వారా అమెరికాతో సహా ప్రపంచంలోని వివిధ దేశాలలో ఎన్టిఆర్ స్మారక నాణెం సులభంగా అందుబాటులో వచ్చేలా ఒక ఒప్పందం జరిగిందని ఎన్ .టి .ఆర్ సెంటినరీ కమిటీ అధ్యక్షులు టి .డి జనార్దన్ తెలిపారు. సోమవారం రోజు హైద్రాబాద్ లో తానా అధ్యక్షులు శృంగవరపు నిరంజన్, హైదరాబాద్ మింట్ సీజీఎం వి.ననరసింహ నాయుడు, జాయింట్ డెరెక్టర్ గుండవునీడి శ్రీనివాస్తో జనార్ధన్ ఒక సమావేశం ఏర్పాటు చేశారు. భారత ప్రభుత్వం ఎన్టిఆర్ శతజయంతిని పురస్కరించుకొని విడుదల చేసిన ఎన్టిఅర్ స్మారక నాణెం ఇప్పటికే 25వేలకు పైగా అమ్ముడయ్యాయనీ, అయితే, అమెరికాతో సహా పలు దేశాలలోని ఎన్టిఆర్ అభిమానులు తమకు కూడా స్మారక నాణెం కావాలని కోరుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటయ్యిందని ఆయన చెప్పారు. తానా అధ్యక్షులు శృంగవరపు నిరంజన్ మాట్లాడుతూ అమెరికాలోని వివిధ నగరాలలో ఉన్న తెలుగువారు ఎన్టిఅర్ స్మారక నాణెం కావాలని కోరుతున్నారని, వారందరికీ నాణెం సులభంగా లభించడానికి మింట్ అధికారులతో సమావేశమయ్యామని తెలిపారు. మింట్ సీజీఎం నరసింహ నాయుడు మాట్లాడుతూ ఇప్పటికే ఎన్టిఆర్ స్మారక నాణెన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావటానికి వెబ్ సైట్ ఏర్పాటయ్యిందని చెప్పారు . దీని ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇంటికి పంపిస్తామని చెప్పారు . మింట్ జాయింట్ డెరెక్టర్ గుండవునేడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్టిఆర్ స్మారక నాణెనికి వచ్చిన డిమాండ్ను దృష్టిలో పెట్టుకొని తానా వారి సహకారంతో విదేశాలలో వున్న వారికి కూడా ఈ నాణెం ను పంపించడం జరుగుతుంది అన్నారు. రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పెంటపాటి వుల్లారావు మాట్లాడుతూ ఎన్టిరామారావు స్మృతులు నిత్యనూతనమని ,ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని, దేశ సామాజిక రాజకీయ రంగాలపై ఆయన చూపిన ప్రభావం ఎనలేనిదని, అందువల్లనే ఎన్టిఆర్ స్మారక నాణెలకు అంత డిమాండ్ ఏర్పడినదని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అండమాన్, నికోబార్ అధ్యక్షులు మాధవనాయుడు మాట్లాడుతూ.. ఎన్టిఆర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లటానికి కృషి చేస్తున్న టి.డి.జనార్ధన్ అభినందనీయులని పేర్కొన్నారు. టి.డి. జనార్ధన్ మాట్లాడుతూ ఎన్టిఆర్ అనే మూడు అక్షరాలకు ఉన్న శక్తిని వివరించటం ఎవరి వల్ల కాదని, పేదవాడి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. అన్న రామారావు గారి స్మారక నాణెం ప్రపంచంలో వున్న తెలుగు తెలుగు వారందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతోనే సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టిఅర్ సెంటినరీ కమిటీ సభ్యులు దొప్పలపూడి రామ్మోహనరావు, మధుసూదనరాజు, భగీరథ, విక్రమ్పూల, మండవ సతీష్ల పాల్గొన్నారు.

2030 నాటికి భారత భవ్య వెలుగులకు ముఖ్యమైన 6వ అంశంగా 'బ్లూ ఎకా నమీ (నీలి ఆర్థిక వ్యవస్థ)' దోహదపడాలని భారత ప్రభుత్వ 'సైన్స్, టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ' లక్ష్యంగా నిర్ణయించుకోవడం ముదావహం. 2010లో 'గుంటర్ పౌలీ' రచించిన 'ది బ్లూ ఎకానమీ: 10 ఇయర్స్, 100 ఇన్నొవేషన్స్, 100 మిలియన్ జాబ్స్' అనే పుస్తకం ద్వారా బ్లూ ఎకానమీ గూర్చి ప్రస్తావన చేశారు. ప్రపంచవ్యాప్తంగా సముద్ర జలాలు సాలీనా 5 ట్రిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారం చేయడం జరుగుతున్నదని, 2032 నాటికి 10 ట్రిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. విశ్వవ్యాప్తంగా 350 మిలియన్ల ప్రజలు మత్స్య పరిశ్రమతో జీవనోపాధి పొందుతున్నారు. 2025 నాటికి 34 శాతం ముడి చమురు తీరప్రాంతాల ద్వారా లభిస్తుంతుందని అంచనా. ఆక్వా కల్చర్ పరిశ్రమ ద్వారా 50 శాతం సముద్ర ఆహారం దొరుకుతున్నదని విశ్లేషి స్తున్నారు. మత్స్య పరిశ్రమ ఉత్పత్తులు పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలను "నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్"గా పిలుస్తారు. దేశ ఆర్థికాభివృద్ధి పెరుగుదల, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆరోగ్యకర సముద్ర జీవ వ్యవస్థలు వంటి లక్ష్యాలను అధిగమించడానికి సముద్ర వనరులను సుస్థిరాభివృద్ధికి వినియోగించడాన్ని 'నీలి ఆర్థిక వ్యవస్థ లేదా బ్లూ ఎకానమీ' అని నిర్వచిస్తారు. సముద్రాల ఆరోగ్యాన్ని రక్షించు కుంటూనే మహా సాగరాల వనరులను మానవాళి సుస్థిరాభివృద్ధికి, ఉత్పత్తులను పెంచక పోవడానికి "బ్లూ ఎకానమీ" దోహదపడుతుంది. సమాజాభివృద్ధికి సుస్థిర సముద్ర శక్తిని వినియోగించడం, మత్స్యపరిశ్రమ ఉత్పత్తులను పెంచుకోవడం, సముద్ర ఉపరితల రవాణా ను సమర్థవంతంగా వాడుకోవడం, సముద్ర తీరాలను పర్యాటక పరిశ్రమలుగా వాడుకో వడం, కార్బన్ ఉద్గారాలను సముద్ర జలాలు శోషణం చేసుకోవడం, వ్యర్థ జలాల నిర్వహణ

## సుస్థిరాభివృద్ధి దిశగా 'బ్లూ ఎకానమీ'

లాంటి అంశాలు బ్లూ ఎకానమీ పరిధిలోకి వస్తాయి. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా సముద్రాలను, తీరప్రాంతాలను సమర్థవంతంగా, నవ్య ఆవిష్కరణలతో పర్యావరణ హితంగా వినియోగించుకోవడమే బ్లూ ఎకానమీ అని అర్థం చేసుకోవాలి.

ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో 14వ అంశంగా 'సుస్థిరాభివృద్ధిలో సముద్ర వనరులు' అనబడే విషయాన్ని తీసుకున్నారు. భూగోళ ఉపరితలంలో 75 శాతం జలాలతో ఆక్రమిం చబడి, 97 శాతం జలం సముద్రాల రూపంలోనే ఉండడం మనకు తెలుసు. ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న కార్బన్ డై ఆక్సైడ్‌లో 30 శాతం వరకు సముద్రాలు శోషణం చేసుకుంటూ జీవ వ్యవస్థను కాపాడుతూ భూతాపాన్ని తగ్గిస్తున్నాయి. ప్రపంచ జిడిపీలో 3-5 శాతం సముద్ర వనరుల నుంచే రావడం జరుగుతున్నది. ఆదాయ వనరు లుగా, ఉద్యోగ ఉపాధులను కల్పిస్తూ మానవాళి జీవన ప్రమాణాలు పెరగడానికి సముద్రాలు సహకరిస్తున్నాయి. ఆహార భద్రతకు, తరగని శక్తి ఉత్పత్తులకు, నూతన ఔషధాల తయారీకి, ప్రోటీన్ ఆహారం అందించడానికి, సముద్ర గర్భం లోంచి ఖనిజ లవణాలను పొందడానికి, దేశ భద్రతకు సముద్ర వనరులు ఉపకరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో సముద్రాలను 'సన్‌రైజ్ సెక్టార్'గా కూడా పరిగణించడం జరుగుతుందని ఆశిస్తున్నారు.

చమురు అక్రమ రవాణా, ప్రమాదకర ఆయుధాల రవాణా, సముద్రాలు ఉగ్రవాద కేంద్రాలుగా మారడం, మానవ అక్రమ రవాణా, స్మగ్లింగ్ లాంటి అంశాలు సముద్ర జలాలతో ముడిపడి ఉంటాయి. ప్రతి ఏట సునామీలు, తుఫాన్లు, హరికేన్లు, టైకూన్స్ లాంటి ప్రకృతి విపత్తులతో లక్షల మానవాళి ఉపాధిని కోల్పోతున్నారు. మానవ ప్రేరేపిత చమురు లీకేజ్, వాతావరణ మార్పులతో సముద్ర ఆరోగ్యం దెబ్బ తింటున్నది. వాతావరణ ప్రతికూల మార్పులతో సముద్ర ఉష్ణోగ్రతలు, ఆమ్ల గుణం, జల ప్రాణుల మనుగడ సమస్యలు లాంటివి పెరగడం నిరంతరం జరుగుతూనే ఉందని మరువరాదు. మురికి నీరు, వ్యవసాయ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలతో కలిసి తీవ్ర కాలుష్యానికి కారణం అవుతున్నాయి. సముద్ర వనరులను స్వార్థ ప్రయోజనాలకు దుర్వినియోగం చేయడంతో మహా సముద్రాల సహజ ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నట్లు గమనిస్తున్నాం.

భారత ప్రభుత్వం 'నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్' పేరుతో సముద్ర ఆహారం, ఆక్వాకల్చర్ పరిశ్రమలను పెంచడానికి 'నీలి కాంతి మిషన్'ను 7వ పంచవర్ష ప్రణాళికలో (1985-90) ప్రవేశ పట్టడం జరిగింది. మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తూ మత్స్యకార వర్గాన్ని కాపాడే ప్రయత్నాన్ని 'నీలి విప్లవం' పేరుతో తీసుకోవడం జరిగింది. ఇండియాలో ఆక్వాకల్చర్ పరిశ్రమ ప్రతి ఏట గణనీయంగా పెరగడం గమనించబడుతున్నది. పర్యావరణ పరిరక్షణ, జీవ వ్యవస్థ భద్రత, సుస్థిరాభివృద్ధి దిశగా నీలి విప్లవ అడుగులు పడడం హర్షదాయకం. నీలి విప్లవ ఫలితంగా మత్స్య, ఆక్వాకల్చర్ పరిశ్రమలు విస్తరించడం జరుగుతూ పేదరిక నిర్మూలనకు దారులు పడుతున్నాయి. నేడు ఇండియాలో 4.7 మిలియన్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతూ, ప్రతి ఏట 14.8 శాతం వృద్ధిని రికార్డు చేస్తున్నది. ప్రపంచ దేశాల్లో మత్స్య పరిశ్రమలో ఇండియా 2వ స్థానంలో నిలుస్తూ 47,000 కోట్ల రూపాయల ఎగుమతులను నమోదు చేస్తున్నది.

సముద్ర వనరులు భారత జిడిపీలో 4 శాతం వాటాను కలిగి ఉన్నాయి. భారత ఉప ఖండానికి 9 రాష్ట్రాల్లో 7,516 కిమీ సముద్ర తీరప్రాంతం ఉండగా, 12 భారీ పోర్టులు, 200లకు పైగా మైనర్ పోర్టులు ఉన్నాయి. భారత దేశానికి 80 శాతం చమురు సముద్ర ఉపరితల రవాణా ద్వారా మాత్రమే జరగడం గమనార్హం. సాగర వనరుల వినియోగ వ్యాపారంలో పెట్టిన పెట్టుబడిలో 5 రెట్ల లాభాలు వస్తాయని పరిశోధన ఫలితాలు వివరిస్తున్నాయి. 'లైఫ్ బిలో వాటర్' అనే 14వ అంశాన్ని ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా తీసుకోవడం జరిగింది. సముద్ర తీరాల్లో పవన శక్తి ఉత్పత్తి, అలల శక్తి ఉత్పత్తి లాంటి పునరుత్పత్తి చేయగల శక్తి కేంద్రాలుగా మహా సముద్రాలు మానవాళికి సహజంగానే అందుబాటులో ఉన్నాయి. భారతంలో సముద్ర జల వనరులతో లక్షల కుటుంబాలు జీవనోపాధి పొందుతూ జీవన ప్రమాణాలను పెంచుకుంటున్నారు. పేదరిక నిర్మూలనలో సముద్ర వనరులు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి.

'డీప్ సీ మిషన్' ద్వారా సముద్ర వనరుల సులభ వినియోగానికి నూతన టెక్నాలజీలను రూపొందించడం జరుగుతున్నది. 2020 నుంచి నార్వేతో కలిసిన భారతం సుస్థిర బ్లూ ఎకానమీకి బాటలు వేస్తున్నది. 'సాగర్మలా ప్రాజెక్ట్-2015' వేదికగా పోర్టుల టెక్నాలజీలో ఆధునిక మార్పులను చేయడం జరుగుతున్నది. సముద్ర వనరుల వినియోగానికి 'ఓ-స్మార్ట్' అనే పథకాన్ని ప్రవేశ పెట్టారు. సముద్ర తీర జనాభా జీవన ప్రమాణాలు పెంచడానికి తీర ప్రాంతాలతో పాటు సముద్రాలను 'ఇంటిగ్రేటెడ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్' స్థాపించడం జరిగింది. 'బ్లూ గ్రోత్ ఇనిషియేట్వ్'లో భాగంగా 'నేషనల్ ఫిషరీస్ పాలసీ' తేవడం మనకు తెలుసు. 2025 నాటికి భారతంలో 10 మిలియన్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా వేస్తూ వడివడిగా అడుగులు పడుతున్నాయి.

పర్యావరణ పరిరక్షణకు లోబడి సముద్రాలను, తీరప్రాంతాలను మానవాళి సంక్షేమానికి వాడుకోవడం, సముద్ర వనరుల వినియోగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వాడడం, దేశ భద్రతకు సముద్రాలను వాడుకోవడం, దేశ ఆర్థికాభివృద్ధిలో సముద్ర వనరులను భాగం చేయడం, ఉపరితల రవాణా రంగాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు సముద్ర జలాల కాలుష్యాన్ని కట్టడి చేయడం భవిష్యత్తులో వేగంగా జరగాలి. కోస్టల్ ఎకనమిక్ జోన్లను బలోపేతం చేయడం, నూతన జోన్లకు రూపకల్పన చేయడం నిరంతరం జరగాలి. అంతర్జాతీయ సమన్వయంతో పర్యావరణ హిత పరిధిలో సముద్ర సంబంధ వనరులను సద్వినియోగం చేసుకుంటూ పోషకాహార భద్రత, ఉద్యోగ కల్పన, పేదరిక నిర్మూలన, వాతావరణ ప్రతికూల మార్పులను ప్రతిఘటించడం, జీవన ప్రమాణాలను పెంచడం లాంటి సుస్థిర ప్రయోజనాలతో విశ్వ మానవాళి ముందడుగు వేయాలని కోరుకుందాం.

# సిఎం పదవి కోసం కాంగ్రెస్‌లో పెరుగుతున్న నేతలు



విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో 9391618181


- పార్టీలో పెరుగుతున్న అంతర్గత ప్రజాస్వామ్యం
- ఎవరికి వారే తామే సిఎం అంటూ ప్రకటనలు
- నా కంటే సీనియర్లు ఎవరూ లేరన్న కోమటిరెడ్డి
- పదవి తనను వెదుక్కుంటూ వస్తుందన్న జానారెడ్డి
- ముందు గెలిస్తేనే కదా ఏ పదవి అయినా వచ్చేదంటూ సామాజిక మాధ్యమాలలో కామెంట్లు

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆ పార్టీలో కొత్త ఉత్సాహం రేకెత్తడమే కాకుండా అన్ని పార్టీల దృష్టి ఆ పార్టీపై కేంద్రీకృతమయింది. కాంగ్రెస్ నాయకుల్లో, కార్యకర్తల్లో రాబోయే ఎన్నికల్లో సాధించే ఫలితాలపై ఆశలు రెట్టింపై జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో ఇంతకాలం నెలకొన్న స్తబ్ధత నుంచి బయట పడుతున్నారు. పార్టీ నాయకులు, శ్రేణులు తమ రాజకీయ కార్యకలా పాలను కొనసాగించడంలో ఉత్సాహం చూపిస్తుండడంతో ఇతర పార్టీల నాయకులు జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు. అధికార బీఆర్‌ఎస్ పార్టీ, బీజేపీ కాంగ్రెస్ నాయకులపై దృష్టిసారించాయి. ఏ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం ఉన్నది, ఏయే నాయకులు గెలిచే అవకాశం ఉన్నది, గట్టి పోటీ ఇచ్చే వీలున్నది అన్న విషయాలపై సమాచారం సేకరిస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇతర పార్టీల ముఖ్య నేతలను తమ పార్టీలోకి ఆహ్వా నిస్తుండగా జిల్లాలో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు కాంగ్రెస్ నేతలకు ఆకర్ష్ వలలు వేసేందుకు సిద్ధమవుతున్నాయి.

తెలంగాణ ఎన్నికలు హోరాహోరీగా సాగుతున్నాయి. అందులో సందేహం లేదు. హంగ్ వచ్చినా ఆశ్చర్యం లేదని విశ్లేషణలు వస్తున్నాయి. ఒక ఏ పార్టీకి అయినా పూర్తి మెజార్టీ వస్తే అది రెండు, మూడు సీట్ల వరకే ఉంటుందన్న ప్రచారం ఉంది. ఇలాంటి పరిస్థితి కాంగ్రెస్ లో వస్తే జరిగే రాజకీయం వేరు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నేతలు తమ అంతర్గత రాజకీయాలకు ముద్దుగా అంతర్గత ప్రజాస్వామ్యం అని పేరు పెట్టుకుంటారు. అంటే ఎవరికి వారు గ్రూపులను మెయిన్ టెయిన్ చేయడమే కాదు చాన్స్ వస్తే తాము పీసీసీ చీఫ్ అని లేదా ముఖ్యమంత్రి అని ప్రకటనలు చేసేసుకుంటూ ఉంటారు. వీరి తీరు చూసి ఇతర పార్టీలు.. కాంగ్రెస్ ను గెలిపిస్తే ఆరు నెలలకో సీఎం వస్తారని అలాంటి పార్టీ మనకు అవసరమా అని విమర్శలు గుప్పిస్తూ ఉంటారు. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. పూర్తి స్థాయిలో ఎన్నికలపై దృష్టి సారించాల్సిన నేతలు.. తామే ముఖ్యమంత్రి అవుతామన్న ప్రకటనలు చేసుకుంటూ ప్రత్యర్థులకు చాన్సిస్తారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇదే పరిస్థితా అని ఓటర్లకూ అనుమానం కలిగేలా చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, సోనియాగాంధీ తనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వబోతున్నారని, పార్టీలో తనకంటే సీనియర్లు ఎవరూ లేరని భువనగిరి ఎంపీ, నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తెలంగాణ కాంగ్రెస్ లో తన కంటే సీనియర్లు ఎవరూ లేరని ఆయన చెప్పుకున్నారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ నేతల్లోనే కాదు.. ఇతర రాజకీయ పార్టీల్లోనూ చర్చనీయాశం



అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో, నాయకుల్లో ఈ పరిస్థితులు కొత్త ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నా పార్టీ అంతర్గత విభేదాలు, నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం ప్రతిబంధకంగా మారింది. విపక్షాలు కూడా ఈ పరిస్థితిపైనే ఆశలు పెట్టుకొని ఇంతకాలం ధీమాగా ఉంటూ వస్తున్నారు. నేతలు సమన్వయంతో పని కోసం కృషి చేయకుండా నాయకులు పోటీ పడితే నష్టపోవడం మినహా జరిగేదేమి లేదని పార్టీ శ్రేణులు ఆందోళనకు గురవుతున్నాయి.

తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో ఎవరికి వారు తానే సీఎం అని ప్రకటించుకుంటూ ఉంటారు. రేవంత్‌రెడ్డి కాబోయే సీఎం అని ఆయన చెప్పుకోరు కానీ ఆయన అనుచరులు ప్రకటిస్తూనే ఉంటారు. ఇక జానారెడ్డి ముఖ్యమంత్రి పదవి తనను వెదుక్కుంటూ వస్తుందని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జగ్గారెడ్డి, భట్టి విక్రమార్క, మధుయాష్కీ లాంటి నేతలు ఇప్పటికే తాము సీఎం రేసులో ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం అభ్యర్థుల జాబితా పెద్దగానే ఉన్నది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆరెస్ నాయకులు తరచూ ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌లో డజన్‌మందికిపైగానే సీఎంలు ఉన్నారని ఎద్దేవా చేస్తుంటారు.

కొంత మంది సీనియర్ నేతలు ముందు కాంగ్రెస్ గెలిస్తేనే కదా ఏ పదవి అయినా వచ్చేది.. ముందు గెలుపు మీద దృష్టి పెట్టాలని సీఎం పదవిపై కామెంట్ చేస్తున్న వారికి హితవు చెబుతున్నారు. 'కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వారే నేనే సీఎం అంటున్నారు. కాంగ్రెస్ నేతలు నేనే సీఎం అనడం మానేయాలి. సీఎంను అధిష్ఠానం నిర్ణయిస్తుంది. నాకు కూడా గతంలో సీఎం అవకాశం వచ్చిపోయింది. ముందు ఎన్నికల్లో గెలవండి. తర్వాత సీఎం పంచాయితీ' అని కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో సీనియర్ నేత హన్మంత రావు సీఎం రేసులో ఉన్న సీనియర్ నేతలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ నేతలంతా అసలు పదవుల గురించి మర్చిపోయి పార్టీ గెలుపు కోసం కష్టపడాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు. ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలు ఎలా ఉన్నా అంతిమంగా అంతా ఒక్కతాటిపైనే ఉన్నామనే సంకేతాలు వెళితేనే పార్టీ గెలుస్తుందని ద్వితీయ శ్రేణి నాయకత్వం అంచనాగా ఉంది.

ఇలాంటి ప్రకటనలపై కాంగ్రెస్ ను విమర్శిస్తున్న బీఆర్‌ఎస్ కు రేవంత్ రెడ్డి గట్టిగానే సమాధానం చెప్పారు. తమ పార్టీలో ఎవరైనా సీఎం కావొచ్చని అదే బీఆర్‌ఎస్ పార్టీలో సీఎం అవుతానని హరీష్ రావు చెప్పగలరా అని ప్రశ్నిస్తున్నారు. అలా చెబితే తెల్లవారే సరికి ఆయన జైల్లో ఉంటారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లో ఎవరు సీఎం కావాలన్నది సీఎల్పీ భేటీలో మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం మే-రకు పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుంది. కర్ణాటకలో డీకే శివకుమార్ విజయంలో కీలక పాత్ర పోషించినా ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతు సిద్దరామయ్యకు ఉండటంతో ఆయనకే సీఎం పీఠం అప్పగించారు. అయితే తాము శివకుమార్ కు ఇవ్వాలనుకుంటే ఇచ్చి తీరుతుంది. అంతిమంగా తాము అనుకున్నదే ప్రతిపాదించి.. ఆమోద ముద్ర వేయించుకుంటుంది. పార్టీ ప్రయోజనాలను కాంగ్రెస్ హైకమాండ్ చూసుకుంటుంది.

కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాలో తన అనుచరులకే ఎక్కువ సీట్లు ఇప్పించుకున్నారు. సూర్యాపేట, తుంగతుర్తి వంటి స్థానాల్లో తాము చెప్పిన వారికే ఇప్పించుకున్నారు. ఇక మునుగోడులో ఆయన సోదరుడే పోటీ చేస్తున్నారు. ఆయనతో కలిపి నలుగురు అవుతారు. ఇలా కోమటిరెడ్డి గ్రూప్ ఓ ఐదుగురు ఎమ్మెల్యేల్ని సిద్ధం చేసుకుంటే... అదే కాంగ్రెస్ కు రెండు, మూడు ఓట్ల మెజార్టీ ఎమ్మెల్యేలు ఉంటే.. పరిస్థితి ఎలా ఉంటుందో.. ఊహించడం కష్టం. కాంగ్రెస్ లో ఇలాంటి రాజకీయలు ఎన్నో జరుగుతూ ఉన్నాయి. అందుకే తెలంగాణ కాంగ్రెస్ క్యాడర్ ముందు గెలవండి.. ఆ తర్వాత పదవుల కోసం పోరాడుకోండి అని.. సలహాలిస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ గాలి వీస్తోందని ఆ పార్టీ నేతలు క్లౌడ్ నైన్ లో ఉన్నారు. ఆకాశంలో మేఘాలు చూసుకుని .. కింద ముంత ఒలకబోసుకున్నట్లుగా నేతలు ప్రవర్తిస్తున్నారు. ఇది ఎట దారి తీస్తుందో మరి !

# ఉత్తరప్రదేశ్ ముస్లిం ఓటర్లను ఆకర్షించే పనిలో కాంగ్రెస్


వెలమల శ్రీనివాసరావు
9701101409


- ప్రత్యేక పరివారాలను ఏర్పాటు చేస్తున్న అధిష్టానం
- ముస్లింల ఆదరణ తిరిగి పొందే ప్రయత్నం
- వారిలో అసంతృప్తి పారద్రోలేందుకు రంగంలో కాంగ్రెస్ విభాగం
- బిజేపి వ్యతిరేకతనూ ఓట్లుగా మలచుకునే యత్నం
- యోగి ప్రభుత్వం హిందూత్వ మాటున చేస్తున్న దాష్టికాలను జనం ముందుకు

ఉత్తర ప్రతేశ్‌లోని బిజేపి సర్కారును సాగనంపే ప్రయత్నాలను కాంగ్రెస్ ముమ్మరం చేసినట్టే కనిపిస్తోంది. ఈ క్రమంలో ఉత్తర ప్రదేశ్ లో యోగి ప్రభుత్వం హిందూత్వ మాటున చేస్తున్న దాష్టికాలను జనం ముందుకు తీసుకురావటంతో పాటు తిరిగి అధికారంలోకి తీసుకురావాలని చూస్తోంది అధిష్టానం. ఇందుకు తగినట్టు ఓ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ప్రధానంగా తమకు దూరమైన ముస్లి ఓటర్లను పార్టీకి మద్దతుదారులుగా మీఆర్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పుడే తమ అడుగులు వేస్తున్నారు. ఇందుకు ఓ ఉదాహరణగా లక్నోలోని హుస్సేనాబాద్‌లోని ముస్లిం జనాభా అధికంగా ఉండే చారిత్రక ఛోటా ఇమాంబరా సమీపంలోని టీ స్టాల్ వద్ద కు చేరుకున్న ఈ విభాగం నాయకులు , స్థానికులతో పాటు ముస్లింలతో మమేకమైంది. స్థానిక పౌర సమస్యలపై చర్చించారు. ఇదే తరహాలో మరిన్న బృందాలు ఉత్తర ప్రదేశ్‌లోని మైనార్టీలు అధికంగా ఉండే ప్రాంతాలలో పర్యటించే ఆస్కారం ఉందని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం

వాస్తవానికి 6 డిసెంబరు 1992న బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత పార్టీకి దూరమైన ముస్లిం సమాజం విశ్వాసాన్ని తిరిగి పొందాలనే కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలో ఒక భాగం. ముస్లింల అసంతృప్తి తో కాంగ్రెస్‌కు దూరమైన వారంతా తిరిగి తమ పార్టీకి మద్దతు తెలపితే. అది ఉత్తర ప్రదేశ్ల లోనే కాదు జాతీయ రాజకీయాల్లో మార్పుకు నాంది ప్రస్తావన అవుతుందనటంలో సందేహం లేదు.

ఉత్తర ప్రదేశ్ రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీకి ముస్లిం సమాజం, దళితులు ప్రధాన మద్దతుదారులుగా నిలచారు. అయితే 1992లో ములాయం సింగ్ యాదవ్ స్థాపించిన సమాజ్‌వాదీ పార్టీ వైపు వారి విధేయత మారింది. మరోవైపు కాన్షీరామ్ యొక్క బహుజన్ సమాజ్ పార్టీ ఏర్పాటు కూడా పెరిగింది మరియు అది దళిత ఓటర్లను కాంగ్రెస్‌కు దూరం చేసింది. 1993 అసెంబ్లీ ఎన్నికలలో, సమాజవాదీ పార్టీ మరియు బిఎస్‌పి చేతులు కలిపి భారతీయ జనతా పార్టీ మత రాజకీయాలకు వ్యతిరేకంగా బలమైన రాజకీయ శక్తిగా అవతరించాయి.

ఏది ఏమైనప్పటికీ, 1995లో అపఖ్యాతి పాలైన గెస్ట్ హౌస్ ఘటన తర్వాత సమాజ్ వాదీ పార్టీ-బిఎస్‌పి కూటమి విచ్ఛిన్నమైంది. అయినప్పటికీ, దళితులు మరియు ముస్లింలు ఏ పార్టీ పట్ల తమ విధేయతను కొనసాగించారు. అందుకే వారు 1995 మరియు 2012 మధ్య రాజకీయంగా ముఖ్యమైన రాష్ట్రంలో వరుసగా ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలిగారు, ఇది మూడు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్‌ను అధికారానికి దూరంగా ఉంచిందనే చెప్పాలి.

2009 సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో 80 లోక్‌సభ స్థానాలకు గాను 21 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంది. బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న కరుడుగట్టిన హిందుత్వ నాయకుడు కళ్యాణ్ సింగ్‌ను ములాయం సింగ్ యాదవ్ చేర్చుకున్నందున ఆ ఎన్నికల్లో ముస్లిం ఓటర్లు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని విస్తృతంగా నమ్ముతారు.

ఏది ఏమైనప్పటికీ, 2013-14లో హిందుత్వ నాయకుడు మరియు అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ జాతీయ రాజకీయ వేదికపైకి రావడంతో ఉత్తరప్రదేశ్‌లో రాజకీయ నమూనా అనూహ్యంగా మారిపోయింది. ఆ తర్వాత ప్రతి ఎన్నికల్లోనూ సమాజ్‌వాదీ, బీఎస్పీ బలహీనపడుతూ వస్తున్నాయి. జాతీయవాదం మరియు హిందుత్వ బలమైన తరంగంలో, వెనుకబడిన తరగతులు మరియు దళితుల యొక్క పెద్ద వర్గం రెండు పార్టీల నుండి జంప్ చేసి కాషాయ పార్టీకి మద్దతు ఇచ్చింది.

ఇప్పుడు మళ్లీ మార్పుల ప్రకంపనలు ఉన్నాయి-2022 అసెంబ్లీ ఎన్నికలలో బిఎస్‌పి ఓట్ల శాతం 9% పైగా తగ్గింది, సమాజ్‌వాదీ పార్టీ 10% కంటే ఎక్కువ ఓట్ షేర్‌ను పొందింది, 2017 ఎన్నికలలో ఓడిపోయింది. అయితే, యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సమాజ్ వాదీ లాభాలు సరిపోలేదు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ 7% ఓట్లను కోల్పోగా, బిఎస్‌పిదాదాపు 4% ఓట్లను కోల్పోయింది. 2017, 2022 ఎన్నికల్లో బీజేపీ వరుసగా 25%, 3% ఓట్లను సాధించింది. వీటిని పరిశీలిస్తే... ఉత్తరప్రదేశ్‌లో బిజెపి జోరును ఆపడంలో



విఫలమయ్యాయని సూచిస్తున్నాయి.

ఇది సమాజ్‌వాదీ పార్టీ పట్ల ముస్లింలలో తీవ్ర నైరాశ్యం ఉందని నమ్మేంతగా కాంగ్రెస్ పార్టీని ఉత్సాహపరిచింది. అదే సమయంలో, సమాజ్‌వాదీ పార్టీని అధికారానికి దూరం చేయాలనే ఉద్దేశంతో దళిత ఓటర్లలో గణనీయమైన వర్గం బీజేపీ వైపు మొగ్గు చూపిందని కాంగ్రెస్ కూడా నమ్ముతున్నట్లు తెలుస్తోంది. ఇది నిజం కావచ్చు లేదా కాకపోవచ్చు, ఎందుకంటే 2022 ఎన్నికల ఫలితం సమాజ్‌వాదీ పార్టీ ఓట్ల శాతం పెరుగుదల ముస్లింలు, ఉన్నత కులాలు, వెనుకబడిన వర్గాలు మరియు దళితులతో సహా క్రాస్ సెక్షన్ ఓటర్ల నుండి వచ్చిందని సూచిస్తుంది.

బీఎస్పీ అధినేత్రి మాయావతి మైదానంలో చాలా అరుదుగా కనిపిస్తారని, ఉత్తరప్రదేశ్‌లో దళిత-బహుజన సామాజిక ఉద్యమం బలహీనపడింది. ఉత్తరప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ కులాల జనాభాలో బిఎస్‌పి ఎన్నికల మూలస్తంభమైన జాతవ్‌లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ, ఇతర దళిత సంఘాల సభ్యులు (రాష్ట్ర జనాభాలో దాదాపు 12%), ఆలస్యంగా, హిందుత్వవాదం వైపు మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, యాదవులు, జాట్‌లు లేదా కుర్మీలు వంటి ఆధిపత్య వెనుకబడిన తరగతులను దళితులు తమ అణచివేతదారులుగా గుర్తించారు.

ఉత్తరప్రదేశ్‌లోని దళితులు మరియు ఇతర వెనుకబడిన కులాల (ఓబిసిలు) మధ్య బలీయమైన కూటమిని ఏర్పాటు చేయడానికి ఈ కులాల మధ్య పోటీ అతిపెద్ద అడ్డంకిగా ఉంది. దురదృష్టవశాత్తు, సామాజిక సమూహాల మధ్య ఈ వైరుధ్యాలను ఎదుర్కోవడానికి చాలా తక్కువ చేయబడలేదు, లేకపోతే రాజకీయంగా వారిని ఒకచోట చేర్చగల సామాజిక-ఆర్థిక అనుబంధాలను పంచుకుంటారు. కాంగ్రెస్ పార్టీ ప్రకారం, దళిత ఓటరు బిజెపి వైపు మొగ్గు చూపడం వాస్తవమే, కానీ ఆర్థిక కష్టాలు మరియు దౌర్జన్యాలు నిరంతరం కొనసాగుతున్నందున దాని ప్రకాశం కోల్పోయింది.

ఈ ఖాళీలను కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తన ఆన్‌గ్రౌండ్ ప్రచారంతో పూరించడానికి ప్రయత్నిస్తోంది. ఇది ముస్లిం సమాజంలో విజయవంతంగా చొచ్చుకుపోగలదని, ఇది హిందుత్వంతో విసిగిపోయిన దళిత ఓటర్లను కూడా తన గుప్పిట్లోకి లాగుతుందని విశ్వసిస్తోంది. సూత్రీకరణ హిందుత్వ పరిమితులను పరీక్షిస్తున్నప్పటికీ, ప్రశ్న ఏమిటంటే, ఈ బలమైన ధ్రువణ వాతావరణంలో, దళిత-ముస్లిం ఐక్యత కోసం పిచ్ చేయడం భూమిపై పని చేస్తుందా?

ఇక్కడ, రిజర్వేషన్లను వెనుకబడిన, దళితులు, ముస్లింల హక్కుగా నిలబెట్టడం, సమానత్వం, న్యాయం కోసం రాజ్యాంగ హక్కును పరిరక్షిస్తానని హామీ ఇవ్వడం, దళితులు, ముస్లింలపై పెరుగుతున్న అఘాయిత్యాలను ఎత్తిచూపడం ఖాయం అవుతుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ సామాజిక వర్గాల మద్దతు.

అందుకే పార్టీ టీ స్టాల్స్‌లో మరియు ప్రజలు గుమిగూడే మతపరమైన ప్రదేశాలలో వారి వారి వర్గాల జీవనోపాధి సమస్యలు మరియు ఆందోళనలను చర్చించడానికి రోడ్‌సైడ్ సమావేశాలు నిర్వహిస్తోంది. 1989 వరకు ముస్లింలు, దళితులు తమ గుప్పిట్లో ఉన్నారని, ఆ తర్వాత మతతత్వ శక్తులు అడ్డుగా ఉన్నాయని ప్రజలకు గుర్తు చేసే కథనాన్ని రూపొందించాలని కాంగ్రెస్ భావిస్తోంది. 1990వ దశకం వరకు బీజేపీ పార్లమెంటులో కేవలం రెండు సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది. అయితే వారు ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది.

ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో ముస్లిం ఓటర్లు సమాజ్‌వాదీ పార్టీకి మద్దతుగా నిలిచారు. ఇంకా, ఇది %×%ఇండియా కూటమిలో సభ్యుడు, తదుపరి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా పోటీ చేస్తోంది, అందులో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ మరియు సమాజ్ వాదీ పార్టీ ఒకే రకమైన ఓటర్లపై పోరాడలేదా? 2022లో కాంగ్రెస్ మహిళా ఓటర్లను తనకు అనుకూలంగా మలుచుకోవడానికి ప్రయత్నించినప్పుడు, ఈ చర్యను చాలా మంది స్వాగతించారు, కానీ ఎన్నికల ప్రయోజనాలను పొందలేకపోయారు.

అంతేకాకుండా, ఉత్తరప్రదేశ్‌లో 403 సీట్ల అసెంబ్లీలో 113 మంది సభ్యులతో సమాజ్‌వాదీ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. 2022లో, 2019లో పౌరసత్వ (సవరణ) చట్ట వ్యతిరేక నిరసనల సందర్భంగా పార్టీ చీఫ్ మరియు మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ మౌనంగా ఉన్నప్పటికీ, ముస్లిం ఓటర్లు అత్యధికంగా సమాజ్ వాదీ పార్టీని ఎంచుకున్నారు.

ఆ సంవత్సరం, రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో పోలీసుల నేతృత్వంలోని అణిచివేతలో అనేక మంది ముస్లిం నిరసనకారులు చంపబడ్డారు మరియు సామాజిక కార్యకర్తలు ఖైదు చేయబడ్డారు. ఆ సమయంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వివిధ పట్టణాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. అయితే దీని వల్ల కూడా కాంగ్రెస్‌కు ఎన్నికల ఫలితాలు దక్కలేదు. ఉత్తరప్రదేశ్‌లో రెండు అసెంబ్లీ స్థానాల విజయాలకే పరిమితమైంది.

మునిసిపల్ ఎన్నికలలో, ముఖ్యంగా మొరాదాబాద్ మరియు లక్నోలలో ముస్లింలు అధికంగా ఉన్న స్థానాల్లో, కాంగ్రెస్‌కు సిల్వర్ లైనింగ్ పెరిగింది. అది ముస్లింల విశ్వాసాన్ని తిరిగి పొందడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్‌ని ఉత్సాహపరిచింది రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా ఆశాజనకంగా ఉంది, ఇది 2024లో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ బలమైన పోటీదారుగా ఉండగలదనే సందేశాన్ని పంపింది.

కనీసం యాత్రలోనైనా, గాంధీ తన పార్టీ ముస్లింల ఆందోళనలకు మద్దతు ఇవ్వడంలో ఇతర పార్టీల కంటే ఎక్కువ గొంతుతో ఉన్నదనే భావనను సృష్టించవచ్చు. నిజానికి, వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్‌లో ముస్లిం మరియు దళితుల ఓట్లలో నాల్గవ వంతును సంపాదించాలని అది భావిస్తోంది, మరి మునమ్ముందు ఏం జరగనుందో చూడాలి


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

● రోజంతా ఒడిదుడుకుల్లో సూచీలు ● సెన్సెక్స్ 140 పాయింట్లు పతనం ● నిఫ్టీ 38 పాయింట్లు తగ్గుదల

ముంబయి : సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు రోజంతా ఓలటైలిటీలో కొనసాగి చివరికి నష్టాల్లో తమ ప్రయాణాన్ని ముగించాయి. ఈ క్రమంలో బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు యాక్టివ్‌గా ట్రేడ్ వఅయ్యాయి. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 140 పాయింట్ల నష్టపోగా, ఇదే క్రమంలో నిఫ్టీ సూచీ 38 పాయింట్ల మేర నష్టంతో ప్రయాణాన్ని ముగించింది. ఇక నిఫ్టీ బ్యాంక్ సూచీ కేవలం 1 పాయింట్ లాభంతో, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 45 పాయింట్ల మేర గెయిన్ అయి తమ ప్రయాణాన్ని లాభదాయకంగా ముగించాయి. ఎన్ఎస్ఈలో మార్కెట్లు ముగిసే సమయానికి దివీస్ ల్యాబ్, ఎయిర్‌టెల్, విప్రో, హెచ్సీఎల్ టెక్, కోల్ ఇండియా, ఓఎన్జీసీ, టెక్ మహీంద్రా, ఎల్ అండ్‌టిఐఎమ్, బీపీసీఎల్, టీసీఎస్, మారుతీ, టైటాన్, కోటక్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, హీరో మోటార్స్, హెచ్డీఎఫ్సీ లైఫ్, ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్, బజాజ్ ఆటో, టాటా కన్జ్యూమర్, బ్రిటానియా, పవర్ గ్రిడ్ కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా తమ ప్రయాణం ముగించాయి. ఇదే క్రమంలో అదానీ ఎంటర్‌ప్రైజస్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్బీఐ లైఫ్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్ సర్వ్, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనీలివర్, యూపీఎల్, టాటా స్టీల్, జేఎస్డబ్ల్యూ స్టీల్, ఐషర్ మోటార్స్, ఎల్ అండ్‌టి, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, సన్ ఫార్మా, ఎన్టీపీసీ, రిలయన్స్, నెస్లే, డాక్టర్ రెడ్డీస్, ఐసీఐసీఐ బ్యాంక్, సిప్లా, గ్రాసిమ్, హిందాల్కో.

# డెస్క్ వర్కర్లపై యుగౌ సర్వే



బెంగుళూరు 3 ప్రముఖ వర్క్‌ప్లేస్ ప్రొడకటివిటీ ప్లాట్‌ఫారమ్ స్లాక్, తన కొత్త ప్రపంచ పరిశోధన ఫలితాలను ఆవిష్కరించింది, ఇండియాలోని విభిన్న వర్క్‌స్ పర్సనాస్‌పై సాంకేతికత , ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ (ఏఐ ) స్వీకరణపై వారి ప్రభావంపై వెలుగునిస్తుంది. ఇండియాలోని 2000తో సహా తొమ్మిది మార్కెట్లలో 15,000 మంది డెస్క్ వర్కర్లపై యుగౌ సర్వే ఇండియన్ డెస్క్ వర్కర్ల ప్రాధాన్యతలు, ప్రవర్తనపై ప్రత్యేకమైన అంతర్దృష్టులను అందిస్తుంది. విభిన్న శ్రేణి వర్క్‌ప్లేస్ పర్సన్స్‌తో ఏఐ స్వీకరణలో ఇండియా ముందంజలో ఉంది, ప్రాబ్లం సాల్వర్స్ ఎక్స్‌ప్రెషనిస్టులు వారిచే నడపబడుతుంది.

ది ప్రాబ్లమ్ సాల్వర్ వర్క్‌ప్లేస్ పర్సనాలిటీ అనేది ఇండియాలో అత్యంత సాధారణమైనది, ఇందులో గణనీయమైన 23% మంది వర్కోర్స్ ఉన్నట్లు పరిశోధన కనుగొంది. సమస్య పరిష్కర్తలు సాంకేతికత, ఆటోమేషన్‌లో నైపుణ్యం కలిగి ఉంటారు, ఏఐ పట్ల అసమానమైన ఉత్సాహంతో, పని ప్రక్రియలను క్రమబద్ధీకరించారు. వారిలో చెప్పుకోదగిన 92% మంది ప్రారంభ సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించేవారుగా గుర్తించారు. 77% మంది ఏఐ గురించి ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

భారతదేశ శ్రామిక శక్తిలో 21% మంది ఉన్నారు. వారు ఎమోజీలు, జిఐఎఫ్‌లు, మీమ్లను ఉపయోగించడం ద్వారా తక్కువ అధికారిక, మరింత ఆకర్షణీయమైన వర్క్‌ప్లేస్ పరస్పర చర్యలకు ప్రాధాన్యత ఇస్తారు. ప్రపంచవ్యాప్తంగా, 72% ఎక్స్‌ప్రెషనిస్టు కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడానికి ఈ దృశ్య సాధనాలను ఉపయోగిస్తున్నారు, మొత్తం డెస్క్ వర్కర్లలో 29% మంది ఉన్నారు.

వర్క్‌ప్లేస్ కమ్యూనికేషన్ సరదాగా మరియు తేలికగా ఉండాలని, వర్చువల్ కనెక్షన్లను రూపొందించడానికి ఈ దృశ్యమాన అంశాలను ఉపయోగించుకుని, వారి సందేశాలు ఉద్దేశించిన విధంగా అందుతాయని వారు నమ్ముతారు. ఈ పరిశోధనపై ఏపిఏసి, సేల్స్‌ఫోర్స్ డెరెక్ లానీ, స్లాక్ టెక్నాలజీ ఎవాంజెలిస్ట్, మాట్లాడుతూ ఇండియా యొక్క వివిధ పని నమూనాలు అభివృద్ధి చెందుతూనే ఉన్నందున, ప్రతి కార్యాలయంలో ఐదు లేదా 5,000 మంది ఉద్యోగులు ఉన్నప్పటికీ, విభిన్నమైన వ్యక్తిత్వాలు, నైపుణ్యాలు, విధానాలను కలిగి ఉంటారని మా పరిశోధన కనుగొంది. ఇండియాలో, ఏఐ వినూత్నమైన కమ్యూనికేషన్ శైలుల పట్ల వారి ఉత్సాహంతో పనిలో సాంకేతిక పరివర్తనను పెంచడానికి ప్రాబ్లం సాల్వర్స్, ఎక్స్‌ప్రెషనిస్టులు సహాయం చేస్తున్నారు.

డిటెక్టివ్‌లు, రోడ్ వారియర్లు ఇతర మార్కెట్ల కంటే ఇండియాలో తక్కువగా ఉన్నప్పటికీ, విభిన్న జట్లను ప్రోత్సహించడం ప్రొడకటివిటీకు కీలకం. వర్క్‌ప్లేస్ వ్యక్తిత్వాల శ్రేణిని కలిగి ఉండటం వల్ల మన పని దినాలు మరింత ఆసక్తికరంగా మారడమే కాకుండా, విభిన్న శక్తులు కలిసి రావడానికి వీలు కల్పిస్తుంది. ఇద్దరు ఉద్యోగులు ఒకేలా ఉండరు. వ్యాపారాలు విజయవంతం కావడానికి విభిన్న శైలుల పనిని ప్రారంభించే ప్లాట్‌ఫారమ్ అవసరం అని అన్నారు.

## మాస్టర్ చెఫ్ ఇండియాస్ కిచెన్ సస్టైనబిలిటీ ఛాలెంజ్



మాస్టర్ చెఫ్ ఇండియా న్యాయమూర్తులు – తెలుగు, చెఫ్ చలపతి రావు, చెఫ్ సంజయ్ తుమ్మా, చెఫ్ నికితా ఉమేష్, లేటెస్ట్ ఛాలెంజ్కి అతిథి న్యాయనిర్ణేతలుగా వంటగదిలోకి అడుగుపెట్టడంతో మాస్టర్ చెఫ్ ఇండియా ఒక అద్భుతమైన మలుపు తీసుకుంది. పోటీకి తమ ప్రత్యేక స్పర్శను జోడిస్తూ, వారు సస్టెనబిలిటీ ఛాలెంజ్‌ను ఆవిష్కరించారు, వారి క్రియేషన్స్‌లో కొబ్బరి యొక్క రుచులను అన్వేషించడానికి హోమ్ కుక్‌లను ప్రోత్సహిస్తారు. సవాలు ప్రకారం, సస్టెనబిలిటీ ఛాలెంజ్‌లో పాల్గొనే హోమ్ కుక్లు తప్పనిసరిగా కొబ్బరిని ప్రాథమిక పదార్థంగా ఉపయోగించి స్థిరత్వ సూత్రాలను పాటించాలి. వివిధ రూపాలు మరియు ఉత్పత్తులలో కొబ్బరికాయలతో అలంకరించబడిన కొబ్బరి చెట్టును ప్రవేశపెట్టడం ద్వారా సవాలు తీవ్రమైంది. సృజనాత్మకత యొక్క సరిహద్దులను మరింత ముందుకు తీసుకురావడానికి, పాల్గొనేవారు రాక్ల నుండి కనీసం నాలుగు వేర్వేరు కొబ్బరి ఆధారిత పదార్థాలను చేర్చాలి. చెఫ్ సంజయ్ తుమ్మా ఛాలెంజ్‌పై మాట్లాడుతూ, సస్టెనబిలిటీ ఛాలెంజ్ ఇంట్లో వంట చేసేవారిని సాంప్రదాయ పదార్థాలకు మించి ఆలోచించేలా, మరింత పర్యావరణ అనుకూల విధానాన్ని స్వీకరించేలా చేసింది. ఈ ప్రతిభావంతులైన వ్యక్తులు కొబ్బరి ఆధారిత పదార్థాలను గ్యాస్ట్రోనమిక్ అద్భుతాలుగా ఎలా మార్చారో చూడటం చాలా అద్భుతంగా ఉంది. ఈ సవాలులో వారి నైపుణ్యాలను ప్రదర్శించడం, వంట ద్వారా స్థిరత్వాన్ని ప్రోత్సహించడం వంటివి ఉన్నాయన్నారు.



## 22న ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ పబ్లిక్ ఆఫర్

ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (కంపెనీ), నవంబర్ 22, 2023 బుధవారం ఈక్విటీ షేర్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్ను ప్రారంభించింది. ప్రతి ఒక్కటి రూ5,930.00 మిలియన్ల రూ593 కోట్లు వరకు ముఖ విలువ కలిగిన రూ 5 ఈక్విటీ షేర్ల ద్వారా నిధులను సేకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఆఫర్లో రూ 2,920.00 మిలియన్లు రూ292 కోట్లు (తాజా ఇష్యూ) వరకు ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ మరియు ఛ 3,010.00 మిలియన్ల వరకు అమ్మకానికి ఆఫర్ ఉంటుంది (ఆఫర్ ఫర్ సేల్ మరియు తాజా సంచికతో పాటు, ఆఫర్). కంపెనీ, బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లతో సంప్రదించి, నగదు పరిశీలన కోసం ఈక్విటీ షేర్కు రూ 304.00 (ఈక్విటీ షేర్కు ఛ299.00 ప్రీమియంతో సహా) ఇష్యూ ధరలో 2,401,315 ఈక్విటీ షేర్ల ప్రీ-ఐపిఓ ప్లేస్మెంట్ను చేపట్టింది. రూ730.00 మిలియన్ రూ73 కోట్లు, నవంబర్ 10, 2023న 292 కోట్లు. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ మంగళవారం, నవంబర్ 21, 2023. ఆఫర్ చందా కోసం నవంబర్ 22, 2023 బుధవారం తెరవబడుతుంది మరియు శుక్రవారం, నవంబర్ 24, 2023న ముగుస్తుంది. ఆఫర్ యొక్క ప్రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ 288 నుండి రూ304గా నిర్ణయించబడింది. కనిష్టంగా 49 ఈక్విటీ షేర్లు మరియు ఆ తర్వాత 49 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు.

# హార్పిక్ పవర్ ప్లస్‌లో మరిన్ని పరిమళాలు




భారతదేశవు ప్రముఖ లావెటరీ సంరక్షణ బ్రాండ్ హార్పిక్ కొత్త హార్పిక్ ఒరిజినల్ ఫ్రెష్ ను, తమ పవర్ ప్లస్ శ్రేణి కింద, ఇంతకు ముందు లేని ఉత్తమమైన సూత్రీకరణతో విడుదల చేసింది. ఇది కేవలం అయిదు నిముషాలలో టాయ్ లెట్ ను మచ్చలరహితం చేస్తుంది. దీర్ఘకాలం పరిమళం మరియు తాజాదనంతో గొప్ప క్లీనింగ్ ను ఈ కొత్త సూత్రీకరణ నిర్థారిస్తుంది. పవర్ ప్లస్ శ్రేణి మూడు అదనవు పరిమళాలు–స్పార్క్లింగ్ లెమన్, రిఫ్రెషింగ్ మెరైన్, జాయ్ ఫుల్ జాస్మిన్ లో లభిస్తోంది.తమ టాయ్ లెట్ క్లీనింగ్ ఏజెంట్స్ వేగంగా, సమర్థవంతంగా మరియు గొప్ప పరిమళంగా ఉండాలని కోరుకునే వినియోగదారుల అభివృద్ధి చెందే డిమాండ్స్ ను తీర్చడానికి కొత్త హార్పిక్ ఒరిజినల్ ఫ్రెష్ అభివృఏద్ధి చేయబడింది. ఇది ఇప్పుడు మలోడోర్ కంట్రోల్ టెక్నాలజీ (ఎంఓసీ)తో లభిస్తోంది. ఇది టాయ్ లెట్స్ లో కనుగొనబడే దుర్వాసనతో సమర్థవంతంగా పోరాడుతుంది. ఈ మెరుగుపరచబడిన సూత్రీకరణ కేవలం అయిదు నిముషాలలో మెరిసే శుభ్రమైన టాయ్ లెట్ ను ఇస్తుంది మరియు డిటర్జెంట్ కంటే మెరుగైన క్లీనింగ్ ను పది నిముషాలలో కేటాయిస్తుంది.

ప్రాంతీయ మార్కెటింగ్ డైరక్టర్, దక్షిణాసియా–హైజీన్, రెకిట సౌరభ్ జైన్, మాట్లాడుతూ రెకిట్ లో, ఆవిష్కరణకు ఎల్లప్పుడూ అత్యంత ప్రాధాన్యత ఉంది మరియు అభివృద్ధి చెందుతున్న వినియోగదారు అవసరాలను తీర్చడానికి కొత్త మరియు మెరుగైన పరిష్కారాలు తీసుకురావడం ద్వారా మెరుగుపరచబడిన వినియోగదారు అనుభవం కేటాయించడానికి హార్పిక్ నిరంతరంగా కట్టుబడింది.

పరిశుభ్రత ప్రక్రియలో ఎక్కువ సమయం గడపకుండా వాష్ రూం పరిశుభ్రంగా, ఆరోగ్యంగా మరియు ఆహ్లాదకరమైన సువాసన కలిగించాలని కోరుకునే ఎవరికైనా కొత్త మరియు మెరుగుపరచబడిన హార్పిక్ ఒరిజినల్ ఫ్రెష్ తగిన ఉత్పత్తి. అయిదు నిముషాలలో మొండి మరకలతో పోరాడే గొప్ప పరిశుభ్రమైన సూత్రీకరణతో కొత్త హార్పిక్ ఒరిజినల్ ఫ్రెష్ యొక్క ఎక్కువసేవు ఉండే ఆహ్లాదకరమైన అనుభవం దశాబ్దాలుగా ఉత్పత్తిని వినియోగించి, ఇష్టపడిన లక్షలాది వినియోగదారుల కోసం ఒక కొత్త టాయ్ లెట్ యొక్క పరిశుభ్రతా అనుభవాన్ని కలిగిస్తుంది. అని అన్నారు.

## అనంతపురంలో డికంప్రెషన్ యూనిట్ ప్రారంభించిన క్లీన్ ఎనర్జీ



అనంతపురం : దేశంలోని ప్రముఖ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలలో ఒకటైన ఏజి అండ్పి ప్రథమ్, అనంతపురంలోని మారుతీ నగర్లో డికంప్రెషన్ యూనిట్ ని ప్రారంభించింది. ఈ అత్యాధునిక సదుపాయం మారుతీ నగర్, రామ్ నగర్ మరియు కోవూర్ నగర్లకు ప్రత్యేకంగా లబ్ది చేకూర్చే దూర ప్రాంతాలకు పైప్డ్ నేచురల్ గ్యాస్ సరఫరాను వేగవంతం చేస్తుంది. ఈ ప్రాంతాలలో అనుసంధానించబడిన గ్రిడ్ లైన్లు సహజ వాయువును దాదావు 2500 గృాఎహాలు మరియు 20 వాణిజ్య యూనిట్లకు విస్తరింపజేస్తాయి మరియు ముఖ్యంగా స్థానిక నివాసితులు దాని విభిన్న ప్రయోజనాలను పూర్తి స్థాయిలో పొందేందుకు వీలు కల్పిస్తాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అనంతలవురం ఎంపి తలారి రంగయ్య – జిల్లా కలెక్టర్ , శ్రీమతి. ఎం గౌతమి –జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బోయ గిరిజమ్మ తదితరులు హాజరయ్యారు.

## యుఎస్ ట్రెజరీ బాండ్‌లతో ఆదిత్య బిర్లా సన్ లైఫ్ రూ. 200 కోట్లు సేకరణ

ముంబై : ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసి లిమిటెడ్ , ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్ కోసం పెట్టుబడి మేనేజర్, దాని ఆదిత్య బిర్లా సన్ లైఫ్ యుఎస్ ట్రెజరీ బాండ్ ఈటిఎఫ్‌ల కోసం దాదాపు రూ. 200 కోట్లు సేకరించింది. ఆదిత్య బిర్లా సన్ లైఫ్ యుఎస్ ట్రెజరీ 1–3 సంవత్సరాల బాండ్ ఇటిఎఫ్‌ల ఫండ్ ఆఫ్ ఫండ్ తక్కువ పెట్టుబడి హోరిజోన్, సాపేక్షంగా సాంప్రదాయిక రిస్క్ ప్రొఫైల్ ఉన్న పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటుంది. ఆదిత్య బిర్లా సన్ లైఫ్ యుఎస్ ట్రెజరీ 3–10 సంవత్సరాల బాండ్ ఇటిఎఫ్‌ల ఫండ్ ఆఫ్ ఫండ్లు దీర్ఘకాలిక పెట్టుబడి హోరిజోన్‌తో, ఎక్కువ రిస్క్ ప్రొఫైల్ ఉన్న పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటాయి. ఈ సాధనాల్లో పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలు దీర్ఘకాలికంగా బహుళ దశాబ్దాల అధిక దిగుబడులను లాక్ చేయడం, పోర్ట్‌ఫోలియోకు వ్యవధిని జోడించడం, మూలధన లాభాలను ఆర్జించే అవకాశం. ప్రస్తుత నియంత్రణ నిబంధనల ప్రకారం, మ్యూచువల్ ఫండ్‌లు ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఇటిఎఫ్(లు)లో మ్యూచువల్ ఫండ్‌కు గరిష్టంగా యుఎస్ డాలర్లు 300 మిలియన్లకు లోబడి విదేశీ పెట్టుబడులను యుఎస్ డాలర్లు 1 బిలియన్ల పరిశ్రమ పరిమితిలో చేయవచ్చు.ఉమ్మడి జిల్లాల వారిగా శాసనసభకు పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థుల వివరాలు రోజూ రెండు పేజీలు పెట్టమని చైర్మన్ చెప్పారు. త్వరితగతిన సదరు జిల్లా బ్యూరోల నుంచి తెప్పించండి.

# గ్లోబల్ మార్కెట్లలో మీ వ్యాపారాన్ని విస్తరించడం ఎలా?

**అసోచామ్ సారథ్యంలో సోహార్ పోర్ట్ – ఫ్రీజోన్ ఆఫ్ ఒమన్‌ల ఇంటరాక్టివ్ సెషన్**

హైదరాబాద్ : అత్యున్నత పరిశ్రమ సంస్థ ,అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) సోహార్ పోర్ట్ మరియు ఒమన్లోని ఫ్రీజోన్ నుండి విశిష్ట ప్రతినిధి బృందంతో తమ వ్యాపార కార్యక్రమం మరియు ఇంటరాక్టివ్ సెషన్ , బి2బి సమావేశాలను ప్రకటించింది. ఈ కార్యక్రమాలు 2023 నవంబర్ 23 మరియు 24 తేదీల్లో హైదరాబాద్లోని పార్క్ హయత్ హోటల్లో జరగనున్నాయి.'గ్లోబల్ మార్కెట్లలో మీ వ్యాపారాన్ని విస్తరించడం' అనే నేపథ్యంతో ఈ కార్యక్రమం నవంబర్ 23 సాయంత్రం ఇంటరాక్టివ్ సెషన్తో ప్రారంభమవుతుంది, ఆ తర్వాత నవంబర్ 23 24 తేదీల్లో బి2బి సమావేశాలు జరుగుతాయి. ఒమన్ మరియు మిడిల్ ఈస్టోని అనేక వ్యాపారాలు మరియు పెట్టుబడి అవకాశాల గురించి నగర ఆధారిత పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించేందుకు ఈ వ్యాపార కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. విదేశీ సంస్థలకు సోహార్ పోర్ట్ మరియు ఫ్రీజోన్ అందించే ప్రయోజనాలు మరియు ప్రోత్సాహకాల గురించి పరిజ్ఞానం ను ఈ సదస్సుకు హాజరైన వ్యక్తులు పొందుతారు.

అసోచామ్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణా డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ యాక్సిస్ ఎనర్జీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ రవి కుమార్ రెడ్డి కటారు మాట్లాడుతూ , దక్షిణ భారతదేశంలో హైదరాబాద్ కీలకమైన ఆర్థిక మరియు పారిశ్రామిక మూలస్తంభంగా నిలుస్తుంది, ముఖ్యంగా ఔషధ పరిశ్రమకు బలమైన కేంద్రంగా ఉంటే ఎలక్ట్రానిక్స్, ఐటి, ఏరోస్పేస్ మరియు ఇంజినీరింగ్ వంటివి అభివృఏద్ధి చెందుతున్న రంగాలుగా వున్నాయి. గత దశాబ్ద కాలంలో నగరం నుండి ఎగుమతుల పెరుగుదలను మేము చూసినప్పటికీ, హైదరాబాద్ యొక్క నిజమైన సామర్థ్యాన్ని ఇంకా ఉపయోగించుకోలేదని మేము దృాఏఢంగా విశ్వసిస్తున్నాము. మా రాబోయే సెషన్ ఈ సామర్థ్యాన్ని వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుంది అని అన్నారు.

### దేశంలో మొట్టమొదటి

## చూవీ బైట్స్ విడుదల చేసిన ఈనో

ఈనో , హేలియన్ (గతంలో గ్లాక్సోస్మిత్క్లైన్ కన్స్యూమర్ హెల్త్కేర్) సంస్థకు చెందిన ప్రముఖ డైజెస్టివ్ బ్రాండ్, ఇప్పుడు నమిలేందుకు అనువైన యాంటాసిడ్, ఈనో చూవబుల్ బైట్స్‌ను 1.టాంగీ లెమన్ 2.జెస్టీ ఆరెంజ్ రెండు రుచులలో విడుదల చేస్తునట్లు ప్రకటించింది. ఐదు దశాబ్దాలకు పైగా, ఈనో లక్షలాది మందికి నమ్మకంగ ఎసిడిటీ నుంచి తక్షణ ఉపశమనాన్ని అందిస్తూ వచ్చింది. కొత్త ఈనో చూవబుల్ బైట్స్ అనేది సహజ పదార్థాలను కలిగి ఉంటుంది. ఇందులో 1000 మి.గ్రా ఖటికా చూర్ణ శక్తిని కలిగి ఉండగా, ఇది 1 నిమిషం లోవు ఎసిడిటీపై పని చేస్తుంది. ఈనో చూవీ బైట్స్ కడువుపై సున్నితంగా ఉంటుంది. దీన్ని 12 ఏళ్ల కన్నా ఎక్కువ వయస్సు పిల్లలు మరియు పెద్దలు తినవచ్చు. ఇది మూడు ఎస్కెయులలో లభిస్తుంది– సింగిల్స్ పిల్లో పౌచ్, 10ల ప్యాక్ మరియు 30ల ప్యాక్ లలో లభ్యం అవుతుంది. ఈనో కొత్త చూవబుల్ ఫార్మాట్ను ప్రారంభించడంపై మార్కెటింగ్ హెడ్ అనురితా చోప్రా మాట్లాడుతూ, డైజెస్టివ్ కేర్లో లెగసీ బ్రాండ్గా, ఈనో తన వినియోగదారుల అవసరాలు మరియు ప్రాధాన్యలను గుర్తిస్తుంది. ఈనో చూవీ బైట్స్ అనేది మరింత అనుకూలమైన ఫార్మాట్తో వినియోగదారుల రోజువారీ శ్రేయస్సును మరియు అభిరుచిని మెరుగుపరిచే ఆవిష్కరణ, మా నిబద్ధతకు నిదర్శనం. మా లక్ష్యం కేవలం తక్షణ ఉపశమనం కలిగించడమే కాకుండా వినియోగానికి మరింత అనుకూలంగా ఈనో ని వినియోగదారుడికి అందించడం. ఈ విప్లవాత్మక విడుదలతో మేము అసిడిటీని పరిష్కరించడానికి ప్రత్యేకమైన మరియు ఆనందించే మార్గాన్ని అందిస్తున్నాము. అదే సమయంలో బ్రాండ్ యొక్క నమ్మకం మరియు విశ్వసనీయతను బలోపేతం చేస్తున్నాము అని వివరించారు.

# ఏడబ్ల్యూఎస్‌తో అమెజాన్ ఒప్పందం




న్యూఢిల్లీ– – అమెజాన్.కామ్ కంపెనీ అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) ఎల్లో.ఏఐ సంభాషణ కృత్రిమ మేధస్సులో గ్లోబల్ లీడర్గా ఉన్న ఏడబ్ల్యూఎస్ ని తన ప్రాధాన్య క్లౌడ్ ప్రొవైడర్గా ఎంచుకున్నట్లు ప్రకటించింది. ఉత్పాదక ఏఐ–ఆధారిత వాయిస్‌బాట్ చాట్‌బాట్ పరిష్కారాలు. ఈ డైనమిక్ ఏఐ ఏజెంట్లు కస్టమర్ల అవసరాలను అర్థం చేసుకుంటూ, అత్యంత వ్యక్తిగతీకరించిన ప్రతిస్పందనలను అందిస్తూ వారితో లక్ష్యం–ఆధారిత సంభాషణలతో కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరుస్తాయి . కంపెనీ కస్టమర్ సర్వీస్ డైనమిక్ ఏఐ ఏజెంట్లు 135 కంటే ఎక్కువ భాషల్లో 35 కంటే ఎక్కువ టెక్స్టులు, వాయిస్ ఆధారిత ఛానెళ్లలో అధిక–నాణ్యత 24/7 మద్దతు సేవలను అందించడానికి పెద్ద భాషా నమూనాలను (ఎల్ఎల్ఎం)లు) ఉపయోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా తన వ్యాపారాన్ని స్కేల్ చేయడానికి, ఎల్లో.ఏఐ తన పరిష్కారాన్ని ఏడబ్ల్యూఎస్ మార్కెట్ స్పేస్‌లో అందుబాటులో ఉంచింది , ఇది స్వతంత్ర సాఫ్ట్‌వేర్ విక్రేతల నుండి వేలకొద్దీ సాఫ్ట్‌వేర్ జాబితాలతో కూడిన డిజిటల్ కేటలాగ్, ఇది ఏడబ్ల్యూఎస్‌లో పనిచేసే సాఫ్ట్‌వేర్‌ను కనుగొనడం, పరీక్షించడం, కొనుగోలు చేయడం, అమలు చేయడం సులభం చేస్తుంది.

మేము ప్రపంచవ్యాప్తంగా మా వార్షిక పునరావృత ఆదాయంలో 80% పెరుగుదలతో అద్భుతమైన వృద్ధి ప్రయాణంలో ఉన్నాము. మా నిరంతర ప్రపంచ విస్తరణకు మద్దతుగా, మాకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు అవసరం, మా కస్టమర్లు, వారి వినియోగదారులకు ఉత్తమమైన సేవను అందించడానికి అవసరమైన స్కేలబిలిటీ, లభ్యత, వ్యాపార మద్దతును ఏడబ్ల్యూఎస్ మాకు అందించింది, అని ఎల్లో.ఏఐయొక్క చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్, కొ–ఫౌండర్ రషీద్ ఖాన్ అన్నారు.

కస్టమర్ సేవా పరిశ్రమలో, వేగంగా, ఆకర్షణీయంగా మరియు వ్యక్తిగతీకరించిన పరస్పర చర్యలు విజయవంతమైన ఫలితాలకు కీలకం. ఏడ బ్ల్యూఎస్ )కి మా మైగ్రేషన్‌తో, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి మా డైనమిక్ ఏఐ ఏజెంట్లను మరింత తెలివిగా, మరింత స్పష్టమైనదిగా చేయడానికి మేము ధర–పనితీరు గల ఉత్పాదక ఏఐ పరిష్కారాలను ఉపయోగించగలుగుతున్నాము అని ఆయన తెలిపారు.

### కొంపల్లిలో రూ.1400 కోట్ల పెట్టుబడితో

## అపర్ణ గ్రీన్‌స్కేప్స్



దక్షిణ భారతదేశంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్‌లోని కొంపల్లిలో ఉన్న తమ అల్ట్రా–లగ్జరీ రెసిడెన్షియల్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ అపర్ణ గ్రీన్‌స్కేప్స్‌న ు ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేకమైన గేటెడ్ కమ్యూనిటీ 13+ ఎకరాల విస్తీర్ణంలో ఉంది, 768 ప్రీమియం అపార్ట్‌మెంట్లు 3, 4, 5 బిహెచ్‌కె విశాలమైన లేఅవుట్లతో 3356 చదరపు అడుగులు నుండి 5100చదరపు అడుగులు విస్తీర్ణంలో ఉంటాయి. ఈ ప్రారంభంతో, అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ , తమ కార్యకలాపాలు ప్రారంభం నుండి 60 కంటే ఎక్కువ రెసిడెన్షియల్ ప్రాజెక్టను విజయవంతంగా ప్రవేశపెట్టిన ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది.

ఈ నూతన ప్రాజెక్ట్ గురించి అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ ఎస్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరం 2024 మొదటి అర్ధ భాగం మాకు చాలా గొప్పగా జరిగింది. మా తాజా ఆవిష్కరణ – అపర్ణ గ్రీన్‌స్కేప్స్– మార్కెట్, ప్రీమియం గృహ కొనుగోలుదారుల విభాగంపై మా విశ్వాసానికి ప్రతిబింబం, గృహాలను రూపొందించడంలో మా అచంచలమైన అంకితభావం వెల్లడించటంతో పాటుగా , నాణ్యత పరంగా అత్యధిక ప్రమాణాలకు అనుగుణంగా ఉండటమే కాకుండా మా కస్టమర్లకు దీర్ఘకాలిక విలువను కూడా వాగ్దానం చేస్తుంది. శ్రేష్ఠత పట్ల మా నిబద్ధతకు, జీవన ప్రదేశాల భవిష్యత్తును రూపొందించాలనే మా దృష్టికి ఇది నిదర్శనం. మేము మరో విజయ కథను రూపొందించడానికి, మా గృహ యజమానులకు కలలను సాకారం చేయడానికి ఎదురుచూస్తున్నాము అని అన్నారు.

# ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్‌పై అంతర్జాతీయ సదస్సు



హైదరాబాద్ : మొక్కల ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడానికి మరియు దేశంలో పంట దిగుబడిని పెంచడానికి వ్యవసాయానికి సంబంధించిన ఆవిష్కరణలు మరియు స్థిరమైన విధానం కీలకమని నిపుణులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్లో ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ 2023పై జరిగిన సదస్సులో తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వీసీ శ్రీ ఎం రఘునందన్ రావు ప్రసంగించారు. మొక్కలు ఆరోగ్య సవాళ్లు మరియు ఆవిష్కరణల ద్వారా పంట ఉత్పత్తిని పెంచడం మరియు పెరుగుతున్న ప్రపంచ జనాభా , వ్యవసాయ యోగ్యమైన భూమి తగ్గుతున్న వాతావరణం లో ప్రస్తుత వ్యవసాయ సవాళ్లను ఎదుర్కోవడానికి తమ ప్రయత్నాలను తీవ్రతరం చేయాలని శాస్త్రీయ సమాజాన్ని కోరారు.

ఆన్లైన్ లైసెన్స్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఓఎల్ఎంఎస్) వంటి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి, రైతులకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు రైతువేదిక వంటి అనేక కార్యక్రమాల గురించి కూడా ఆయన మాట్లాడారు. ధనుక గ్రూప్ చైర్మన్ఆ ర్ జి అగర్వాల్ మాట్లాడుతూ రైతులు మరియు వ్యవసాయ–ఇన్పుట్ రంగం, ముఖ్యంగా పంటల రక్షణ రసాయనాలలో ఎదుర్కొంటున్న క్లిష్టమైన పరిశ్రమ పోకడలు మరియు సవాళ్లపై మాట్లాడారు. ఆహార భద్రత కోసం ఉత్పాదకతను పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ రైతులను దోపిడీ చేసే మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ అగర్వాల్ పిలువునిచ్చారు.

కాన్ఫరెన్స్లో పాల్గొన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ డిజి డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ పరిపాలనా స్థాయిలో ఎదురవుతున్న సవాళ్లను సవివరంగా తెలిపారు.

# రూ.62 వేల దిగువకు బంగారం..

**భారీగా తగ్గిన వెండి**



అంతర్జాతీయంగా బలహీన పరిస్థితులు నెలకొన్న నేప థ్యంలో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీలో సోమ వారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.50 తగ్గి రూ.61,770 వద్దకు చేరుకు న్నదని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ తె లిపింది.

ఇంతకుముందు సెషన్లో తులం బంగారం ధర రూ.61,820 వద్ద స్థిర పడిం ది. మరోవైపు కిలో వెండి ధర సైతం రూ.300 తగ్గి రూ.76 వేల వద్ద నిలిచింది. అమెరికా ఎకనమిక్ డేటా సానుకూలంగా ఉండటంతోపాటు యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు పెంచకపోవచ్చునన్న అంచనాల నేపథ్యంలో బంగారం ట్రేడర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇచ్చారని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ కమోడిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

DBS

**వేలం నోటీసు**

మా గోల్డ్ లోన్ కస్టమర్‌లలో కొందరు తమ లోన్ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారని మరియు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపిన బహుళ రిమైండర్ నోటీసులు బ్యాంక్‌లో రిజిస్టర్ చేయబడిన వారి చిరునామాలకు డెలివరీ చేయబడిందని దీని ద్వారా తెలియజేయబడింది.

దిగువ పేర్కొన్న వ్యక్తి/లు తమ రుణ మొత్తాలను చెల్లించడంలో విఫలమైనందున, వారు 24-11-2023కి లేదా అంతకు ముందు పూర్తి చెల్లింపు చేస్తే తప్ప, వారి పూచీకత్తులను వేలం వేయడానికి బ్యాంక్ నిర్బంధించబడుతుందని దీని ద్వారా తెలియజేయబడింది.

పైన పేర్కొన్న తేదీలోగా చెల్లింపు అందకపోతే, పేర్కొన్న కొలేటరల్‌లను బ్యాంక్ పబ్లిక్ వేలంలో, రుణగ్రహీత ధరకు, బ్యాంక్ ప్రాంగణంలో లేదా https://egold.auctiontiger.net వద్ద ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా విక్రయిస్తుంది 24-11-2023న ఉదయం 11.00AM లేదా ఆ తర్వాత ఏదైనా ఇతర అనుకూలమైన తేదీకి తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ యొక్క సంపూర్ణ అభీష్టానుసారం విక్రయిస్తుంది.

| ప్రత్యేక రెఫ్# | కస్టమర్ పేరు | బ్రాంచ్ పేరు | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|
| 79500259 | ఒరేల మధు | విజయవాడ | 44.80 | 47.80 |

తేదీ: 16-11-2023
స్థలం:: చెన్నై

బ్రాంచ్ మేనేజర్
DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్

*DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ సింగపూర్‌లోని DBS బ్యాంక్ లిమిటెడ్ యొక్క పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ




# త్వరలోనే అయోధ్య రాముడి దర్శనాలు



● విగ్రహ ప్రతిష్ఠాపనకు ముహూర్తం ఖరారు ● 2024 జనవరి మధ్యాహ్నం 12.20 గంటలకు
● ప్రధాని మోడీ చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠాపన ● 4 దశలుగా రామాలయ ప్రారంభోత్సవాల ప్రచారాలు
● మొన్న మొదలైన మొదటి దశ కార్యక్రమం

అయోధ్య : దశాబ్దాలుగా వివాదంలో ఉన్న అయోధ్య రామ మందిర నిర్మాణం కల 2019లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో సాకారమైంది. దీనితో తీర్పు వచ్చిన తరువాత అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణాన్ని ప్రారంభించారు. శరవేగంగా నిర్మాణాన్ని పూర్తి చేసుకుంటున్న అయోధ్య రామాలయాన్ని వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలోనే అయోధ్య రామ మందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనకు ముహూర్తాన్ని ఖరారు చేసింది. 2024 జనవరి 22న మధ్యాహ్నం 12.20 గంటలకు రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా రామ మందిర ప్రతిష్ఠాపన నిర్వహించనుంది. మృగశిర నక్షత్రంలో అభిజీత్ ముహూర్తంలో 12.20 గంటలకు రామ్‌లల్లాకు రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు. అయితే, ఈ రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అంతర్జాతీయ స్థాయి ప్రచారం కల్పించేందుకు సాకేత్ నిలయంలో సంఘ్ పరివార్ సమావేశం నిర్వహించింది. ఈ అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాల ప్రచారాన్ని 4 దశలుగా చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఇందులో మొదటి దశ కార్యక్రమం ఆదివారం (19న) నుంచి ప్రారంభం కాగా డిసెంబర్ 20 వరకు కొనసాగనుంది. ఈ ప్రచారానికి సంబంధించిన కార్యాచరణను తయారు చేయనున్నారు. వీటి కోసం స్టీరింగ్ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. జిల్లా, బ్లాక్ స్థాయిలో 10 మందితో కూడిన టీమ్‌ల ఏర్పాటుకు సిద్ధమయ్యారు. దీనితో పాటు అయోధ్య రామమందిరం ఉద్యమానికి చెందిన కరసేవకులను కూడా ఈ టీమ్‌లలో చేర్చుకోనున్నారు. ఆ తరువాత 2024 జనవరి 1 నుంచి రెండవ దశ ప్రచారం మొదలు పెట్టనున్నారు. ఆ బృందాలు ఇంటింటికీ తిరుగుతూ దేశంలోని 10 కోట్ల కుటుంబాలకు అక్షతలు, రామ్‌లల్లా ఫోటో, కరపత్రం అందజేయనున్నారు. ఇక అయోధ్య రామాలయంలో రాముడి విగ్రహానికి ప్రతిష్ఠాపన చేసే రోజున దేశవ్యాప్తంగా దీపోత్సవం జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేయనున్నారు. ఇక జనవరి 22 నుంచి మూడవ దశలో దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్ణయించింది. చివరిగా నాలుగవ దశలో దేశవ్యాప్తంగా ఉన్న భక్తులకు రామ్‌లల్లా దర్శనం కల్పించే యోచనలో ట్రస్ట్ ఉంది. ఈ నాలుగవ దశ జనవరి 26 నుంచి ఫిబ్రవరి 22 వరకు కొనసాగనున్నది. మరొక వైపు, అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం కోసం ప్రపంచంలో ఉన్న కోట్లాది మంది హిందువులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

# 5 రాష్ట్రాల ఎన్నికల్లో ధన ప్రవాహం



● వేల కోట్ల నగదు సీజ్ చేసిన ఎన్నికల కమిషన్ ● రూ. 1760 కోట్లకు పైగా జప్తు
● గతంలో కన్నా ఏడు రెట్లు ఎక్కువ ● తెలంగాణాలో అత్యధిక మొత్తం జప్తు
● రూ. 659.2 కోట్లు స్వాధీనం

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) నోటిఫికేషన్ ప్రకటించిన తరువాత నుంచి పెద్ద మొత్తంలో నగదు పట్టుబడింది. గతంలో జరిగిన ఎన్నికల సమయంలో దొరికిన డబ్బుతో పోలిస్తే ఇప్పటి వరకు అధికారులు సీజ్ చేసిన మనీ ఏడు రెట్లు ఎక్కువ. ఎన్నికల ప్రకటన తరువాత ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, తెలంగాణ, మధ్య ప్రదేశ్, మిజోరాం రాష్ట్రాలలో రూ. 1,760 కోట్లకు పైగా జప్తు చేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఇది గతంలో జప్తు చేసిన మొత్తం కంటే 7 రెట్లు ఎక్కువ (రూ. 239.15 కోట్లు) అని ఈసీ తెలియజేసింది. ఐదు రాష్ట్రాల్లో పట్టుబడిన డబ్బు మొత్తంలో అంటే రూ. 1760 కోట్లల్లో అత్యధికంగా తెలంగాణలోనే పట్టుబడడం విశేషం. ఇప్పటి వరకు తెలంగాణలో రూ. 659.2 కోట్లు పట్టుకున్నట్లుగా ఈసీ లెక్కలతో సహా చూపించింది. ఎన్నికలను ప్రశాంతంగా, ఎటువంటి ప్రలోభాలూ, ఒత్తిడులకూ చోటు లేకుండా నిర్వహించేందుకు ఈసీ ఈసారి పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగానే ఈసారి ఇంత పెద్ద మొత్తంలో నగదు పట్టుబడింది. ఇప్పటికే మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసాయి. ఈ నెల 25న రాజస్థాన్‌లో పోలింగ్ జరుగుతుంది. అటుపై తెలంగాణలో ఒకే విడతలో 30న వోటింగ్ జరగనున్నది. అయితే, రెండు రాష్ట్రాల్లో కూడా ధన ప్రవాహం జరగకుండా ఈసీ తనిఖీల రూపంలో బ్రేక్ వేస్తోంది. అక్టోబర్ 31 మంగళవారం ఉదయం 9 గంటలతో ముగిసిన 24 గంటల వ్యవధిలో రూ. 16.16 కోట్ల విలువైన నగదు, బంగారం, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణలో 2018 ఎన్నికల్లో మొత్తం ఎన్నికల ప్రక్రియలో మొత్తం నగదు, బంగారం స్వాధీనం చేసుకున్న డబ్బు కేవలం రూ.103 కోట్లు. కాని ఈసారి కేవలం పది 20 రోజుల వ్యవధిలోనే రూ. 400 కోట్ల సొత్తు పట్టుకున్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిన అక్టోబర్ 9న ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు తనిఖీలు ప్రారంభించాయి. 24 గంటల వ్యవధిలో రూ. 5.60 కోట్లకు పైగా నగదు పట్టుబడింది. మొత్తం నగదు స్వాధీనం ఇప్పుడు రూ. 145.32 కోట్లకు చేరుకుంది. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం విడుదల చేసిన డేటా ప్రకారం, అక్టోబర్ 30 ఉదయం 9 గంటల నుండి అక్టోబర్ 31 ఉదయం 9 గంటల మధ్య రూ. 2.76 కోట్లు విలువ చేసే లోహాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఇప్పటి వరకు 251 కిలోల బంగారం, 1,080 కిలోల వెండి, వజ్రం, ప్లాటినం మొత్తం రూ. 165 కోట్లకు పైగా స్వాధీనం చేసుకున్నాయి. మద్యం సరఫరాపై అధికారులు కూడా గా లింపు చర్యలు కొనసాగిస్తున్నారు. మిగిలిన రెండు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసేలోగా ఇంకా ఎన్ని కోట్ల నగదు, వస్తువులు, ఇతర సామాన్లు, మద్యం పట్టుబడుతాయో చూడాలి. ఎన్నికల అధికారులు మాత్రం ఆ రెండు రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణలో భాగంగా డేగ కన్ను వేసి ఉంచారు.




# భారత్‌కు రావాల్సిన కార్గో షిప్ హైజాక్

● ఎర్ర సముద్రంలో యెమెన్ హౌతీ తిరుగుబాటుదారుల దుశ్చర్య ● నౌక హైజాక్ అయిందని నిర్ధారించిన ఇజ్రాయెల్ ● ఇరాన్ మార్గదర్శకత్వంతో హైజాక్ జరిగిందని ఆరోపణ ● నౌకలో 25 మంది సిబ్బంది
● భారతీయులు లేరని వెల్లడి ● అంతర్జాతీయంగా తీవ్ర పర్యవసనాలకు దారి తీసే అవకాశముందని ఆందోళన

సనా/ జెరూసలెం : తుర్కియే నుంచి భారత్‌కు రావలసిన కార్గో షిప్ గెలాక్సీ లీడర్ హైజాక్‌కు గురైంది. ఎర్ర సముద్రంలో యెమెన్ హౌతీ తిరుగుబాటుదారులు ఈ నౌకను హైజాక్ చేశారని రిపోర్టులు పేర్కొంటున్నాయి. ఆ షిప్‌లో వేర్వేరు దేశాలకు చెందిన 25 మంది సిబ్బంది ఉన్నారని సమాచారం. తాము ఇజ్రాయెల్ నౌకను స్వాధీనం చేసుకున్నామని హౌతీ తిరుగుబాటుదారులు ప్రకటించారు. కార్గో షిప్ హైజాక్‌కు గురైన విషయాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) నిర్ధారించింది. ఐడిఎఫ్ ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించింది. దక్షిణ ఎర్ర సముద్రంలో యెమెన్‌కు సమీపంలో హౌతీ తిరుగుబాటుదారులు కార్గో షిప్‌ను హైజాక్ చేశారని ఐడిఎఫ్ తెలిపింది. ప్రపంచ పర్యవసానాలకు దారి తీసే తీవ్రమైన ఘటన ఇది అని ఐడిఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నౌక టర్కీలో బయలుదేరి భారత్ వెళుతోందని, ఇందులో ఇజ్రాయెల్‌తో పాటు వివిధ దేశాల పౌరులు సిబ్బందిగా ఉన్నారని ఐడిఎఫ్ తెలిపింది. ఇది ఇజ్రాయెల్ నౌక కాదని ఐడిఎఫ్ వెల్లడించింది. మరొక వైపు, ఈ నౌకలో భారతీయులు ఎవరూ లేరని ఇజ్రాయెల్ ప్రధానా బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం వెల్లడించింది. అంతర్జాతీయ నౌకపై దాడిని ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండిస్తోందని ప్రకటించింది. బ్రిటీష్ కంపెనీకి చెందిన ఆ నౌకను జపాన్ సంస్థ నిర్వహిస్తోందని, ఇరాన్ మార్గదర్శకత్వంతో యెమెన్ హౌతీ తిరుగుబాటుదారులు హైజాక్ చేశారని ఎక్స్ వేదికగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ప్రకటించింది. మరొక వైపు ఇజ్రాయెల్‌కు చెందిన కార్గో షిప్‌ను యెమెన్ తీరానికి తీసుకువెళ్లామని హౌతీ నేతల్లో ఒకరు తెలిపినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. పోర్ట్ నగరమైన సలీఫ్‌కు తీసుకువెళ్లినట్లు పేర్కొంటున్నాయి. కాగా, నౌక సిబ్బందిలో ఉక్రెయిన్, బల్గేరియా, ఫిలిప్పైన్స్, మెక్సికోతో పాటు వేర్వేరు దేశాలకు చెందిన 25 మంది సిబ్బంది ఉన్నారు. కాగా. నౌక ఇజ్రాయెల్‌కు చెందింది కాకపోయినప్పటికీ ఇజ్రాయెలీ వ్యాపారవేత్త అబ్రహం ఉంగార్‌కు పాక్షిక యజమానిగా ఉన్నారని 'ది టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్' రిపోర్ట్ పేర్కొంది.

# యువతకు పెద్దపీట



● ఉపాధి కల్పనకు మాది భరోసా ● అశోక్ నగర్‌లో యువతతో సమావేశం అవుతానన్న కేటీఆర్
● అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేస్తాం ● గ్రూప్ 2 ఉద్యోగాల సంఖ్యను మరింతగా పెంచుతాం ● మంత్రి కేటీఆర్ ● విద్యార్థులతో ఆత్మీయ సమావేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో యువతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. మూడోసారి మళ్లీ అధికారంలోకి రాగానే మరిది కార్యక్రమాలు యువత కోసం చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాల తెల్లారి ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువకులతో హైదరాబాద్ లోని అశోక్ నగర్ లో ప్రత్యేకంగా సమావేశం అవుతానని తారక రామారావు తెలిపారు. అశోక్ నగర్ తో పాటు పలు యూనివర్సిటీలలో ఉత్సవ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న కొంతమంది విద్యార్థులు కేటీఆర్ ని సోమవారం కలిశారు. ఆ తర్వాత ప్రభుత్వ నియామకాలకు సంబంధించిన పలు అంశాల పైన మంత్రి కేటీఆర్ తో విస్తృతంగా సంభాషించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో ఉన్న అన్ని సమస్యల పైన కూలంకషంగా చర్చించేందుకు ఎన్నికల ఫలితాలు వెలువడిన తెల్లారి నాల్గవ తేదీన 10 గంటలకి అశోక్ నగర్ లో ప్రభుత్వ ఉద్యోగార్దులతో సమావేశం అవుతానని వారికి కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో తమ నిబద్ధతను ఎవరు ప్రశ్నించే అవకాశం లేదని, ముఖ్యంగా సంవత్సరానికి 1000 ఉద్యోగాలు కూడా కల్పించని కాంగ్రెస్ పార్టీకి అసలే లేదన్నారు. తాము రాష్ట్ర యువకులకు లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీకి రెట్టింపుకు పైగా 2 లక్షల 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇందులో ఇప్పటికే 1,62,000 పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. దేశంలో తెలంగాణ కన్న ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలను గత పది సంవత్సరాల లో భర్తీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఏది లేదన్నారు. తమపై కేవలం రాజకీయ దురుద్దేశంత ఉంచుకొని విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విషయంలో రాష్ట్ర యువకులకు సమాధానం చెప్పాలన్నారు. తాము అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో అయినా పది సంవత్సరాలలో తెలంగాణ కంటే ఎక్కువ ఉద్యోగాలను ఇస్తే ఆ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు యువకులకు గణాంకాలతో సహా వివరించాలని సవాలు చేశారు.

రాష్ట్ర యువకులు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ తన స్వార్థ రాజకీయాల కోసం ఈ అంశం పైన చేస్తున్న అసత్య పూరిత ప్రాపగాండాను తిప్పికొట్టి నిజాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాల తాలూకు వివరాల జాబితాను, ప్రస్తుతం భర్తీ చేస్తున్న ఉద్యోగాల ప్రక్రియ తాలూకు వివరాలను గణాంకాలతో సహా అందించారు. మంత్రి కేటీఆర్ తమతో ఈ అంశం పైన విస్తృతంగా సంభాషించడం తమకు సంతోషాన్ని కలిగించిందని మంత్రితో సమావేశమైన ప్రభుత్వ ఉద్యోగార్థులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను పెద్ద ఎత్తున ఇచ్చినప్పటికీ నియామక ప్రక్రియకు సంబంధించిన కొన్ని సమస్యల వలన యువతలో కొంత ఆందోళన నెలకొందని వారు తెలిపారు. ఈ అంశాల పైన మంత్రి కేటీఆర్ తో తమ అభిప్రాయాలను సూచనలను పంచుకున్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టుల సంఖ్యను మరింతగా పెంచాలని విజ్ఞప్తి చేశారు. పోస్టుల భర్తీ ప్రక్రియ మరియు రోస్టర్ పాయింట్ల కేటాయింపు, విద్య అర్హతల విషయంలో ఉన్న కొన్ని సమస్యలను సులభంగా పరిష్కరించే అవకాశం ఉందని ఇందుకు సంబంధించిన కొన్ని సలహాలు, సూచనలను అందించారు. కేవలం ఈ సాంకేతికపరమైన అంశాల ఆధారంగా అనేక న్యాయపరమైన కేసులు ఎదురవుతున్నాయని, వీటి వలన భర్తీ ప్రక్రియ కు ఆటంకం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు చెప్పిన సలహాలు సూచనలను పూర్తి సానుకూల దృక్పథంతో ముందుకు తీసుకెళ్తామని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా ఒకవైపు తాము కల్పించిన ప్రభుత్వ ఉద్యోగాల కల్పన పట్ల సంతృప్తి గానే ఉన్న మరిన్ని ఉద్యోగాలు పెంచాలన్న విద్యార్థుల సూచన మేరకు గ్రూప్-2 ఉద్యోగాలను పెంచి వెంటనే నోటిఫికేషన్లు కూడా జారీ చేస్తామని తెలిపారు. దీంతోపాటు కచ్చితంగా అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ను వెంటనే విడుదల చేస్తామని భరోసా ఇచ్చారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పనితీరు విషయంలో విద్యార్థుల ఆకాంక్షలకు అనుకూలంగా పూర్తిగా ప్రక్షాళన కూడా చేసే కార్యక్రమాన్ని వేగంగా ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న సుమారు 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామన్నారు. వివిధ నోటిఫికేషన్లు మరియు భర్తీ ప్రక్రియ పై ఉన్న కోర్టు కేసుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఒక యువకుడిగా దాదావు దశాబ్ద కాలం పాటు ప్రైవేట్ రంగంలో ఒక ఉద్యోగ పని చేసిన అనుభవం తనకు ఉన్నదని, అది ప్రభుత్వ ఉద్యోగమైన, ప్రైవేట్ ఉద్యోగమైన దాన్ని సాధించేందుకు తర్వాత దాని నిర్వర్తించేందుకు ఎదురయ్యే సవాళ్లు సమస్యలను కచ్చితంగా తాను అర్థం చేసుకోగలుగుతానని మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు, యువకులకు ఒక సోదరుడిగా భరోసా ఇస్తున్నానని తెలిపారు.

ఎన్నికలు ముగిసిన తెల్లారే యువకులతో హైదరాబాద్ లోని అశోక్ నగర్ లో వివిధ ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు అందరితో ఒక విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి వారి సలహాలు సూచనలు తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పైన యువకుల ఆకాంక్షలకు అనుగుణమైన ఒక విధానపరమైన నిర్ణయాన్ని తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మంత్రి కేటీఆర్ తో దాదావు రెండు గంటల పాటు జరిగిన సంభాషణ తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువత కేటీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు.

# మహారాష్ట్రలో 3.5 తీవ్రతతో భూకంపం

● నిన్న తెల్లవారు జామున భయపెట్టిన భూకంపం
● తెలంగాణ, కర్నాటకలోనూ ప్రకంపనలు ● నమోదు కాని ప్రాణ, ఆస్తి నష్టం




ముంబయి : తాజాగా మహారాష్ట్రలో స్వల్ప భూకంపం సంభవించింది. సోమవారం తెల్లవారు జామున రిక్టర్ స్కేలుపై 3.5 తీవ్రత గల భూకంపం నమోదు అయింది. ఈ విషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. మహారాష్ట్ర హింగోలి జిల్లాలో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. సోమవారం ఉదయం 5.09 గంటల సమయంలో ఇది సంభవించిందని, భూ ఉపరితలం నుంచి 5 కిలో మీటర్ల లోతులో భూకంపం కేంద్రం ఉందని తెలిపింది. తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో కూడా ప్రకంపనలు నమోదు అయ్యాయి. భూకంపం కేంద్రం హింగోలి జిల్లా తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు 255 కిలో మీటర్లు, నాగ్‌పూర్‌కు 265 కిలో మీటర్ల దూరంలో ఉందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ శాస్త్రవేత్తలు తెలిపారు. కాగా ఈ భూకంపం ప్రభావంతో ప్రాణ, ఆస్తి నష్టం ఏదీ నమోదు కాలేదు.

## తిరుమల సమాచారం

4.23 లక్షల వైకుంఠ ద్వార సర్వదర్శనం టోకెన్లు

# వచ్చే నెల 22న 9 కౌంటర్‌లో జారీ

విఐపి, వయోవృద్ధులు, చంటి పిల్లలు ఎన్నారై దర్శనాలు రద్దు : టీటీడీ ఈవో



తిరుమల మేజర్ న్యూస్ : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వచ్చేనెల 22వ తేదీన సర్వ దర్శనం టోకెన్లు జారీ చేయనున్నట్లు టిటిడి ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు ఈ దర్శనం టోకెన్లను తిరుమలతో పాటు తిరుపతి లో 9 కౌంటర్లలో 4,23500 టికెట్లను జారీ చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 23 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు పది రోజులపాటు భక్తులకు కల్పించనున్న వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి సోమవారం స్థానిక అన్నమయ్య భవనంలో సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం వచ్చే సామాన్య భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల్లో సిబ్బంది అప్రమత్తంగా పనిచేసేలా అధికారులు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. నిఘా, భద్రత అధికారులు పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాలతో పాటు, తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో ఏర్పాటుచేయనున్న సర్వదర్శనం కౌంటర్ల వద్ద భద్రత, భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చంటి పిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బందికి ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేసినట్లు తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు మినహా ఇతరుల నుండి ఈ పది రోజులపాటు వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని వెల్లడించారు. భక్తులు క్యూ లైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండడాన్ని నివారించేందుకు భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నామని తెలియజేశారు. ఇందులో భాగంగా 2.25 లక్షల రూ. 300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఈనెల 10వ తేదీన విడుదల చేశామన్నారు. తిరుపతిలోని సర్వదర్శనం కౌంటర్లలో డిసెంబరు 22 నుండి మొత్తం 4,23,500 టోకెన్లు మంజూరు చేస్తామని తెలిపారు. భక్తుల కోసం రోజుకు 7 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఉదయం 6 నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు అన్నప్రసాదాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కల్యాణకట్టల్లో తగినంతమంది క్షురకులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. శ్రీవారి ఆలయం, ఇతర ప్రాంతాల్లో ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుద్దీపాలంకరణ చేపట్టాలన్నారు. భక్తులకు సేవలందించేందుకు తగినంతమంది శ్రీవారి సేవకులను ఆహ్వానించాలని సూచించారు. ఈ సమీక్షలో టీటీడీ జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం , సివిఎస్వో నరసింహ కిషోర్, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వరరెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో ఉత్తరాది మఠం పీఠాధిపతి



తిరుమల మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉత్తరాది మఠం పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం శ్రీవారి ఆలయం వద్ద టీటీడీ కార్యనిర్వహణాధికారి ఏవి ధర్మారెడ్డి వేద పండితులు ఇస్తికపాల్ తో స్వాగతం పలికే దర్శన ఏర్పాట్లను చేశారు. ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు ఉన్నారు

# పట్టు బిగిస్తున్న కాంగ్రెస్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు రచిస్తుంది. ఈ క్రమంలోనే తెలంగాణలో పార్టీ స్టార్ క్యాంపెయినర్ల ఎన్నికల ప్రచారాన్ని సమన్వయం చేసేందుకు కాంగ్రెస్ ఎన్నికల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులను వెలువరించింది. కాంగ్రెస్ పార్టీ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ప్యానెల్ కన్వీనర్గా చల్లా వంశీ చంద్ రెడ్డిని నియమించారు. కో-కన్వీనర్గా మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు. కమిటీలో ముగ్గురు సభ్యులుగా సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని, నూతి శ్రీకాంత్, ఎన్ ప్రీతం ఎన్నారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు-2023 కోసం స్టార్ క్యాంపెయినర్ల ఎన్నికల ప్రచారాన్ని సమన్వయం చేయడానికి సమన్వయ కమిటీ ఏర్పాటు ప్రతిపాదనను ఏఐసీసీ ఆమోదించింది, తక్షణమే అమలులోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇక, తెలంగాణలో నవంబర్ 30న పోలింగ్ జరగనుండగా డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇక తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 80 నుంచి 85 సీట్లలో విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో హంగ్ అసెంబ్లీ ఏర్పడే అవకాశం లేదని అన్నారు. తెలంగాణ ఎన్నికల్లో తమకు 40 నుంచి 45 శాతం ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. డిసెంబరు 9న ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుందని,అదే రోజు ప్రగతి భవన్ పేరును డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజా భవన్గా మారుస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యక్తిగత కక్ష తీర్చుకునే ధోరణి లేదని అన్నారు.

# గోషామహల్‌లో హోరాహోరి

రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన నియోజకవర్గాలలో ఒకటైన హైదరాబాద్ జిల్లాలోని గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గం లో పోటీ హోరాగా హోరీ గా సాగుతున్నది. 2014లో, 2018లో జరిగిన ఎన్నికల్లో ఈ స్థానం నుంచి వరుసగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన రాజాసింగ్ విజయం సాధించారు. ఈసారి హ్యాట్రిక్ కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఇదే నియోజకవర్గంలో పాగా వేయడానికి అధికార పక్షం అయిన బి.ఆర్.ఎస్ కూడా ప్రయత్నాలు ప్రారంభించింది.

దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు నివసించే సెగ్మెంట్ గోషామహల్ సెగ్మెంట్ కు పేరు ఉన్నది. వ్యాపార, వాణిజ్య పరంగా పలు రాష్ట్రాలకు అన్నిరకాల వస్తు సామగ్రి పంపించే హోల్‌సేల్ మార్కెట్లకు నెలవైన బేగంబజార్ ఈ సెగ్మెంట్లోనే ఉంది. ఇక్కడ వ్యాపారంతో పాటు రాజకీయాలు సైతం అదే రేంజ్లో ఉంటాయనడంలో సందేహం లేదు. ఈ నియోజకవర్గంలోఎక్కువ మంది సెటిలర్లే ఉంటారు. గెలుపోటములను కూడా వారే నిర్ణయిస్తారు. మహరాజ్‌గంజ్ సెగ్మెంట్ నుంచి 2009లో నియోజకవర్గ వునర్విభజనలో భాగంగా గోషామహల్గా ఏర్పడింది.

రాజకీయంగా కాంగ్రెస్, బీజేపీలదే హవా కొనసాగింది. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి ముఖేశ్ గౌడ్ ఎమ్మెల్యేగా గెలిచారు. తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లోనూ బీజేపీ నుంచి రాజాసింగ్ విజయం సాధించారు. దీంతో ఆయన పాలిటిక్స్లు కేరాఫ్గా మారిపోయారు. కార్పొరేటర్గా పొలిటికల్ కెరీర్ ప్రారంభించిన రాజాసింగ్ తక్కువ కాలంలోనే స్థానికంగా పట్టు సాధించారు. గతంలో ఇండిపెండెంట్గా పోటీ చేసిన నంద కిశోర్ వ్యాస్ బిలాల్ బీఆర్ఎస్ నుంచి, కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు మొదటిసారి బరిలోకి దిగారు. హ్యాట్రిక్ కొట్టేందుకు రాజాసింగ్ ముమ్మర ప్రచారం చేస్తుండగా,పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. రాజాసింగ్ అడ్డాలో జెండా పాతాలని గులాబీ పార్టీ తీవ్రంగా శ్రమిస్తోంది.

బీఆర్ఎస్ నుంచి టికెట్ ఆశించిన ఆశావహులు పార్టీలు మారారు. 2018లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన ప్రేమ్ సింగ్ రాథోడ్ బీజేపీలో చేరారు. ఇక్కడి టికెట్ను స్థానికులకే ఇవ్వాలని కొందరు నేతలు పట్టుపట్టారు. గడ్డం శ్రీనివాస్, ఆర్వీ మహేందర్తో పాటు అధికార పార్టీలో ఇంకొందరు టికెట్ ఆశించినా దక్కలేదు. వీరు పార్టీ మారనప్పటికీ, వీరి వర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్కు కాస్త ఎదురు దెబ్బ తగిలే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత రావు కూడా పట్టు కోసం ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ ఎలాంటి అంచనాలు లేకుండా బరిలో దిగిందని తెలుస్తోంది. అయినప్పటికీ సునీత రావు మాత్రం గెలువు పై పూర్తి ధీమాతో ఉన్నారు. నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొనడంతో పరిస్థితులు ఆసక్తికరంగా మారాయి.





# ఉప్పల్ లో త్రిముఖం

తొలుత ఉప్పల్ నియోజకవర్గం మేడ్చల్ నియోజకవర్గం లో భాగంగా ఉండేది. 2009 నుంచి నియోజకవర్గాల వునర్ విభజనలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంగా ఏర్పాటయింది. తెలంగాణ రాజకీయాల్లో చక్రం తిప్పిన మాజీ హోం మంత్రి దేవేందర్ గౌడ్ ఇక్కడ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై రికార్డ్ సృష్టించారు. గెలువు కోసం ప్రధాన పార్టీలైన బిజెపి, బి ఆర్ ఎస్, కాంగ్రెస్ వ్యూహాత్మక ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బి ఆర్ ఎస్ పార్టీ తరఫున బరిలోకి దిగిన బండారు లక్ష్మారెడ్డికి రాజకీయ నేపథ్యం ఉంది. అతని సోదరుడు బండారి రాజిరెడ్డి 2009లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బంధు వర్గం తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ పథకాలు మైనార్టీల ఓట్లు తనకు కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు. 2023 లో గెలువు తననే వరిస్తుందని లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రికి నిర్దిష్టమైన హామీ ఇచ్చారు. బిజెపి తరవున పోటీ చేస్తున్న ఎన్. వి. ఎస్ .ఎస్ .ప్రభాకర్ 2014 నుంచి 2019 దాకా ఉప్పల్ ఎమ్మెల్యేగా వ్యవహరించారు. గత ఎన్నికల్లో ఆయన పరాజయం పాలయ్యారు. ఈసారి కూడా గెలువు కోసం బిజెపి టికెట్ పై అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ ముఖ్యమంత్రి, ప్రధాని పథకాలు తన విజయానికి దోహదపడతాయని ధీమాతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ 2023లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో కొత్త అభ్యర్థికి అవకాశం ఇచ్చింది. మాజీ కార్పొరేటర్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ తరవున బరి లోకి దిగారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలపై పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్తున్నారు. కాంగ్రెస్ గాలి కూడా రాష్ట్రంలో వీస్తున్న నేపథ్యంలో తన విజయంలో కీలకంగా మారుతుందని అభిప్రాయం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉంది.





## కంటోన్మెంట్ (ఎస్సీ రిజర్వ్)

# త్రిముఖ పోటీ

కంటోన్మెంట్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్డ్ నియోజకవర్గం కంటోన్మెంట్ లో ఆర్మీ/మిలటరీ ప్రాంతవాసులు నివాసముండే ప్రాంతం. దేశంలోని అన్ని ప్రాంతాలవాసులు కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉంటారు. కంటోన్మెంట్ బోర్డు పరిధితోపాటు గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతాలకు సంబంధించిన కొన్ని కాలనీలు, బస్తీలు ఉంటాయి





కంటోన్మెంట్ నియోజకవర్గంలో ద్విముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజాయుద్ధనౌక కుమార్తె వెన్నెల, భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా దివంగత శాసనసభ్యులు సాయన్న కుమార్తె లాస్య నందిత పోటీ చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా శ్రీ గణేష్ పోటీలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉండడంతో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నెల, బిజెపి అభ్యర్థి శ్రీ గణేష్ ల మధ్య పోటీ నెలకొంది.

**గతంలో...** రాజధాని పరిధిలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఈ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా జి. సాయన్న కుమార్తె లాస్య నందిత, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల బరిలో ఉన్నారు. సాయన్న, గద్దర్ ఇద్దరూ ఇదే ఏడాది మృతి చెందారు. కంటోన్మెంట్ నుంచి జి. సాయన్న పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సెంటిమెంట్ బలంగా ఉన్న రోజుల్లో కూడా సాయన్న తెలుగుదేశం టికెట్పై గెలిచారంటే ఆయన వ్యక్తిగత చరిష్మా ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. 2018లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి శ్రీ గణేష్ పై సాయన్న భారీ మెజార్టీతో గెలిచారు.

# బహదూర్‌పురా బాదుషా ఎవరో?

ఒకప్పుడు హైదరాబాద్ జిల్లాలోని బహదూర్ వురా నియోజకవర్గం రాజకీయ ప్రాధాన్యతను కలిగి ఉంది. రాష్ట్ర రాజధానిలో నడిబొడ్డున ఉన్న ఈ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. పాతబస్తీ ప్రాంతంలో పార్టీ పటిష్టతను కాపాడుకోవడంలో బహదూర్పురా అసెంబ్లీ నియోజకవర్గం ఎఐఎంఐఎంకు ముఖ్యమైన స్థానంగా మిగిలిపోయింది. రాజేష్కుమార్ వులిపాటిని కాంగ్రెస్, వై. నరేష్కుమార్ను బీజేపీ, బీఆర్ఎస్ మీర్ ఇనాయత్ అలీ బక్రీని బరిలోకి దించగా ఆల్ ఇండియా మజ్లిస్–ఏ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ బహదూర్పురా నుంచి మహమ్మద్ ముబీన్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఈయన 2002లో ఆగావుర డివిజన్ కార్పొరేటర్గా ఎంపికయ్యారు. రమ్నాస్పుర డివిజను నుంచి 2009 నుంచి 2020 వరకు కార్పొరేటరుగా పనిచేశారు. 2020లో శాస్త్రివురం కార్పొరేటర్గా ఎంపికయ్యారు. నియోజకవర్గంలో నుంచి మరోసారి పట్టు సాధించేందుకు మజ్లిస్ పార్టీ కృషి చేస్తున్నది. పార్టీ సిద్ధాంతాలతో పాటు గత కొన్ని సంవత్సరాలుగా బహదూర్పుర నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు తమను గెలిపిస్తాయని ధీమాతో ఆ పార్టీ అభ్యర్థి ఉన్నారు. తమ పార్టీని మరోసారి గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ కుమార్ కూడా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ చేసిన రిజర్వేషన్లు గాని, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు .తనను మంచి మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ కూడా బహదూర్ వుర నియోజకవర్గంలో బాగా వేయాలని తహతహలాడుతున్నది. కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అభ్యర్థి వై. నరేష్ కుమార్ తన ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. తనను ఓట్లతో గెలిపించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. మైనార్టీలు అధికంగా ఈ నియోజక వర్గంలో ఉన్నప్పటికీ బిజెపి మాత్రం గెలువు పై ఆశలు పెట్టుకుంది. ప్రచారాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. పలువురు రాష్ట్ర జిల్లా నాయకులు కూడా బహదూర్పుర నియోజకవర్గంలో బిజెపి తరవున దృష్టి సారి ంచడం జరిగింది. దీంతో నియోజకవర్గంలో ఎన్నికల పోటీ ఆసక్తికరంగా మారింది.






# హేమహేమీల బరి ఖైరతాబాద్





తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన నియోజకవర్గంలలో ఒకటైన ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో హేమాహేమీల మధ్య హోరా హోరీ పోరు జరుగుతున్నది. రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గంలలో ఒకటిగా పేరుపొందిన ఖైరతాబాద్ 2002 వునర్విభజన చట్టం నేపథ్యంలో నాలుగు నియోజకవర్గాలుగా రూపాంతరం చెందింది. దివంగత సి. ఎల్ .పి. నేత పి.జనార్ధన్ రెడ్డి ఈ నియోజకవర్గానికి వరుసగా ప్రాతినిధ్యం వహించడంతో ఖైరతాబాద్ పేరు రాష్ట్ర వ్యాప్తంగా మార్మోగింది. ఆయన కూతురు విజయ రెడ్డి ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ పై బరిలోకి దిగారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ తరవున మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి పోటీ చేస్తున్నారు. అధికార బి.ఆర్.ఎస్ పార్టీ తరవున మాజీ మంత్రి , సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మళ్లీ బరి లోకి దిగారు. ముగ్గురు నేతలు కూడా రాజకీయ నేపథ్యం కలిగిన వారు కావడంతో పోటీ రసవత్తరంగా మారింది.1967 లో ఏర్పాటుచేసిన ఖైరతాబాద్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,68,679 మంది ఉన్నారు. 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానం నుంచి మాజీ మంత్రి దానం నాగేందర్ ఎన్నికయ్యారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో దానం నాగేందర్ కు మంచి పట్టు ఉంది. మంత్రిగా, ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గానికి ఆయన సుపరిచితులు. పైగా భారత రాష్ట్ర సమితి సిద్ధాంతాలు, ప్రభుత్వ పథకాలు తనకు అనుకూలిస్తాయని దానం నాగేందర్ అంచనా వేస్తున్నారు. నియోజకవర్గం అంతటా ఆయన సుడిగాలి పర్యటనలు జరువుతున్నారు. బస్తీ వాసులతో మమేకమవుతున్నారు. మూడోసారి బి .ఆర్ .ఎస్. ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. బిజెపి తరవున పోటీ చేస్తున్న రామచంద్ర రెడ్డికి సైతం నియోజకవర్గం పై మంచిపట్టు ఉంది. ఆయన ఇక్కడి నుంచి రెండుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎక్కువగా ఫోకస్ చేస్తున్నారు. బిజెపి గెలువు మార్పునకు నాంది పలకాలని ఆయన పిలువునిస్తున్నారు. అధికారపక్షం హయాంలో ఖైరతాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధి ,సంక్షేమం కుంటు పడిందని ఆయన ఓటర్ల దృష్టికి తెస్తున్నారు. కాంగ్రెస్ టీఆర్ఎస్ లను ఓడించాలని పిలువునిచ్చారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీ చేస్తున్న పి. విజయ రెడ్డి ఇప్పటికే కార్పొరేటర్ గా పనిచేస్తున్నారు. తండ్రి స్వర్గీయ పీజేఆర్ కు ఖైరతాబాద్ నియోజకవర్గంతో అవినాబావ సంబంధం ఉండటం ఆమెకు ప్లస్ పాయింట్ గా మారింది. తండ్రి చేసిన అభివృద్ధి ఆమెకు బాగా ఉపకరిస్తున్నది. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలు , కాంగ్రెస్ మేనిఫెస్టో వంటి అంశాలను ఓటర్ల దృష్టికి తీసుకెళ్తున్నారు .గెలువు పై దీమాగా ఉన్నారు. ముగ్గురు అభ్యర్థులకు కూడా రాజకీయ నేపథ్యం ఉండడంతో పోటీ ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో అత్యంత రసవత్తరంగా మారింది.

# జగజ్జేత ఆస్ట్రేలియా జట్టును మోడీ అవమానించారా?



అహ్మదాబాద్ : ప్రపంచ కప్ జగజ్జేత ఆస్ట్రేలియాను ప్రధాని నరేంద్ర మోడీ అవమానించారా? సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై నెటిజన్ల అభిప్రాయం ఇదే. ఇంతకీ ఏమి జరిగిందంటే... ఫైనల్‌లో భారత్‌ను ఓడించి జగజ్జేతగా నిలిచిన ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్‌కు ప్రధాని మోడీ ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ కలసి ట్రోఫీని బహూకరించారు. ఆ వెంటనే జట్టులోని మిగతా సభ్యులు స్టేజిపైకి వచ్చి సంబరాలు చేసుకోవడం చూస్తుంటాం. కానీ, ఆదివారం రాత్రి ట్రోఫీ బహూకరణ తరువాత మోడీ స్టేజి దిగేంత వరకు విజేత జట్టు ఆటగాళ్లను మోడీ సెక్యూరిటీ సిబ్బంది స్టేజిపైకి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీనితో మోదీ, మార్లెస్ స్టేజి దిగేంత వరకు కమిన్స్ దిక్కులు చూస్తూ, పెదవి విరుస్తూ, అసంతృప్తితో ఒక్కడే స్టేజిపై నిలబడవలసి వచ్చింది. ఆ ఘటనపై నెటిజన్లు, క్రీడాభిమానులు మండి పడుతున్నారు. అలా ఎప్పుడూ జరగలేదని గుర్తు చేస్తున్నారు. అది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని, విజేత జట్టు సంబరాలను అడ్డుకోవడం దారుణమని మండిపడుతు న్నారు. ఆస్ట్రేలియా మీడియా కూడా ఇలాగే స్పందించింది. ప్రపంచ కప్ టోర్నమెంట్‌ను అత్యద్భుతంగా నిర్వహించిన భారత్ చివర్లో మాత్రం సర్వ నాశనం చేసిందని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాత్రం దీనిని సమర్థిస్తున్నారు. 2006 చాంపియన్స్ ట్రోఫీ విజేత అయిన ఆసీస్‌కు అప్పటి బీసీసీఐ బాస్ శరద్ పవార్ ట్రోఫీ అందజేశారు. ఆ వెంటనే స్టేజిపైకి వచ్చిన ఆటగాళ్లు ఫోటోలకు పోజులు ఇస్తుండగా అడ్డుగా ఉన్నారని శరద్ పవార్‌ను చేతితో నెట్టడం అప్పట్లో వివాదాస్పదమైంది. ఆ ఘటన ఇప్పటికీ అభిమానుల కళ్ల ముందు కదలాడుతోంది. అటువంటిది మరొక మారు ఎదురుకా కూడదన్న ఉద్దేశంతోనే మోడీ స్టేజి దిగే వరకు ఆసీస్ ఆటగాళ్లను స్టేజిపైకి అనుమతించకపోయి ఉండవచ్చని మరికొందరు అంటున్నారు.

# రోహిత్ సారథిగా

# ఐసీసీ వరల్డ్ కప్ జట్టు

**● వరల్డ్ కప్ టీమ్‌ను ప్రకటించిన ఐసీసీ ● ఐసీసీ జట్టులో ఆరుగురు భారత క్రికెటర్లు ● ఇంగ్లండ్ సహా ఐదు జట్ల ప్లేయర్లకు దక్కని చోటు ● ట్రావిస్ హెడ్‌కూ స్థానం లేదు**




అహ్మదాబాద్ : వరల్డ్ కప్ టోర్నమెంట్ ఫైనల్ ముగిసిన నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను ప్రకటించింది. ఆ టీమ్‌కు భారత కెప్టెన్ రోహిత్ శర్మను సారథిగా ఎంపిక చేసిన ఐసీసీ ఏకంగా ఆరుగురు భారత ఆటగాళ్లకు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు కల్పించింది. ప్రపంచ కప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు నుంచి ఇద్దరు ఆటగాళ్లకు మాత్రమే ఐసీసీ ఎలెవన్‌లో చోటు లభించింది. గ్లెన్ మ్యాక్స్‌వెల్, ఆడమ్ జంపాలకు మాత్రమే ఆ టీమ్‌లో చోటు దక్కింది. సౌతాఫ్రికా యువ పేసర్ గెర్లాండ్ కోయెట్జీకి 12వ ఆటగాడిగా అవకాశం లభించింది. ఐసీసీ వరల్డ్ కప్ టోర్నమెంలో 10 జట్లు పాల్గొనగా, ఐదు జట్లకు చెందిన ఆటగాళ్లకు టీమ్ ఆఫ్ ది టోర్నీలో చోటు లభించింది. ఇంగ్లాండ్, పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్, నెదర్లాండ్స్, బంగ్లాదేశ్ జట్లకు చెందిన ఆటగాళ్లకు ఆ టీమ్‌లో చోటు దక్కలేదు. 765 పరుగులతో వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్ లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచిన విరాట్ కోహ్లి, అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచిన మహ్మద్ షమీ (24)కి ఐసీసీ జట్టులో స్థానం దక్కింది.

597 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండవ స్థానంలో నిలవడంతో పాటు వరుసగా పది మ్యాచ్‌లలో జట్టును గెలిపించిన రోహిత్ శర్మను టీమ్ ఆఫ్ ది టోర్నీ కెప్టెన్‌గా ఐసీసీ నియమించింది. రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రాలకు సైతం చోటు కల్పించింది. కేఎల్ రాహుల్‌ను సైతం టీమ్ ఆఫ్ ది టోర్నీలోకి తీసుకున్నప్పటికీ వికెట్‌కీపర్‌గా క్వింటన్ డికాక్‌ను ఎంపిక చేసింది.

ఈ సౌతాఫ్రికా వికెట్‌కీపర్ బ్యాటర్ వరల్డ్ కప్‌లో 594 పరుగులు చేశాడు. న్యూజిలాండ్‌కు చెందిన డారెల్ మిచెల్ (552 రన్స్), శ్రీలంకకు చెందిన దిల్షాన్ మదుషంక (20 వికెట్లు)కు జాబితాలో చోటు దక్కింది. ఆసియా జట్ల నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నాన్ ఇండియన్ క్రికెటర్ మదుషంక కావడం గమనార్హం.

వరల్డ్ కప్ సెమీస్‌తో పాటు ఫైనల్లో అద్భుతంగా బ్యాటింగ్ చేసి, ఆస్ట్రేలియాను గెలిపించిన ట్రావిస్ హెడ్‌కు ఐసీసీ ప్రకటించిన జట్టులో చోటు దక్కకపోవడం ఆశ్చర్యపరిచింది.

**ఐసీసీ ఎలెవన్** : క్వింటన్ డికార్ (సౌతాఫ్రికా), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, డారెల్ మిచెల్, కేఎల్ రాహుల్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, దిల్షాన్ మదుషంక, ఆడమ్ జంపా, మహ్మద్ షమీ. 12వ ఆటగాడిగా కోయెట్జీ. సౌతాఫ్రికాకు చెందిన కోయెట్జీ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో 20 వికెట్లు తీశాడు.

# డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లి టీమిండియా ఆటగాళ్లను ఓదార్చిన ప్రధాని మోడీ





**● ముగిసిన వరల్డ్ కప్ టోర్నమెంట్ ● ఫైనల్‌లో ఓటమిపాలైన టీమిండియా ● ప్రపంచ కప్ విజేతగా ఆసీస్ ● కన్నీటిపర్యంతమైన పలువురు టీమిండియా ఆటగాళ్లు ● డ్రెస్సింగ్ రూమ్‌కు ప్రధాని మోడీ వచ్చారని వెల్లడించిన జడేజా**

అహ్మదాబాద్ : సొంత గడ్డపై జరిగిన వరల్డ్ కప్‌ను సాధించలేకపోవడం టీమిండియా ఆటగాళ్లను విపరీతమైన బాధకు గురి చేసింది. ఆస్ట్రేలియాతో ఫైనల్ మ్యాచ్ ముగిసిన తరువాత టీమిండియా క్రికెటర్లు కొందరు కన్నీటి పర్యంతమయ్యారు. కొందరు తీవ్ర నిరుత్సాహంతో కనిపించారు. ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగిన ఆ ఫైనల్ మ్యాచ్‌ను ప్రధాని నరేంద్ర మోడీ కూడా వీక్షించారు. మ్యాచ్ అనంతరం మోడీ టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లారు. తీవ్ర విచారంతో ఉన్న ఆటగాళ్లను ఓదార్చారు. పేరు పేరునా పలకరిస్తూ వారితో మాట్లాడారు. దీనికి సంబంధించిన ఫోటోను రవీంద్ర జడేజా సోషల్ మీడియాలో పంచుకున్నాడు. 'వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో మేము సమున్నతంగా రాణించాం. కానీ ఆదివారం మ్యాచ్‌లో ఓటమిపాలయ్యాం. మా మనసంతా వికలమైపోయింది. అయితే, ప్రజల మద్దతుతో మాకు ఎంతో ఓదార్పు లభిస్తోంది. ఆదివారం మ్యాచ్ ముగిసిన తరువాత ప్రధాని మోడీ డ్రెస్సింగ్ రూమ్‌కు రావడం ప్రత్యేక అనుభూతి కలిగించింది. ఆయన రాక మాకు ఎంతో ఉత్తేజం అందించింది' అని జడేజా వివరించాడు. షమీని ఆప్యాయంగా దగ్గరికి తీసుకున్న ప్రధాని మోడీ మ్యాచ్ అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లోకి అడుగు పెట్టిన ప్రధాని మోడీ ఆటగాళ్ల మనసులు తేలిక పరిచేందుకు ప్రయత్నించారు. ముఖ్యంగా, తీవ్ర విచారంలో ఉన్న పేసర్ మహ్మద్ షమీని మోడీ ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని హృదయానికి హత్తుకున్నారు. వీపుపై చేయి వేసి వాత్సల్యంతో నిమురుతూ షమీని ఆయన ఊరడించారు. దీనికి సంబంధించిన ఫోటోను షమీ సోషల్ మీడియాలో పంచుకున్నాడు. 'దురదృష్టవశాత్తు ఆదివారం మాకు కలసి రాలేదు. ఈ టోర్నీ ఆసాంతం టీమిండియాకు, నాకు మద్దతుగా నిలిచిన అభిమానులు అందరికీ కృతజ్ఞతలు. ప్రత్యేకంగా మా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చి మాలో స్ఫూర్తిని ఇనుమడింపజేసిన ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు. మేము తప్పకుండా పుంజుకుంటాం' అని షమీ ట్వీట్ చేశాడు.



# కమిన్స్ కమిట్‌మెంట్ ఇది

**● వరల్డ్ కప్ గెలవడం వెనుక 2022 నవంబర్ 15న తీసుకున్న ఆ నిర్ణయం ● వరల్డ్ కప్ 2023 విజేతగా ఆస్ట్రేలియా ● అంతర్జాతీయ టోర్నీలకే ప్యాట్ కమిన్స్ ప్రాధాన్యం ● బిజీ షెడ్యూల్ కారణంగా ఐపీఎల్ 2023కు దూరమైన ఆసీస్ కెప్టెన్**



హైదరాబాద్ : ఒకే ఏడాదిలో... సరిగ్గా చెప్పాలంటే ఆరు నెలల వ్యవధిలో రెండు ఐసీసీ టోర్నమెంట్ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియా భారత్‌ను ఓడించింది. జూన్‌లో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్‌లో టీమిండియాను ఓడించిన ఆసీస్ ఇప్పుడు వరల్డ్ కప్‌టోర్నమెంట్ ఫైనల్‌లోను చిత్తు చేసింది. మధ్యలో ఇంగ్లాండ్‌తో జరిగిన యాషెస్ సీరీస్‌ను ఆసీస్ నిలబెట్టుకుంది. అప్పుడు ఇంగ్లిష్ గడ్డ మీద ప్రధాన పేసర్ బుమ్రా, వికెట్‌కీపర్ రిషబ్ పంత్ లేకుండా ఆడాం కనుక ఓడామని సరిపెట్టుకున్నాం. మరి ఇప్పుడు బుమ్రా ఉన్నాడు. మన బ్యాటర్లు, బౌలర్లు మంచి ఫామ్‌లో ఉన్నారు. అయినా సరే ఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఓడించలేకపోయాం. ఆస్ట్రేలియా ఇలా వరుస పెట్టి ప్రధాన టోర్నీలలో గెలవడానికి, మనం ఓడటానికి చాలా కారణాలే ఉన్నాయి. ఫైనల్‌లో ఆడుతున్నామనే ఒత్తిడి ఒక కారణమైతే, సరైన సన్నద్ధత, విశ్రాంతి లేకపోవడం మరొక కారణం. నాకౌట్ మ్యాచ్‌లలో మిగతా జట్లు ఒత్తిడికి లోనైతే ఆస్ట్రేలియా ఆటగాళ్లు మాత్రం అందుకు విరుద్ధంగా ఎంతో స్వేచ్ఛగా ఆడతారు. ఇది మనం ఎప్పటి నుంచో చూస్తున్నదే. ఒత్తిడిని అధిగమించే విషయంలో మనం మెరుగుపడవలసి ఉంది. అయితే ఇక రెండవ కారణంగా చెప్పింది సన్నద్ధత గురించి, తీరిక లేని ఆట గురించి. భారత క్రికెట్ బోర్డుకు ఐపీఎల్ కాసుల వర్షం కురిపిస్తోంది. ఏటా వేల కోట్ల రూపాయలు ఐపీఎల్ నిర్వహణ ద్వారా సమకూరుతున్నాయి. ఐపీఎల్ ద్వారా సంపాదన మాత్రమే కాదు. భారత ఆటగాళ్లపై ఒత్తిడి కూడా పెరుగుతోంది. తీరిక లేకుండా క్రికెట్ ఆడవలసి రావడమే దీనికి కారణం. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ముందు పది రోజుల వరకు భారత ఆటగాళ్లు ఐపీఎల్ ఆడారు. వేర్వేరు జట్ల తరఫున పొట్టి ఫార్మాట్‌లో ఆడిన ఆటగాళ్లు వెంటనే లాంగ్ ఫార్మాట్‌కు అలవాటు పడడం కష్టమైంది. అదే ఆస్ట్రేలియా విషయానికి వస్తే ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలివిగా వ్యవహరించాడు. ఈ ఏడాది కాలంలో ఐసీసీ షెడ్యూల్‌ను చూసి దానికి అనుగుణంగా తన షెడ్యూల్ ప్లాన్ చేసుకున్నాడు. తాను ఐపీఎల్ 2023 ఆడడం లేదని 2022 నవంబర్ 15న ప్రకటించిన కమిన్స్ 2023 నవంబర్ 19న వరల్డ్ కప్ ట్రోఫీ నెగ్గాడు. డబ్ల్యూటీసీ ఫైనల్, యాషెస్ సీరీస్, వరల్డ్ కప్ వంటి పెద్ద పెద్ద టోర్నీలు ఉండడంతో అతను ఐపీఎల్‌కు దూరంగా ఉండిపోయాడు. తీరిక లేకుండా క్రికెట్ ఆడడం కంటే ఐపీఎల్ సమయంలో విశ్రాంతి తీసుకోవడం ఉత్తమమని అతను భావించాడు. అతని నిర్ణయమే సరైందని ఆసీస్ సాధించిన విజయాలు నిరూపిస్తున్నాయి.

## ఓటమితో వెక్కివెక్కి ఏడ్చేసిన సిరాజ్

**● ఓదార్చిన బుమ్రా ● ప్రపంచ కప్ టోర్నీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిన భారత్ ● కళ్లలో నుంచి ఉబికి వచ్చిన నీళ్లు ● ఓటమిని జీర్ణించుకోలేకపోయిన మహ్మద్ సిరాజ్**

అహ్మదాబాద్ : ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమిని భారత ఆటగాళ్లు జీర్ణించుకోలేకపోయారు. కొందరు ఆటగాళ్లు లోలోన మథనపడితే మహ్మద్ సిరాజ్ అయితే వెక్కివెక్కి ఏడ్చేశాడు. బుమ్రా అతనిని ఓదార్చాడు. స్టేడియంలోని ప్రేక్షకులు కూడా విషణ్ణ వదనాలతో కనిపించారు. మ్యాచ్‌ను కోల్పోయిన వెంటనే సిరాజ్ నియంత్రించుకోలేకపోయాడు. కళ్లలో నుంచి అప్రయత్నంగానే నీళ్లు ఉబికి వచ్చాయి. గమనించిన బుమ్రా సహా ఇతర ఆటగాళ్లు అతనిని ఓదార్చారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి ట్రోఫీని ముద్దాడింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 240 పరుగుల స్కోర్‌కు ఆలౌట్ కాగా, అనంతరం 43 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఆస్ట్రేలియా విజయాన్ని అందుకుంది.

## ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలుసు

**● సచిన్ టెండూల్కర్ ● వరల్డ్ కప్ టోర్నీ ఫైనల్‌లో ఓటమిపాలైన టీమిండియా ● ప్రపంచ విజేతగా ఆసీస్ ● టీమిండియాపై సానుభూతి పవనాలు ● ఒక్క మ్యాచ్‌లో అదృష్టం కలసి రాలేదన్న సచిన్**



అహ్మదాబాద్ : ఓటమి అన్నదే ఎరుగకుండా వరల్డ్ కప్ టోర్నమెంట్ ఫైనల్ వరకు దూసుకువచ్చి, ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయిన టీమిండియాపై సానుభూతి పవనాలు వీస్తున్నాయి. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ దీనిని దురదృష్టంగానే భావించాలని సూచించాడు. టోర్నీ అంతటా అద్భుతంగా ఆడిన తరువాత చివరికి ఒక్క మ్యాచ్‌లో అదృష్టం ముఖం చాటేస్తే హృదయం బద్దలవుతుందని అతను అన్నాడు. 'ఆటగాళ్ల ఆవేదనను నేను అర్థం చేసుకోగలను. అభిమానులు, శ్రేయోభిలాషులు ఎంత బాధ పడుతున్నారో నాకు తెలుసు. ఓటములన్నవి ఆటలో భాగం. ఒక్క విషయం మాత్రం మనం గుర్తుంచుకోవాలి. ఈ జట్టు (టీమిండియా) ఈ టోర్నీ ఆసాంతం అత్యుత్తమ ఆట తీరు కనబరచింది' అని సచిన్ ఓదార్పు వచనాలు పలికారు. అటు, వరల్డ్ కప్ విజేత ఆస్ట్రేలియా జట్టుకు సచిన్ అభినందనలు తెలిపారు. 'ఆరవ సారి వరల్డ్ కప్ గెలిచినందుకు కంగ్రాచ్యులేషన్స్. వరల్డ్ కప్ వంటి అత్యున్నత వేదికపై ముఖ్యమైన రోజున మెరుగైన క్రికెట్‌ను ప్రదర్శించారు' అంటూ సచిన్ ఆసీస్ ఆటగాళ్లను కొనియాడాడు.

## బరువెక్కిన గుండెలతో డ్రెస్సింగ్ రూమ్ సెలబ్రేషన్స్



అహ్మదాబాద్ : ఈ ప్రపంచ కప్ టోర్నమెంట్ సందర్భంగా భారత జట్టు డ్రెస్సింగ్ రూమ్ సెలబ్రేషన్స్ అనే కొత్త సంప్రదాయాన్ని తెరపైకి తీసుకువచ్చింది. మ్యాచ్ ముగిసిన అనంతరం ఫీల్డింగ్‌లో ప్రతిభ చూపించిన ఆటగాడిని మెడల్‌తో సత్కరిస్తూ వస్తోంది. తాజాగా, ఫైనల్ మ్యాచ్ అనంతరం కూడా సెలబ్రేషన్స్ నిర్వహించింది. అయితే, ఈసారి బరువెక్కిన హృదయాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. మరొక మారు విరాట్ కోహ్లీకే మెడల్ సొంతమైంది. రవీంద్ర జడేజా మెడల్‌ను కోహ్లీ మెడలో వేసి అభినందించాడు. కోహ్లీ మెడల్ అందుకోవడం ఇది రెండవ సారి. ఈ వేడుకతో పాటు మొదటి నుంచి జరిగిన డ్రెస్సింగ్ రూమ్ సెలబ్రేషన్స్ వీడియోను బీసీసీఐ తన వెబ్‌సైట్‌లో పోస్టు చేసింది. ఈ వీడియోలో జట్టు సభ్యులతో శ్రేయాస్ అయ్యర్ మాట్లాడుతూ, ఈ ఓటమి మనకు చాలా బాధను మిగిల్చిందని అన్నాడు. మనం మన ప్రయత్నం మేరకు కష్టపడి ఆడినా ఫలితం మాత్రం మరోలా వచ్చిందని అతను ఆవేదన వ్యక్తం చేశాడు. అయినప్పటికీ విచారించవలసిన అవసరం లేదని, రాహుల్ చెప్పినట్లు మనకు మనం గర్వపడాలని అతను పేర్కొన్నాడు. ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్క ఆటగాడికి శ్రేయాస్ థ్యాంక్స్ చెప్పాడు.

## అప్పుడు నా గుండె దడ పెరిగింది

**భారత్‌ను 300 పరుగుల లోపు కట్టడి చేయాలని ప్లాన్ చేశాం కంగారూ కెప్టెన్**



అహ్మదాబాద్ : లక్ష్య ఛేదనలో అందరి వలె తన గుండె దడ కూడా పెరిగిందని ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్ వెల్లడించాడు. ఇండియాతో ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కంగారూ జట్టు విజయం సాధించి ప్రపంచ విజేతగా నిలిచింది. మ్యాచ్ అనంతరం సారథి పాట్ కమిన్స్ మాట్లాడుతూ, క్రికెట్‌పై విపరీత ప్రేమాభిమానాలు చూపించే భారత గడ్డపై ఆడడం ఒక మంచి జ్ఞాపకమని, ప్రపంచ కప్ గెలుచుకోవడం ఒక మంచి అనుభూతిని మిగిల్చిందని ఆనందం వ్యక్తం చేశాడు. జట్టులోని ఇద్దరు కీలక ఆటగాళ్లు ట్రావిస్ హెడ్, లబుషేన్ సరైన సమయంలో రాణించారని అతను ప్రశంసించాడు. తమ అత్యుత్తమ ప్రదర్శనను ఫైనల్ కోసం దాచి ఉంచినట్లు అయిందని అతను అన్నాడు. టోర్నీ మొత్తం తాము తొలుత బ్యాటింగ్ చేశామని, ఫైనల్‌లో మాత్రం చేజింగ్‌కే మొగ్గు చూపామని కమిన్స్ చెప్పాడు. అహ్మదాబాద్ వికెట్‌పై 300 స్కోరు కష్టమని, అందుకే భారత్‌ను ఆలోపు కట్టడి చేయాలని భావించామని అతను తెలిపాడు. 240 పరుగులకే ప్రత్యర్థిని ఆపగలిగినా లక్ష్య ఛేదనలో అందరి వలే తన గుండె దడ కూడా విపరీతంగా పెరిగిందని అతను గుర్తు చేసుకున్నాడు. బౌలర్లపై ఒత్తిడి తీసుకురావడంలో హెడ్, లబుషేన్ విజయం సాధించారని అతను అన్నాడు.

## ఆస్ట్రేలియా విజయానికి ఈ సుప్రీం కోర్టు మాజీ జడ్జి చెప్పిన కారణం వింటే మతిపోవడం ఖాయం



న్యూఢిల్లీ : దేశ న్యాయవ్యవస్థలో జస్టిస్ మార్కండేయ కట్జూ ఎంతో ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు పొందారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి గానూ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గానూ వ్యవహరించారు. తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడిస్తారని ఆయనకు పేరు ఉంది. అటువంటి జస్టిస్ మార్కండేయ కట్జూ వరల్డ్ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా విజయానికి చెప్పిన కారణం వింటే మతిపోవడం ఖాయం. ఆస్ట్రేలియా విజయానికి మహాభారత కాలం నాటి రోజులకు ఆయన ముడి వేసిన తీరు దిమ్మ తిరిగేలా చేస్తుంది. ఆస్ట్రేలియా గడ్డ ఆనాడు పాండవులు తమ అస్త్రాలు భద్రపరుచుకునే కేంద్రంగా ఉండేది. అప్పట్లో దానిని 'అస్త్రాలయ' అని పిలిచేవారు. ఆస్ట్రేలియన్లు వరల్డ్ కప్ నెగ్గడానికి అసలైన కారణం ఇదే అని జస్టిస్ మార్కండేయ కట్జూ ట్వీట్ చేశారు. దీనిపై నెటిజన్ల స్పందన మామూలుగా లేదు. కట్జూపై తలో రకంగా స్పందిస్తున్నారు.

సూర్య cinema@suryaa.com

విజయవాడ
మంగళవారం
21 నవంబర్ 2023



# సూర్య సినిమా



## డిసెంబర్1న ఉపేంద్ర గాడి అడ్డా

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో ఎస్. ఎస్.ఎల్.ఎస్. క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన ఉపేంద్రగాడిఅడ్డా చిత్రం డిసెంబర్ 1న విడుదల కానుంది. ఈ విషయాన్ని సోమవారం హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు ప్రకటించారు. తొలుత సినిమా ట్రైలర్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు, తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యదర్శి కె.ఎల్.దామోదర్ ప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సాధారణంగా చిత్ర పరిశ్రమలోని వాళ్లు అయినా కొత్తగా పరిశ్రమలోకి వచ్చినవాళ్లు అయినా తమ కుమారులను హీరోలుగా పరిచయం చేస్తూ, ఒకే ఒక్క సినిమాను చేస్తుంటారు. ఆ తర్వాత వాళ్లు బయటి నిర్మాతల సినిమాలను చేయడం చూస్తున్నదే. అయితే ఈ చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావుగారు కుమారుడు కంచర్ల ఉపేంద్రను హీరోగా పెట్టి, ఇదే బ్యానర్‌లో వరుసగా ఐదు సినిమాలు తీస్తుండటం ఒక సంచలనం, ఒక విశేషం. దీనిని ఉపేంద్ర నిలబెట్టుకుని, హీరోగా మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు. నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషలలో డిసెంబర్1న ఈ సినిమాను భారీగా విడుదల చేయబోతున్నాం. మా బ్యానర్‌లో మేము వరుసగా తీస్తున్న సిని మాలను ప్రతీ నెలా ఒకటి చొప్పున విడుదల చేయబోతున్నాం. ఎన్నో ఏళ్లుగా విశాఖపట్నం లో మా ట్రస్ట్ ద్వారా ఎన్నో సంక్షేమ సేవా కార్యక్రమాలు చేస్తున్నాం అని అన్నారు.

## హీరోయిన్‌కు మద్దతు తెలియజేసిన హీరో నితిన్




సహ నటుడు మన్సూర్ అలీఖాన్ చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను తన సోషల్ మీడియా ద్వారా నటి త్రిష ఖండిస్తూ పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వీరిద్దరూ రీసెంట్గా విడుదలైన లియో చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. మన్సూర్ అలీ ఖాన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ త్రిషతో కలిసి స్క్రీన్పై నటించకపోవటంపై నిరాశను వ్యక్తం చేశాడు. అదే సమయంలో ఆమెతో బెడ్ రూమ్లో సన్నివేశాన్ని ఆశిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. త్రిష తన మెసేజ్ ద్వారా మన్సూర్ అలీఖాన్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. నీచమైన, అసహ్యకరమైన సదరు కామెంట్స్ స్త్రీలపై చులకన భావాన్ని కలుగచేసేలా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఇదే సందర్భంలో లియో సినిమాలోని మన్సూర్తో కలిసి కలిసి నటించకపోవటంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆయనతో కలిసి భవిష్యత్తులోనూ నటించనని తెలిపారు. మన్సూర్ వంటి వ్యక్తుల వల్ల మానవాళికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. త్రిషపై నీచంగా, కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మన్సూర్ ప్రవర్తనను నితిన్ ఖండించారు.



## యానిమల్ ట్రైలర్

రణ్‌బీర్ కపూర్ హీరోగా సందీప్‌రెడ్డివంగా దర్శకత్వంలో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ సాగా 'యానిమల్' ట్రైలర్ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ వచ్చింది. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఒక ఇంటెన్స్ ఇమేజ్‌ని షేర్ చేస్తూ ట్రైలర్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్న వైల్డ్ రైడ్ 'యానిమల్' ట్రైలర్ నవంబర్ 23న విడుదల కానుంది. దర్శకుడు షేర్ చేసిన ఫోటోలో రణబీర్ కపూర్ చిత్రంలోని తన పాత్రలో టెర్రిఫిక్‌గా కనిపించారు. ఈ ఇంటెన్స్ విజువల్ అభిమానుల అంచనాలు మరింతగా పెంచింది. ట్రైలర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ పై అభిమానులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకే ఫ్రేమ్లో లెజెండ్స్ అంటూ తమ తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు. మేకర్స్ ఇప్పటివరకు విడుదల చేసిన యానిమల్ ప్రీ-టీజర్, టీజర్, పాటలు.. ప్రతి ప్రమోషనల్ కంటెంట్ సినీ ప్రేక్షకులను ఎంతగానో ఉత్సాహపరిచింది. ఒక్కో ప్రోమో సినిమాకు సంబంధించిన విభిన్న కోణాలను ప్రజెంట్ చేసింది.

## క్రిస్ప్ స్క్రీన్‌ప్లేతో ఇంటరాగేటివ్ థ్రిల్లర్‌గా ది ట్రయల్




స్పందన పల్లి, యుగ్ రామ్, వంశీ కోటు లీడ్ రోల్స్‌లో నటించిన సినిమా ది ట్రయల్. ఈ సినిమాను ఎస్ఎస్ ఫిలింస్, కామన్ మ్యాన్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మించాయి. స్మృతిసాగి, శ్రీనివాస నాయుడు కిల్లాడ నిర్మించారు. సుదర్శన్ రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. ది ట్రయల్ చిత్రాన్ని టాలీవుడ్ ఫస్ట్ ఇంటరాగేటివ్ ఫిల్మ్‌గా రూపొందించారు దర్శకుడు రామ్ గన్ని. ఈ సినిమా ఈ నెల 24న థియేటర్స్ ద్వారా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు రామ్ గన్ని ది ట్రయల్ సినిమా హైలైట్స్ ఇంటర్వ్యూలో తెలిపారు. నా పూర్తి పేరు రామానాయుడు గన్ని. మాది వైజాగ్. కాలేజ్‌లో చదువుకుంటున్నప్పటి నుంచి సినిమాల మీద ఇంట్రెస్ట్ ఉండేది. ఎస్ ఐ పరీక్ష రాసి జైళ్లశాఖలో డిప్యూటీ జైలర్‌గా సెలెక్ట్ అయ్యాను. 2012 నుంచి 22 వరకు పదేళ్లు ఆ జాబ్ చేశాను. సినిమాల మీద ప్యాషన్‌తో ఆ జాబ్‌కు రిజైన్ చేసి ఇండస్ట్రీకి వచ్చాను. సాధారణంగా జాబ్ వదులుకుని సినిమాల్లోకి వస్తామంటే ఎవరూ ఒప్పుకోరు. కానీ నా ప్యాషన్ చూసి కుటుంబ సభ్యులు నాకు సపోర్ట్ చేశారు. ఇక్కడికి వచ్చి సెహరీ సినిమాకు డైరెక్షన్ డిపార్ట్ మెంట్‌లో వర్క్ చేశాను. అప్పుడే ది ట్రయల్ కథ రాసుకోవడం ప్రారంభించా. డిప్యూటీ జైలర్‌గా నా పదేళ్ల కెరీర్ లో ఎన్నో క్రైమ్ ఇన్సిడెంట్స్ గురించి, ఆ క్రైమ్స్ చేసి ఖైదీలుగా ఉన్న వారి కథలను విన్నాను. వాటి ఇన్స్పిరేషన్ ది ట్రయల్ కథలో కొంత ఉంది గానీ మొత్తం ఒకరి లైఫ్ స్టోరి కాదు.

## సౌండ్ పార్టీ కంప్లీట్ క్లీన్ కామెడీతో ప్రేక్షకులకు నవ్వులు తెప్పిస్తుంది



ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం-1గా రూపొందిన చిత్రం 'సౌండ్ పార్టీ'. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయ శంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా ఈనెల 24న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు రవి పొలిశెట్టి, మహేంద్ర మీడియాతో మాట్లాడారు. మేం తెలంగాణలో పుట్టి పెరిగాం. అమెరికాలో బిజినెస్ చేస్తూ ఫ్రెండ్స్ అయ్యాం. సినిమాలపై ఉన్న ప్యాషన్‌తో ప్రొడ్యూసర్స్‌గా మారాలనుకున్నాం. పార్ట్‌నర్ షిప్‌తో ఈ సినిమాని నిర్మించాం. దాదావు 25 స్క్రిప్టులు విన్న తర్వాత ఈ కథను ఫైనల్ చేశాం. యు ఎస్ ప్రేక్షకులైనా.. ఇక్కడి ఆడియన్స్ అయినా కామెడీ జానర్ సినిమాలోనే ఎక్కువగా ఇష్టపడతారు. సంజయ్ శేరి చెప్పిన స్టోరీలో ఇన్నోసెంట్ కామెడీ ఉంది. ఫిబ్రవరిలో యుఎస్ నుంచి వచ్చి పర్ఫెక్ట్ ప్లానింగ్ తో 28 రోజుల్లో షూటింగ్ పూర్తి చేశాం. కాకపోతే అనుకున్న బడ్జెట్ కంటే కాస్త పెరిగింది. పోస్ట్ ప్రొడక్షన్ విషయంలో ఇబ్బంది పడినా వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వచ్చాం. అవుట్ పుట్ చాలా బాగా వచ్చింది. ప్రెజెంటర్ గా ఉన్న జయశంకర్ మాకు చాలా సపోర్ట్ చేశారు. కంప్లీట్ ఫ్యామిలీ అంతా చూసేలా సినిమా ఉంటుంది. సినిమాలో కామెడీ ఉంటే అమెరికా ప్రేక్షకులు బ్లాక్ బస్టర్ చేస్తారు. ఇక్కడ 100 థియేటర్లో విడుదల చేస్తుంటే యూఎస్ లో మాత్రం 150 ప్లస్ థియేటర్స్ లో విడుదల చేస్తున్నాం. కుటుంబంలో తండ్రి కొడుకులు ఇద్దరూ ఇన్నోసెంట్ అయితే మనీ మేకింగ్ ఎలా చేస్తారు అనేది ఈ సినిమా కాన్సెప్ట్. ఫాస్ట్ గా రిచ్ అయిపోవడానికి వాళ్ళిద్దరూ ఏం చేశారనేది హిలేరియస్‌గా ఉంటుంది.



## డంకీతో మరో బ్యూటీఫుల్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనున్న స్టార్ డైరెక్టర్

ప్రేక్షకుల హృదయాలను హత్తుకునే అందమైన సినిమాలను తెరకెక్కించే అరుదైన దర్శకుల్లో రాజ్ కుమార్ హిరాణీ ఒకరు. ఈరోజు ఆయన తన పుట్టినరోజు సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఆయన కేవలం హిట్ చిత్రాలను మాత్రమే రూపొందించలేదు. ప్రేక్షకుల హృదయాలపై శాశ్వతమైన ప్రభావాన్ని చూపిన సినిమాలను డైరెక్ట్ చేశారు.. సంజు, పీకే, త్రీ ఇడియట్స్ మున్నాభాయ్ లగే రహో, మున్నాభాయ్ జిందా బాద్ సినిమాలను హిరాణి మనకు అందించారు. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా ఒక్కో సినిమాను ఒక్కో వజ్రంగా ఆయన ఆవిష్కరించారు. ఇప్పుడు డంకీ సినిమాతో మన ముందుకు రాబోతున్నారు. బాలీవుడ్ బాద్ షా షారూక్ ఖాన్, రాజ్ కుమార్ హిరాణి కాంబినేషన్‌లో తొలిసారి రాబోతున్న సినిమా ఇది. హాయిగా నవ్వుకునే సినిమానే కాదు, మనసుకు హత్తుకునే భావోద్వేగాల కలయికగా డంకీ సినిమా ప్రేక్షకులను మెప్పించనుందని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కేవలం ఎంటర్‌టైన్మెంట్‌తో కూడిన సినిమాలనే కాకుండా మంచి కథ, భావోద్వేగాలతో పాటు చక్కటి సామాజిక సందేశం ఉన్న సినిమాలను రూపొందించటం రాజ్ కుమార్ హిరాణి స్పెషాలిటీ. ఆయన మూవీ నెరేషన్లో మన సంస్కృతిని చక్కగా చూపించటంతో పాటు సంభాషణలు ఎంతో ఆసక్తికరంగా ఉంటాయి. సమాజంపై శాశ్వతమైన ప్రభావాన్ని చూపిస్తాయి. ఆయన సినిమా మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆదరణను రాబట్టుకుంటున్నాయి.



## ఆదికేశవ థియేట్రికల్ ట్రైలర్


పంజా వైష్ణవ్ తేజ్ మెగా కుటుంబం నుండి వచ్చినప్పటికీ, అరంగేట్రం కోసం 'ఉప్పెన' వంటి విభిన్న చిత్రాన్ని ఎంచుకున్నారు. తొలి సినిమాతోనే నటుడిగా తన సత్తా నిరూ పించుకోవాలని అనుకున్నారు. ఉప్పెనతో ఘన విజయాన్ని అం దుకున్న ఆయన, విభిన్న జానర్లలో చిత్రాలు చేస్తూ ప్రేక్ష కులను అలరించాలని నిర్ణయించుకున్నారు. ఇప్పుడు వైష్ణవ్ తేజ్, పూర్తి మాస్ యాక్షన్ ఓరియెంటెడ్ యూత్ ఫుల్ చిత్రం 'ఆదికేశవ'తో రాబోతున్నారు. ఇటీవల విడుదలైన బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'లో నటుడిగా తనదైన ముద్ర వేసిన శ్రీకాంత్ ఎన్ రెడ్డి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. భారీ అంచ నాలున్న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ను నవంబర్ 20న సాయంత్రం హైదరాబాద్‌లోని ఏఎంబి మాల్ లో జరిగిన వేడుకలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కథానాయకుడు వైష్ణవ్ తేజ్ మాట్లాడుతూ, ట్రైలర్ కి వస్తున్న స్పందన చూసి చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకులు మెచ్చే సినిమాని అందించడం కోసం మేమంతా ఎంతో కష్టపడ్డాం. ట్రైలర్ మాదిరిగానే సినిమా కూడా మీ అందరినీ మెప్పిస్తుంది అన్నారు. అలాగే నాక్కొంచెం తిక్కుంది దానికో లెక్కుంది అంటూ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ డైలాగ్‌ని చెప్పి మెగా అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు వైష్ణవ్.

## ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు ఫస్ట్ లుక్



రాజా కృష్ణ ప్రొడక్షన్స్ బ్యానర్ పై తెలుగు సినిమా చరిత్రలో ఇప్పటివరకు ఎవరు చేయని సినిమా, ఎవరు ఇవ్వని పెర్ఫార్మన్స్ తో ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు' అనే సినమా రూపొందుతుందని హీరో, రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్ సూపర్ రాజా పేర్కొన్నారు. ఒకే షాట్ లో తెరకెక్కిన రెండు గంటలో సినిమాలో దాదాపు పదిహేను వందల డైలాగ్‌లు బ్రేక్ లేకుండా చెప్పమని, దాని కోసం హీరో సూపర్ రాజా మరియు వంశీ గొనె ఇద్దరు కలిసి 7 నెలలు విరామం లేకుండా రిహార్సల్స్ చేశామని చెప్పారు. ఒకే షాట్ లో ఆక్ట్ చేస్తూ, అలానే డైరెక్ట్ కూడా చేయడం చాల కష్టమైనా ఇష్టపడి అన్ని అడ్డంకులను ఎదుర్కొని సినిమా పూర్తి చేశానని సూపర్ రాజా అన్నారు. సినిమా చూశాక ప్రతి ఒక్కరు సినిమా ఇలా కూడా ఉంటుందా, యాక్టింగ్ ఇలా కూడా చేస్తారా అని అంటారని సూపర్ రాజా తెలిపారు. సోమవారం ప్రసాద్ లాబ్స్ లో రిలీజ్ చేసిన 8 నిమిషాల టైటిల్ లాంచ్ వీడియో అందరిని అబ్బురపరిచింది. గ్రాఫిక్స్, విసువల్స్, కాన్సెప్ట్, పెర్ఫార్మన్స్, మ్యూజిక్, దర్శకత్వం, నటన తో చుసిన వాళ్లకు రోమాలు నిక్కపొడుచుకునేలా చేశాయి. సినిమా కూడా ఇంతకు మించి ఉంటుంది అని సూపర్ రాజా అన్నారు.

## అడివి శేష్ జి2లో హీరోయిన్‌గా బనితా సంధు



అడివిశేష్ అప్ కమింగ్ మూవీ జి2 కోసం అభిమానులను చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఫస్టుక్ ఈ సినిమా పై అంచనాలు పెంచింది. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ ని అనౌన్స్ చేశారు. గూడాచారి జి2లో అడివి శేష్ కు జోడిగా బనితా సంధు నటిస్తోందని మేకర్స్ తెలియజేశారు. జి2.. మేజర్, కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 మేకర్స్ నుంచి వస్తున్న యాక్షన్ స్పై థ్రిల్లర్. ఇలాంటి ప్రతిభావంతులైన నటీనటులు స్టార్ కాస్ట్ లో చేరడంతో చిత్రం బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ అవుతుందని హామీ ఇచ్చింది. అక్టోబర్, సర్దార్ ఉదమ్ వంటి చిత్రాలతో బాలీవుడ్లో మంచి పేరు తెచ్చుకుంది బనిత. అంతేకాదు, ఆమె ప్రస్తుతం హిందీ, ఇంగ్లీష్, పంజాబీ పరిశ్రమ లలో పని చేస్తున్నారు. 2 లో సరికొత్త పాత్రలో ఆమెను చూడటానికి అభిమానులు ఉత్సా హంగా వున్నారు. దీని గురించి బనితా మాట్లాడుతూ.. ఇది నా మొదటి పాన్-ఇండియా చిత్రం. ఇటువంటి అద్భుతమైన, విజనరీ టీమ్తో కలసి పని చేయడం చాలా ఆనందంగా వుంది. ఇది నేను ఇంతకు ముందు చేయని భిన్నమైన పాత్ర. ప్రేక్షకులు నన్ను పూర్తిగా కొత్త అవతార్లో చూడబో తున్నారు. దీని కోసం ఎదురుచూస్తున్నాను.

## అధర్వ టీమ్‌ను అభినందించిన డైరెక్టర్ అనిత ఎవాంజెలిన్



ఓ క్రైమ్ను పోలీసులు పరిష్కరించాలంటే క్లూస్ టీం ప్రాముఖ్యత ఎంత ఉంటుందని బయట ఉండే సాధారణ జనాలకు తెలియదు. ఓ క్రిమినల్ను పట్టుకునేందుకు క్లూస్, ఫోరెన్సిక్ డిపార్ట్మెంట్లు పడే కష్టాన్ని చూపించే చిత్రమే అధర్వ. సస్పెన్స్, క్రైమ్ జానర్లో అన్ని రకాల ఎమోషన్స్తో తెరకెక్కించిన చిత్రం అధర్వ. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై ఈ చిత్రం రూపొందింది. ఈ సినిమాలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించారు. ఈ మూవీకి మహేష్ రెడ్డి దర్శకత్వం వహించగా సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ, ఝాన్సీ ఎగ్జిగూటివ్ ప్రొడ్యూసర్లా వ్యవహరించారు. డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ మూవీని తాజాగా పోలీస్ డిపార్ట్మెంట్లోని క్లూస్, ఫోరెన్సిక్ విభాగం వారు వీక్షించారు. అనంతరం తెలంగాణ స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరి అడిషనల్ డైరెక్టర్ డా.అనిత ఎవాంజెలిన్ మాట్లాడుతూ.. పోలీస్ డిపార్ట్మెంట్లో ఈ క్లూస్ టీం ఎంత ప్రముఖమైందో చూపించారు. నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా నాకు చాలా నచ్చింది అని అన్నారు.

## అశ్విన్‌బాబు గంగ ఎంటర్‌టైన్మెంట్స్ ప్రొడక్షన్ నంబర్ 1



యువ కథానాయకుడు అశ్విన్ బాబు కొత్త సినిమా ఆదివారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. గంగ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్ 1గా మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మిస్తున్న చిత్రమిది. అప్సర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖ నిర్మాతలు సుధాకర్ రెడ్డి, 'ఠాగూర్' మధు, శిరీష్ రెడ్డి, ఎర్రబెల్లి విజయ్ కుమార్ రావు జ్యోతి ప్రజ్వలన చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి 'సోలో బ్రతుకే సో బెటర్' దర్శకుడు సుబ్బు మంగాదేవి కెమెరా స్విచ్ఛాన్ చేయగా... 'నాంది' దర్శకుడు విజయ్ కనకమేడల క్లాప్ ఇచ్చారు.

## పారిజాత పర్వం ఫస్ట్ లుక్ పోస్టర్



చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలలో వనమాలి క్రియేషన్స్ బ్యానర్ పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహిధర్ రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ పారిజాత పర్వం. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టైటిల్ లుక్ పోస్టర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ పారిజాత పర్వం ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఇంట్రస్టింగా వుంది. పోస్టర్ లో చైతన్యరావు చేతిలో గన్ తో షాకింగ్ గా చూస్తూ కనిపించారు. 'కిడ్నాప్ ఈజ్ ఏన్ ఆర్ట్' అనే ట్యాగ్ లైన్ వున్న పోస్టర్ లో చైతన్యతో పాటు సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్, వైవా హర్ష, శ్రీకాంత్ అయ్యంగార్ డిఫరెంట్ లుక్స్ లో కనిపించడం చాలా క్యూరియాసిటీని పెంచింది. త్వరలోనే మేకర్స్ కాన్సెప్ట్ టీజర్ ని విడుదల చేయనున్నారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**